


మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర:- సంపుటి:1 సంచిక: 182 శనివారం 28 ఫిబ్రవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 25 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

### రెడ్ బుక్‌లో జగన్ పేరు

# ఉందో, లేదో త్వరలో తెలుస్తుంది

గత ప్రభుత్వంలో తప్పులు చేసిన అధికారులు, నాయకులను వదిలిపెట్టేది లేదు

తిరుమల లడ్డూ కల్తీపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు క్షమాపణ

చిన్నారుల సోషల్ మీడియా వాడకంపై 90 రోజుల్లో బలమైన ఫ్రేమ్‌వర్క్

75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తారని ప్రశంస



**ముంబయి**

ముంబయిలో ఏబీపీ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో జరిగిన 'ఐడియాస్ ఆఫ్ ఇండియా – 2026' సదస్సులో ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పలు కీలక అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా, గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన వారి పేర్లతో తాను నిర్వహిస్తున్న 'రెడ్ బుక్'లో మాజీ ముఖ్యమంత్రి జగన్ పేరు ఉందో లేదో త్వరలోనే తెలుస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో తమ పార్టీ కార్యకర్తలను, నాయకులను, సాధారణ ప్రజలను అక్రమ కేసులతో తీవ్రంగా వేధించారని లోకేశ్ ఆరోపించారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులు, వారిని ప్రోత్సహించిన రాజకీయ నాయకులు, చిత్రహింసలకు గురిచేసిన వారి పేర్లను రెడ్ బుక్‌లో నమోదు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. చట్టం నుంచి ఎవరూ - మిగతా3లో



## దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు రావాలి

- ప్రభుత్వం, పరిశ్రమలు, విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే సంస్కరణలు ఫలితాలుగా మారుతాయన్న మోదీ
- గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసింది
- పరిశ్రమలకు ఆర్థిక సంస్థలు ఆచరణాత్మక పరిష్కారాలతో అండగా నిలిచి మార్కెట్ నమ్మకాన్ని పెంచాలి
- కాగితంపై ఉన్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో విజయాలుగా సాకారం అవుతాయి

### వ్యవసాయ యాంత్రీకరణకు

# పెద్దపీట


రాయలసీమలో రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్: సీఎం చంద్రబాబు

వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే

2029లోగా అందరికీ ఇంటిస్థలాలు, ఇళ్లు ఇస్తామని హామీ ఇస్తున్నా

గృహ నిర్మాణం, వ్యవసాయరంగపై శాసనసభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు

ఉద్యాన పంటల్లో రాయలసీమను నెంబర్‌వన్



**అమరావతి**

రాష్ట్రంలోని ఇళ్లు లేని వారందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయబోతున్నామని చెప్పారు. గృహ నిర్మాణంపై శాసనసభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 2026 చివరికల్లా 10 లక్షల 60 వేల ఇళ్లలో గృహ ప్రవేశాలు జరగాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. గృహ నిర్మాణంలో వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇళ్ల నిర్మాణాలకు కేంద్రం కూడా నిధులు ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు వివరాలు సేకరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు భద్రత, భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. 2019కి ముందు కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం కక్షగట్టి ఆపేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఆపేసిన ఇళ్లనూ త్వరలోనే పూర్తిచేసి ఇస్తామన్నారు. 2029లోగా అందరికీ ఇంటిస్థలాలు, - మిగతా3లో

## మోదీ, అమిత్‌షా కుట్ర



- అరవింద్ కేజ్రీవాల్
- లిక్కర్ స్కాం కేసులో నిర్దోషిగా విడుదలైన తర్వాత, కేజ్రీవాల్ బీజేపీపై తన దాడిని ఎక్కుపెట్టారు
- తనపై తప్పుడు కేసులు బనాయించి,తనను ఆమ్ ఆద్మీ పార్టీని అంతం చేయాలని ప్రధాని మోదీ, అమిత్ షా ద్వయం కుట్ర పన్నింది
- లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలకు స్పందిస్తూ, తనపై, తన పార్టీపై వచ్చిన అన్ని ఆరోపణలు నిరాధారమైనవి

## ఇరాన్‌తో ఉద్రిక్తతలు



- ఇజ్రాయెల్ ఎంబసీ అధికారులకు అమెరికా రాయబారి కీలక ఆదేశాలు
- వెంటనే ఇజ్రాయెల్‌ను వీడాలని రాయబారి ఆదేశాలు
- ఇప్పటికిప్పుడు భయపడాల్సిందేమీ లేనప్పటికీ, దేశం వీడితే మంచిదని సూచన
- అమెరికా వెళ్లడానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని స్పష్టీకరణ




## తమిళనాడులో ప్రజాస్వామ్యానికి గొప్ప చరిత్ర

- ఒకే దశలో అసెంబ్లీ ఎన్నికలు!
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్
- ప్రాచీన కాలం నుంచే తమిళనాడులో కుడవోలై విధానం
- అది ప్రపంచానికి ఆదర్శం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు



## రసవత్తరంగా తమిళ రాజకీయాలు

- డీఎంకేలో చేరిన జయ నమ్మినబంటు పన్నీర్‌సెల్వం
- డీఎంకే ప్రధాన కార్యాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో కండువా కప్పుకున్న పన్నీర్ సెల్వం
- రాజకీయ మనుగడ కోసం అధికార పార్టీ తీర్థం

# రాష్ట్రానికి మరో కీలక కంపెనీ



- తొలిదశలో 77 మిలియన్ డాలర్ల పెట్టుబడి
- తొలిదశలో 77 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్న సంస్థ
- తొలిదశలో ఏటా 30 వేల టన్నులు ఉత్పత్తి చేయనున్న ప్లాంట్
- ప్రోటీరియల్ సంస్థ ఛైర్మన్ శాన్ స్టాక్‌తో ముఖాముఖి

**అమరావతి**

రాష్ట్రంలో పెట్టుబడులను ఆహ్వానించేందుకు కూటమి సర్కార్? చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఇప్పటికే ఎన్నో కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడతామని ప్రకటించాయి. ఇందులో కొన్ని కార్యరూపం దాల్చాయి. మరికొన్నింటికి అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగానే ఈ రోజు జపాన్?-అమెరికా సంయుక్త సంస్థ ప్రొటీరియల్? రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించాయి. రాష్ట్రంలో మరో కీలక కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. తిరుపతి శ్రీసిటీలో ఎలక్ట్రికల్ స్టీల్ కర్మాగారం ఏర్పాటు చేయనున్నట్లు అమెరికా-జపాన్ సంయుక్త సంస్థ - మిగతా3లో




### పవన్ క్యాంపు కార్యాలయంలోకి

# చొరబడిన వ్యక్తి

- రెండు వాహనాలు ధ్వంసం!
- జనసేన కేంద్ర కార్యాలయంలోకి చొరబడిన వ్యక్తి
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాన్వాయ్ వాహనాల ధ్వంసం
- నిందితుడు శ్రీకాకుళం జిల్లాకు చెందిన నీలాద్రిగా గుర్తింపు
- పొంతనలేని సమాధానాలు చెబుతుండటంతో మానసిక స్థితిపై అనుమానాలు
- ఘటనపై ఐజీ, ఎస్పీల విచారణ.. రాజకీయ కుట్ర కోణంలోనూ దర్యాప్తు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం అనూహ్య ఘటన చోటుచేసుకుంది. మంగళగిరిలో జనసేన ప్రధాన కార్యాలయంలోకి ఓ అజ్ఞాత వ్యక్తి ప్రవేశించి వీరంగం సృష్టించాడు. పవన్ కల్యాణ్ కాన్వాయ్‌లోని రెండు వాహనాలపై దాడి చేసి ధ్వంసం - మిగతా3లో

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## మోదీ, అమిత్‌షా కుట్ర

**న్యూఢిల్లీ:** ఢిల్లీ ప్రభుత్వ మాజీ ఎక్సైజ్ (లిక్కర్) విధానానికి సంబంధించిన స్కాంలో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా భారీ ఊరట లభించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు అవినీతి కేసులో సహా నిందితులందరినీ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆప్‌నేత కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాం కేసులో నిర్దోషిగా విడుదలైన తర్వాత, కేజ్రీవాల్ బీజేపీపై తన దాడిని ఎక్కుపెట్టారు. తనపై తప్పుడు కేసులు బనాయించి,తనను ఆమ్ ఆద్మీ పార్టీని అంతం చేయాలని ప్రధాని మోదీ, అమిత్ షా ద్వయం కుట్ర పన్నిందని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలకు స్పందిస్తూ, తనపై, తన పార్టీపై వచ్చిన అన్ని ఆరోపణలు నిరాధారమైనవని తేలిందని కేజ్రీవాల్ అన్నారు. ఈ కేసులో సీబీఐ ,ఈడీ ఛార్జ్ షీట్లు దాఖలు చేసినప్పటికీ, ప్రాసిక్యూట్ చేయడానికి తగిన ఆధారాలు ఉన్నాయా లేదా అనే దానిపై తుది నిర్ణయం కోర్టుదేనని స్పష్టం చేశారు. కేసును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, కేసును కొనసాగించ డానికి ఖచ్చితమైన ఆధారాలు లేవని కోర్టు తేల్చిందని కేజ్రీవాల్ అన్నారు. కేజ్రీవాల్‌కు క్లీన్ చిట్ రావడంతో అటు ఆప్ శ్రేణులు, ఇటు ఆయన భార్య సునీత ఆనందంలో మునిగి తేలారు. భర్తను ఆలించగనం చేసుకొని ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు.

## ఇరాన్‌తో ఉద్రిక్తతలు

ఇరాన్‌తో ఉద్రిక్తతల వేళ, ఇజ్రాయెల్‌ను వెంటనే వీడాలని అమెరికా రాయబారి మైక్ హకబీ అక్కడి ఎంబసీలోని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్, అమెరికా మధ్య గత కొన్నాళ్ళుగా ఉద్రిక్తతలు కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా రాయబారి ఈ ఆదేశాలు జారీ చేశారు. వెంటనే ఇజ్రాయెల్‌ను వీడి స్వదేశానికి వెళ్లాలని సూచించారు. సిబ్బంది అమెరికా వెళ్లడానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఇప్పటికిప్పుడు భయపడాల్సిందేమీ లేదని, కానీ ఇరాన్‌పై అమెరికా భీకర దాడికి ముందే ఇజ్రాయెల్‌ను వీడితే మంచిదని సూచించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఇరాన్‌పై దాడులకు దిగే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించారు. తమతో అణుఒప్పందం కుదుర్చుకోకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రంప్ హెచ్చరికలు చేసినప్పటికీ అణు ఒప్పంద చర్చలు అంత ఫలప్రదంగా ముందుకు సాగడం లేదు. ఈ క్రమంలో అమెరికా రాయబారి ఇజ్రాయెల్‌లోని తన ఎంబసీకి తాజాగా ఆదేశాలు జారీ చేశారు. అమెరికా తమపై దాడి చేస్తే ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ ఇప్పటికే పలుమార్లు అమెరికాకు స్పష్టం చేసింది. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలను నాశనం చేస్తామని ప్రకటించింది.

## కోల్‌కతాలో భారీ భూకంపం, వణికిపోయిన జనం

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ రాజధాని నగరం కోల్‌కతాలో శుక్రవారం మధ్యాహ్నం భారీ భూకంపం సంభవించింది. కోల్‌కతా, దాని పరిసర జిల్లాల్లో భూకంపాలు సంభవించాయి.



నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ (చీజూ) ప్రకారం, భూకంపం రిక్టర్ స్కేలుపై 5.5 తీవ్రతతో నమోదైంది. 10 కి.మీ లోతులో సంభవించిన ఈ భూకంపం నైరుతి బంగ్లాదేశ్‌లో కేంద్రంగా ఉంది. భారతదేశం-బంగ్లాదేశ్ సరిహద్దుకు సమీపంలోని పరిసర జిల్లాల్లో కూడా భూకంపం సంభవించింది. దీని తీవ్రతను రిక్టర్ స్కేల్‌పై 5.4గా గుర్తించారు. ఇది 35 కి.మీ (21.75 మైళ్ళు) లోతులో సంభవించిందని యూరోపియన్ మెడిటరేనియన్ సీస్మోలాజికల్ సెంటర్ (జుమీాజ) తెలిపింది. కోల్‌కతా నగరం, పరిసర ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు ఈ ప్రకంపనలు కొనసాగాయి. ఎత్తైన నివాస సముదాయాలు, రద్దీగా ఉండే మార్కెట్‌లలో భూమి కంపించడంతో అందరూ ఆందోళనకు గురయ్యారు. తాజా సమాచారం దీని వలన ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టంగా జరగలేదు. స్థానికుల ప్రకారం ప్రకంపనల సమయంలో సీలింగ్ ఫ్యాన్లు ఊగడం, ఫర్నిచర్ కంపించడం, కిటికీలు కొట్టుకోవడం లాంటివి సంభవించాయి. బహుళ అంతస్తుల భవనాలలో దీని ప్రభావం ఎక్కువగా కనిపించింది. ఈ ఘటనకు సంబంధించిన సోషల్ మీడియాలో అనేక వీడియోలు వైరల్‌గా మారాయి.

## మద్యం పాలసీ కేసు విచారణపై స్పందించిన ఈడీ - హైకోర్టును ఆశ్రయించిన సీబీఐ

ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన మనిలాండరింగ్ కేసు స్వతంత్రత కలిగిందని ఈడీ అధికారులు తెలిపారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు నుంచి మాజీ సీఎం కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా సహా నిందితులందరికీ ఢిల్లీ కోర్టు ఊరట కలిగించిన నేపథ్యంలో ఈడీ ఈ వ్యాఖ్యలు చేసింది. తమ దర్యాప్తు కేవలం సీబీఐ కేసుపై ఆధారపడి లేదని పక్కా సాక్ష్యాధారాలతో విచారిస్తున్నామని ఈడీ అధికారులు తెలిపారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, ఇతరులను నిర్దోషులుగా విడుదల చేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈడీ అధికారుల ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది. విజయ్ మదన్‌లాల్ కేసులో సుప్రీంకోర్టు 2022లో ఇచ్చిన తీర్పు మేరకు ప్రధాన కేసు కొట్టివేస్తే దానికి అనుబంధంగా ఉన్న మనీ లాండరింగ్ కేసు కూడా రద్దవుతుంది. అయితే, ఈడీ మాత్రం ప్రధాన కేసు ఫలితంతో సంబంధం లేకుండా మనీ లాండరింగ్‌ను ఒక స్వతంత్ర నేరంగా పరిగణించాలని కోరుతోంది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించి, తమ ఛార్జిషీట్లలో సమర్పించిన ఆధారాలు విశ్వసనీయమని ఈడీ పేర్కొంది.

సీబీఐ సమర్పించిన ఆధారాలకంటే తమ ఆధారాలు చాలా భిన్నమైనవని తెలిపింది. అక్రమంగా సంపాదించిన నిధులను ఎలా సేకరించారో, ఎలా వినియోగించారో వివరంగా ఛార్జిషీట్లలో వెల్లడించామని ఈడీ అధికారులు తెలిపారు. మరోవైపు, ట్రయల్ కోర్టు ఇంకా ఈడీ కేసు మేరిట్‌పై ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని అధికారులు స్పష్టం చేశారు. అవసరమైన సమయంలో తమ వాదనలు కోర్టులో వినిపిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా, మనీ లాండరింగ్ కేసును ప్రిడికేట్? నేరం నుంచి వేరుచేయాలా? లేదా విజయ్ మదన్‌లాల్ కేసులో నిర్వహించిన విధంగా కొనసాగించాలా? అనే అంశంపై కూడా సుప్రీంకోర్టు పరిశీలిస్తోందని తెలిపారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కె. కవిత సహా మొత్తం 23 మంది నిందితులను ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. ట్రయల్ కోర్టు తీర్పు వెలువడిన కొద్ది గంటల్లోనే సీబీఐ దీనిపై ఢిల్లీ హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసింది. దర్యాప్తులోని పలు కీలక అంశాలను రౌస్ అవెన్యూ కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని, కొన్ని ముఖ్యమైన సాక్ష్యాలను విస్మరించిందని సీబీఐ తన పిటిషన్‌లో పేర్కొంది. ట్రయల్ కోర్టు ఇచ్చిన డిశ్చార్జ్ ఉత్తర్వులపై స్టే విధించాలని సీబీఐ కోరింది.

**ఈ కేసులో మొత్తం 8 ఛార్జిషీట్లు దాఖలు**

ఇదిలా ఉండగా, ఈ కేసులో ఈడీ ఇప్పటివరకు మొత్తం ఎనిమిది ఛార్జిషీట్లు దాఖలు చేసింది. మొత్తం 40 సంస్థలను నిందితులుగా పేర్కొంది. కేజ్రీవాల్?, సిసోడియాలతో సహా 18 మందిని అరెస్ట్ చేసింది. ఈడీ తన ఛార్జిషీట్లలో కేజ్రీవాల్‌ను ఎక్సైజ్ కుంభకోణంలో 'కింగ్‌పిన్' పేర్కొంది. నాటి ప్రభుత్వంలోని ఢిల్లీ మంత్రులు, ఆప్ నాయకులు, ఇతరులతో కలిసి కుట్ర పన్నారని ఆరోపించింది. మరోవైపు, ఈ పరిణామాలపై స్పందించిన కేజ్రీవాల్, తనపై నమోదైన అవినీతి కేసు స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద రాజకీయ కుట్ర అని ఆరోపించారు. తమపై తప్పుడు ఆరోపణలు చేసి రాజకీయంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.

# దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు రావాలి

దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఆవిష్కరణలతో ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆయా పరిశ్రమలకు ఆర్థిక సంస్థలు ఆచరణాత్మక పరిష్కారాలతో అండగా నిలిచి మార్కెట్ నమ్మకాన్ని పెంచాలని సూచించారు. 'వికసిత్? భారత్' కోసం సాంకేతికత, సంస్కరణలు, ఆర్థికం అనే అంశంపై నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు.ప్రభుత్వం, పరిశ్రమలు, విజ్ఞాన భాగసా-్వములు కలిసినప్పుడే సంస్కరణలు ఫలితాలుగా మారుతాయని మోదీ పేర్కొన్నారు. కాగితంపై ఉన్న ప్రకటనలు క్షేత్ర-స్థాయిలో విజయాలుగా సాకారం అవుతాయని వివరించారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపా-యాల కల్పనకు పెద్దపీట వేసిందని ప్రధాని తెలిపారు. 11 ఏళ్ల క్రితం కేవలం రూ. 2 లక్షల కోట్లుగా ఉన్న మూలధన పెట్టుబడులు, 2026-27 బడ్జెట్‌లో రూ. 12 లక్షల కోట్లకుపైగా పెరిగాయని వివరించారు. ఈ భారీ కేటాయింపులు ప్రైవేట్ రంగానికి ఒక సంకేతమని పేర్కొన్నారు. మ-రోవైపు, బడ్జెట్‌లోని విషయాలపై మరింత చర్చ జరిపేకంటే దాని తక్షణ అమలుపై దృష్టి పెట్టాలని ప్రధాని మోదీ వాటాదారులను కోరారు. "బడ్జెట్ గురించి చర్చించడం దీని ఉద్దేశం కాదు. వీలైనంత త్వరగా బడ్జెట్‌ను అమలు చేయడం, అది సులభమైన మార్గంలో చేయడం దీని ఉద్దేశం. వాటాదారులందరూ దీని నుంచి ప్రయోజనం పొందాలి. బడ్జెట్‌ను కేవలం స్వల్పకాలిక వ్యాపార పత్రంగా చూడకూడదు. అది ఒక విధానపరమైన మార్గదర్శి. బడ్జెట్ ప్రభావాన్ని పటిష్టమైన, వాస్తవిక పారామితులపై అంచనా వేయాలి. ఇలాంటి విధానాలు మౌలిక సదుపాయాలను విస్తరించాలి. రుణ లభ్యతను మరింత సరళతరం చేయాలి.



సులభతర వాణిజ్యాన్ని పెంచాలి. పాలనలో పారదర్శకత పెరగాలి. ప్రజల జీవనం మరింత సులభతరం కావాలి. బడ్జెట్‌లో ఇందుకు సంబంధించిన నిర్ణయాలు మాత్రమే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. అత్యంత గొప్ప విషయం ఏమిటంటే ఏ బడ్జెట్‌ను కూడా వేరు చేసి చూడడానికి వీల్లేదు. దేశ నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ. ప్రతీ బడ్జెట్ ఒక పెద్ద లక్ష్యాన్ని చేరుకునేందుకు ఒక అడుగు అవుతుంది. మన ముందు ఉన్న ఆ పెద్ద లక్ష్యం ఏమిటంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతావని. ప్రతీ సంస్కరణ, ప్రతీ మార్పు ఈ సుదీర్ఘ ప్రస్థానాన్ని దృష్టిలో పెట్టుకొని మాత్రమే చేయాలి."

అదేవిధంగా, ఆర్థిక రంగం గురించి కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్చించారు. దీర్ఘకాలిక ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి బాండ్? మార్కెట్లను మెరుగుపరిచేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడి చట్రాన్ని మరింత అనుకూలంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. "విదేశీ పెట్టుబడి చట్రాన్ని సులభతరం చేస్తున్నాం. పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడానికి మేం ప్రయత్నిస్తున్నాం. దీర్ఘకాలిక ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడా నికి బాండ్ మార్కెట్లను మరింత చురుగ్గా చేయడానికి కూడా చర్యలు తీసుకుంటున్నాం. బాండ్లను కొనుగోలు చేయడం, అమ్మడం వంటి ప్రక్రియను సులభతరం చేస్తున్నాం. దీర్ఘకాలిక వృద్ధికి దోహదపడే బాండ్ మార్కెట్ సంస్కరణలను మనం చూడాలి. స్థిరమైన విదేశీ మూలధనాన్ని ఆకర్షించడానికి మనం సరికొత్త సాధనాలను తీసుకురావాలి. ప్రభుత్వం, పరిశ్రమ, ఆర్థిక సంస్థలు, విద్యాసంస్థల మధ్య ఉమ్మడి వెంచ ర్‌గా స్పష్టమైన సంస్కరణ భాగస్వామ్య చార్టర్?ను అభివృద్ధి చేయాలి" అదేవిధంగా పరిశ్రమలు నూతన ఉత్సాహంతో ముందుకు రావాలని ప్రధాని మోదీ కోరారు. 2026-27 బడ్జెట్‌లో ప్రకటించిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ఆర్థిక సంస్థలు, విద్యా సంస్థల మధ్య సమన్వయం కోసం 'రిఫార్మ్ పార్టనర్‌షిప్ చార్టర్' రూపొందించాలని ప్రధాని ప్రతిపాదించారు. 2047 నాటికి 'వికసిత్? భారత్' లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ పత్రం కీలకపాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# తమిళనాడులో ప్రజాస్వామ్యానికి గొప్ప చరిత్ర

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్? రాష్ట్ర రాజకీయ పార్టీలతో కీలక సమావేశం నిర్వహించారు. చెన్నైలో జరిగిన ఆ సమావేశంలో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీల ప్రతినిధులు పాల్గొని పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఎన్నికలను ఒకే దశలో నిర్వహించాలని ఎక్కువ పార్టీలు కోరినట్టు అధికారులు తెలిపారు. డబ్బు, బహుమతుల ప్రలోభాలకు కట్టడి విధించాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాన్ని భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిషనర్లతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణ, భద్రత, సిబ్బంది శిక్షణ, ఈవీఎంల నిర్వహణ, చట్టవ్యవస్థ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను సమీక్షించారు.

**కఠిన చర్యలు తప్పవు**

రాజకీయ పార్టీలు ఎన్నికల్లో డబ్బు ప్రభావం, ఉచిత పథకాల పంపిణీ వంటి అక్రమాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరాయి. అక్రమాల నివారణకు ఫ్లయింగ్ స్క్వాడ్ల సంఖ్యను పెంచాలని కూడా సూచించాయి. దీనిపై స్పందించిన సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికలు ఎప్పటికీ చట్టబద్ధంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తా మని హామీ ఇచ్చారు. ప్రలోభాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగలా!**

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజాస్వామ్య సంప్రదాయాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. తమిళనాడుకు ప్రజాస్వామ్యంలో గొప్ప చరిత్ర ఉందని, ప్రాచీన కాలంలోనే




కుడవోలై విధానం అమల్లో ఉండేదని గుర్తుచేశారు. ఇది ప్రపంచానికి ఆదర్శమని చెప్పారు. ఇటీవల 72 దేశాల ప్రతినిధులతో అంతర్జాతీయ సమావేశం నిర్వహించి, తమిళనాడులో శతాబ్దాల క్రితమే అమలులో ఉన్న ఎన్నికల విధానం గురించి వివరించామని తెలిపారు. ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగలా జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

**ఓటర్ల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యం**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా సాగుతోందని ఆయన తెలిపారు. అర్హులెవరూ తప్పిపోకూడదని, అనర్హులెవరూ జాబితాలో చేరకూడదనే లక్ష్యంతో చర్యలు చేపట్టామని చెప్పారు. తమిళనాడులో అమలు చేస్తున్న విధానం దేశానికి మోడల్‌గా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. ఎన్నికల నిర్వహణలో ఓటర్ల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 75 వేల పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించనున్నారు. వృద్ధులు, వికలాంగులు, గర్భిణులకు ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు అందరికీ సులభంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం మరింతగా!

ఎన్నికల పారదర్శకతను పెంచేందుకు కొత్త చర్యలు తీసుకు న్నట్టు సీఈసీ వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును ఈవీఎంల లెక్కింపుకు ముందే పూర్తి చేయనున్నారు. ప్రతి నియోజకవర్గంలో తప్పనిసరిగా వీవీప్యాట్ స్లిప్‌ల లెక్కింపు జరుగుతుందని స్పష్టం చేశారు. లెక్కింపు అనంతరం అభ్యర్థులు ఫీజు చెల్లించి ఏడు రోజుల లోపు ఈవీఎంలను వీవీప్యాట్‌లతో సరిపోల్చుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. దీనివల్ల ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతుందని చెప్పారు.

**పక్షపాతం లేకుండా విధులు**

ఇటీవల జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఐజీలు, డీఐజీలు, వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించినట్టు తెలిపారు. చట్టవ్యవస్థ పటిష్టంగా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అధికారులు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా, పక్షపాతం లేకుండా విధులు నిర్వర్తించాలని కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమాలను ఉల్లంఘించిన వారిపై జీరో టాలరెన్స్ విధానం పాటిస్తామని హెచ్చరించింది. ఇదిలా ఉండగా, ఎన్నికల తేదీల నిర్ణయంలో పండుగల తేదీలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని రాజకీయ పార్టీలు కోరాయి. దీనిని పరిశీలిస్తామని సీఈసీ హామీ ఇచ్చారు. మొత్తానికి రాబోయే అసెంబ్లీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి సన్నాహాలు జరుగుతున్నాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. రాష్ట్ర ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# రసవత్తరంగా తమిళ రాజకీయాలు

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. దివంగత సీఎం జయలలితకు అత్యంత నమ్మకస్తుడిగా గుర్తింపు పొందిన, మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఓ.పన్నీర్‌సెల్వం (ఓపీఎస్) ఇప్పుడు ప్రత్యర్థి పార్టీలో చేరారు. అధికార ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే)లో ఆయన శుక్రవారం అధికారికంగా చేరడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ సమక్షంలో చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ఓపీఎస్‌కు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. అన్నాడీఎంకేలో కీలక పదవులు నిర్వహించిన పన్నీర్‌సెల్వం, 2022లో పార్టీ అంతర్గత అధికార పోరాటం తర్వాత బహిష్కరణకు గురయ్యారు. ఆ తర్వాత మళ్లీ తన మాతృపార్టీలోకి చేరేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో చివరకు రాజకీయ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని డీఎంకేలో చేరినట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు తన కుమారుడు పి. రవీంద్రనాథ్ కుమార్, అనుచరులు కూడా డీఎంకేలో చేరడం విశేషం.

**స్టాలిన్ ఆదేశాల మేరకు పని చేస్తానని స్పష్టం**

డీఎంకేలో చేరిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఓపీఎస్, అన్నాడీఎంకే అధినేత ఎడప్పాడి కె. పళనిస్వామిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "పార్టీకి భవిష్యత్‌లో ఎలాంటి విజయం దక్కకుండా చేసే పరిస్థితిని పళనిస్వామి సృష్టించారు. ఆయన నిరంకుశుడు, అహంకారి. పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నాశనం చేశారు" అంటూ మండిపడ్డారు. గతంలో తనకు జరిగిన విషయాల గురించి ఇప్పుడు ఆలోచించడం లేదని, ఇకపై సీఎం స్టాలిన్ ఆదేశాల మేరకు పని చేస్తానని స్పష్టం చేశారు. స్టాలిన్ నాయకత్వంపై ప్రశంసలు కురిపించిన ఓపీఎస్, "ప్రజల అవసరాలు అర్థం చేసుకుని సంక్షేమ పథకాలు అందిస్తున్న నాయకుడు స్టాలిన్. అందరికీ సమానంగా పాలన అందిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ద్రవిడ సిద్ధాంతాల పరిరక్షణ కోసం డీఎంకే కట్టుబడి ఉంది" అని అన్నారు. ఇకపై తాను కూడా సాధారణ కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఇక అసెంబ్లీలో కూడా ఈ రాజకీయ మార్పు ప్రభావం కనిపించింది. ఓపీఎస్ వర్గానికి చెందిన ఎమ్మెల్యే పి. అయ్యప్పన్, స్టాలిన్ మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటూ ప్రసంగించారు. ముఖ్యంగా పాఠశాల పిల్లల కోసం అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రశంసిస్తూ, "తల్లిలా పిల్లలకు ఆహారం అందించే ప్రభుత్వం ఇది" అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకేనే మళ్లీ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ఈ పరిణామంపై ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా ఎన్‌డీఏ మిత్రపక్షమైన అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి టీటీవీ ధినకరన్ స్పందిస్తూ, "ఓపీఎస్‌కు తనకు నచ్చిన కూటమిలో చేరే హక్కు ఉంది. కానీ జయలలితా వారసత్వాన్ని ఈ నిర్ణయానికి కారణంగా చూపడం సమంజసం కాదు" అన్నారు. ఆ వ్యాఖ్యలు జయలలిత అభిమానులకు ఆమోదయోగ్యం కావని స్పష్టం చేశారు. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల ముందు ఓపీఎస్ నిర్ణయం రాజకీయ సమీకరణాలను మార్చే అవకాశముంది. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో గత ఎన్నికల్లో డీఎంకే కూటమి స్పష్టమైన మెజారిటీ సాధించింది. ఇప్పుడు ద్రవిడ మోడల్ 2.0 నినాదంతో మరోసారి అధికారంలోకి రావాలని స్టాలిన్ ప్రయత్నిస్తున్నారు. మ-రోవైపు అన్నాడీఎంకే- బీజేపీ కూటమి కూడా గట్టి పోటీకి సిద్ధమవుతోంది. అదనంగా సినీనటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం రంగప్రవేశం చేయడంతో పోటీ త్రిముఖంగా మారే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి, జయలలిత నమ్మిన వ్యక్తిగా ఎదిగిన ఓపీఎస్ ఇప్పుడు ప్రత్యర్థి డీఎంకేలో చేరడం తమిళనాడు రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టే. ఈ నిర్ణయం రాబోయే ఎన్నికలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

# రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో, లేదో త్వరలో తెలుస్తుంది

-మొదటిపేజీ తరువాయి

తప్పించుకోలేరని, తప్పు చేసిన ప్రతి ఒక్కరూ శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరించారు. అయితే, ఈ జాబితాలో జగన్ పేరు ఉందా లేదా అనే విషయంపై ఉత్కంఠ రేపుతూ, ఆ విషయం త్వరలోనే తేలుతుందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు గురించి లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఒక 'టఫ్ టాస్క్‌మాస్టర్' అని, 10 కిలోలు ఎత్తగలిగితే 14 కిలోల లక్ష్యం నిర్దేశిస్తారని, అది సాధిస్తే 18 కిలోల బరువు మోయమంటారని, దీనికి అంతం ఉండదని అన్నారు. ఆయన ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయడమే తమ పని అని తెలిపారు. 75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తారని, ఆయన టేబుల్ వద్దకు తీసుకొచ్చే శక్తి అమోఘమని ప్రశంసించారు. "క్వాంటమ్ కంప్యూటింగ్ గురించి ఒక మీటింగ్‌లో చంద్రబాబు అడిగినప్పుడు, స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ చదివినా నాకు దానిపై అవగాహన లేదు. నేను టేబుల్ కింద ఫోన్‌లో చాట్‌జీపీటీలో వెతుక్కోవాల్సి వచ్చింది. ఆయన ఆలోచనలను అందుకోవడం చాలా కష్టం" అని లోకేశ్ సరదాగా వ్యాఖ్యానించారు.



**లడ్డూ కల్తీపై క్షమాపణ.. కఠిన చర్యలు**

తిరుమల లడ్డూ ప్రసాదం అంశాన్ని లోకేశ్ తీవ్రంగా పరిగణించారు. 2019-24 మధ్య లడ్డూ తయారీలో పెద్ద ఎత్తున కల్తీ జరిగిందని, రసాయనాలు వాడారని అంగీకరించారు. జగన్ హయాంలో జరిగిన ఈ అపచారానికి, రాష్ట్ర మంత్రిగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజానికి క్షమాపణ చెబుతున్నట్లు ప్రకటించారు. లడ్డూ ప్రసాదంతో భక్తులకు ఉన్న భావోద్వేగ బంధాన్ని గుర్తుచేశారు. ఈ కల్తీకి బాధ్యులైన వారిని, సిట్ నివేదిక ప్రకారం మాజీ టీటీడీ ఛైర్మన్‌తో సహా ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి నేరాలు చేయడానికి ఎవరైనా వెయ్యి సార్లు ఆలోచించేలా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తిరుమలలో ప్రపంచ స్థాయి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

**సోషల్ మీడియా, జాతీయ అంశాలపై..**

చిన్నారులపై సోషల్ మీడియా ప్రభావం గురించి మాట్లాడుతూ, 11 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను పూర్తిగా దూరంగా ఉంచాలని, 16 ఏళ్లలోపు వారికి వయసుకు తగిన కంటెంట్ మాత్రమే అందుబాటులో ఉండాలని నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. దీనిపై 90 రోజుల్లో బలమైన ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఇక జాతీయ అంశాలపై స్పందిస్తూ, ఢిల్లీలో జరిగిన ఏఐ సదస్సులో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరు దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉందని విమర్శించారు. తాము ఎప్పుడూ రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను స్వాగతించామే తప్ప, గత ప్రభుత్వాల మాదిరిగా అడ్డుకోలేదని స్పష్టం చేశారు. యూఎస్ ట్రేడ్ డీల్ గందరగోళ సమయంలో సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకుని ఆక్వా రైతులకు అండగా నిలిచామని, కొత్త మార్కెట్లను అన్వేషించామని తెలిపారు.

# మలుపులు తిరుగుతున్న కస్టోడియల్ టార్చర్

**గుంటూరు :** డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కీలక మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో ఏ6గా అలిగేషన్స్ ఫేస్ చేస్తున్న బిహార్ క్యాడర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్‌ను ఏపీ పోలీసులు పట్నాకు వెళ్లి అరెస్ట్ చేశారు. అయితే ఆయనను ట్రాన్సిట్ వారెంట్‌పై ఏపీకి తీసుకురావడానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. బిహార్ పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా అరెస్టు వారెంట్, కేసు వివరాలు చెప్పకుండా సునీల్ నాయక్‌ను ఎలా అరెస్టు చేస్తారని బిహార్ హైకోర్టు ప్రశ్నించి..టాన్సిట్ వారెంట్ జారీకి నిరాకరించినట్లు చెబుతున్నారు. ఇక నిందితుడు సునీల్ నాయక్ అరెస్టు సమయంలో పట్నాలో హైడ్రామా చోటుచేసుకుందని కూడా తెలుస్తోంది. బిహార్‌లో ఐజీగా పనిచేస్తున్న సునీల్ నాయక్ గత ప్రభుత్వంలో డిప్యుటేషన్‌పై ఏపీలో పనిచేశారు. ఏపీ సీఐడీ డీఐజీగా ఆయన పనిచేసిన సమయంలో నాటి ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అరెస్టు జరిగింది. అప్పుడు రఘురామపై కస్టోడియల్ టార్చర్ జరిగినట్లు 2024లో కేసు నమోదైంది. ఆ కేసు బేస్‌గా అధికారులపై చర్యలు తీసుకుంటూ ముందుకెళ్తున్నారు పోలీస్ అధికారులు.సీఐడీ మాజీ చీఫ్, ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్‌పై ఇప్పటికే సస్పెన్షన్ వేటు పడింది. ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లడంతో పాటు మాజీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును వేధించిన కేసులో ఆయనపై అభియోగాలు ఉన్నాయి. 2020 నుంచి 2024 మధ్య పీవీ సునీల్ కుమార్ ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లారనే ఆరోపణలు ఉన్నాయి. సీఐడీ చీఫ్‌గా ఉన్నప్పుడు సునీల్‌కుమార్ సామాన్య ప్రజల్ని తప్పుడు కేసుల్లో ఇరికించి, కస్టడీలో చిత్రహింసలకు పెట్టారని..పలువురు బాధితుల ఫిర్యాదుల ఆధారంగా..ఓ హైకోర్టు న్యాయవాది కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలోనే సునీల్‌ను సస్పెండ్ చేసిన ఏపీ సర్కార్..రఘురామతో పాటు పలువురిని కస్టోడియల్ టార్చర్ పెట్టారన్న అలిగేషన్స్‌పై విచారణకు చేయిస్తుంది. సేమ్‌టైమ్ సునీల్ కుమార్‌పై అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఏసీబీ విచారణ కొనసాగుతోంది. రఘురామకృష్ణరాజును వేధించిన కేసు, అగ్రిగోల్డ్ కేసు ఫేస్ చేస్తుండటంతో ఆయన సస్పెన్షన్‌ను కంటిన్యూ కొనసాగిస్తూ వస్తోంది ప్రభుత్వం.

**విజయ్‌పాల్ ఇప్పటికే అరెస్ట్**

రఘురామ కృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ కేసులో..ఆయనను విచారించినప్పుడు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా ఉన్న విజయ్‌పాల్ ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. పలుసార్లు విచారణకు హాజరైన విజయ్‌పాల్..విచారణకు ఏ మాత్రం సహకరించకపోవడంతో అరెస్ట్ చేసి జైలుకు తరలించినట్లు చెప్పారు పోలీస్ అధికారులు. అప్పటి ప్రభుత్వ పెద్దల డైరెక్షన్‌లో సునీల్ కుమార్, సునీల్ నాయక్, విజయ్‌పాల్ రెచ్చిపోయారని..రఘురామకృష్ణరాజును చిత్రహింసలు పెడుతూ లైవ్ వీడియో చూయించారన్న ఆరోపణలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో లేటెస్ట్‌గా సునీల్ నాయక్ అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది. కోర్టు టాన్సిట్ వారెంట్ ఇస్తే కస్టడీలో సునీల్ నాయక్ చెప్పే వివరాల ఆధారంగా..సస్పెన్షన్‌లో ఉన్న మాజీ సీఐడీ చీఫ్ సునీల్ కుమార్‌ను కూడా అరెస్ట్ చేయడం ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. తర్వాత విజయ్‌పాల్, సునీల్‌ను విచారించి ..రఘురామ కృష్ణరాజును టార్చర్ చేయాలని చెప్పిందెవరు.? ఎవరి ఆదేశాలతో ఆయనను చిత్రహింసలు పెట్టారనే దానిపై వివరాలు సేకరించే అవకాశం ఉందంటున్నారు.అంతేకాదు టార్చర్ పెడుతున్నట్లు లైవ్ వీడియో ఎవరికి చూయించారనే దానిపై కూడా ఆరా తీసే చాన్స్ ఉందని చెబుతున్నారు. ఒకవేళ సునీల్ అరెస్ట్ అయితే మాత్రం ఈ వ్యవహారం అప్పటి ప్రభుత్వ పెద్దల వరకు వెళుతుందన్న ప్రచారం జరుగుతోంది. ఇలా అప్పుడు విజయ్‌పాల్..ఇప్పుడు సునీల్ నాయక్..నెక్ట్స్ సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ ఆ తర్వాత ఎవరు తమ వంతు వస్తుందోనన్న టెన్షన్ కొనసాగుతోంది. అప్పుడు కీలకంగా పనిచేసిన అధికారులు కూడా ఎప్పుడు తమ మెడకు ఉచ్చు బిగుసుకోబోతోందోనని టెన్షన్ పడుతున్నారట. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు ఇంకెన్ని మలుపులు తీసుకుంటుందో చూడాలి మరి.

# క్లైమాక్స్‌కు చేరిన ఎమ్మెల్సీల కధ

**విజయవాడ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీల వ్యవహారం ఒక కొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తున్నట్లుంది. వైసీపీకి రాజీనామా చేసిన అయిదురుగు ఎమ్మెల్సీలకు శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు ఇటీవల నోటీసులు జారీ చేశారు. ఈ అయిదురుగు తమ సమక్షంలో జరిగే విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 25న విచారణకు హాజరు కావాలని జయ మంగళం వెంకటరమణకు నోటీసులు ఇస్తే 26న హాజరు కావాలని కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, మర్రి రాజశేఖర్ లకు నోటీసులు ఇచ్చారు. దీంతో రేపటి నుంచి రాజీనామా చేసిన వైసీపీ ఎమ్మెల్సీలను మోషేన్ రాజు విచారించనున్నారు. తమ రాజీనామాలకు గల కారణాలను మండలి ఛైర్మన్ కు వివరించనున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అయిదుగురు ఎమ్మెల్సీలు 2024 లో వరుసగా రాజీనామాలు చేశారు. అంతే కాదు పార్టీకి సైతం గుడ్ బై కొట్టారు. వీరిలో కొందరు టీడీపీలో చేరగా, జయమంగళ వెంకటరమణ జనసేనలో చేరారు. మర్రి రాజశేఖర్, కర్రి పద్మశ్రీ పసుపు కండువా కప్పుకున్నారు. పోతుల సునీత బీజేపీలో చేరారు. గత కొన్ని నెలల నుంచి వీరి రాజీనామాలు అన్నీ చైర్మన్ వద్ద పెండింగులో ఉన్నాయి. తమ రాజీనామాలు ఆమోదించాలని వీరంతా కోరుతూ వచ్చారు. తమ రాజీనామాలను ఆమోదించాలని వారు మండలిలోనూ ఛైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. జయ మంగళం వెంకట రమణ అయితే హైకోర్టుకు వెళ్లి తన రాజీనామాపై నిర్ణయం తీసుకోవాలని ఛైర్మన్ ఆదేశించాలని కోరారు. దీనికి ర్టు కూడా వీరి విషయం చూడాలని తెలిపిందిఅయితే వీరిని విచారించేందుకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు.



మరి వీరు విచారణలో ఏమి చెబుతారో చూడాల్సి ఉంది. వీరు తాము మనస్ఫూర్తిగా రాజీనామాలు చేశామని ఎన్నో సార్లు మీడియా ముందు చెప్పారు. అయితే ఇటీవల జయమంగళం వెంకట రమణ అయితే జగన్ తనకు దేవుడు అన్నట్లుగా మాట్లాడారు. దాంతో అది సంచలనంగామారింది. జయమంగళ వెంకట రమణ తన మనసు మార్చుకున్నారా లేదా అన్నది ఈ విచారణ సందర్భంగా తేలనుంది. అలాగే మరి కొందరి విషయమో కూటమిలో సరైన ఆదరణ లేదని అంటున్నారు. దాంతో వారు ఏమైనా ఆలోచిస్తున్నారా అన్నది కూడా చర్చకు వస్తోంది. వీరు ఛైర్మన్ ఎదుట తమ అభిప్రాయాన్ని ఎలా చెబుతారన్నది కూటమి నేతలకు కూడా కొంత టెన్షన్ గా ఉంది.మండలి చైర్మన్ ఎమ్మెల్సీలను విచారించి వారి రాజీనామాల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా? అన్న దానిపై స్పష్టత రానుంది. అదే జరిగితే ఈ అయిదు సీట్లు ఖాళీ అవుతాయి. అపుడు వాటిలో ఎన్నికలు పెడితే తిరిగి కూటమికే ఆ సీట్లు వెళ్తాయి. ఈ విషయంలో ఇంత కాలం ఆగిన తరువాత ఇపుడు విచారణ అంటున్నారు అంటే వీరి విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని చూస్తున్నారా లేక విచారణ పేరిట సాగదీస్తారా? అన్న అనుమానాన్ని కూడా కూటమి నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. శాసనమండలిలో కూటమి కంటే వైసీపీ బలం ఎక్కువగా ఉంది. దీంతో రాజీనామాలు త్వరగా ఆమోదిస్తే మండలిలోనూ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు వీలు లేకుండా చేసుకోవచ్చన్నది కూటమి నేతల అభిప్రాయంగా ఉంది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## విజయవాడవాసులకు పండగే..

**కొత్తగా 100 ఎలక్ట్రికల్ బస్సులు, 11 రూట్‌లలో పరుగులు**

**విజయవాడ :** ఏపీకి కేంద్రం పీఎం ఈ-బస్ సేవా పథకం కింద విద్యుత్ బస్సులు కేటయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ బస్సుల్లో విజయవాడకు ఏకంగా 100 బస్సుల్ని కేటాయించారు. అయితే ఈ బస్సులు మరో ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. ఈ బస్సుల నిర్వహణ కోసం విద్యాధరపురం డిపోలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బస్సులు మొత్తం 11 రూట్లలో అందుబాటులోకి రానున్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సహకారంతో పీఎం ఈ-బస్ సేవా పథకం ద్వారా రాష్ట్రానికి ఎలక్ట్రికల్ బస్సులు తీసుకొస్తోంది. ప్రధాన నగరాలకు ఈ బస్సుల్ని కేటాయించారు.. అయితే విజయవాడకు కూడా భారీగా బస్సుల్ని కేటాయించారు. విజయవాడకు మొత్తం 100 బస్సులు కేటాయించారు.. ఈ బస్సుల నిర్వహణ కోసం విద్యాధరపురం డిపోలో ఏర్పాట్లు చేయనున్నారు. ఈ బస్సులకు సంబంధించిన ఒప్పందం కూడా పూర్తి చేయగా.. మరో ఆరు నెలల్లో బస్సులు విజయవాడలో పరుగులు తీయనున్నాయి. ఈ ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ భారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే.విజయవాడ నగరంలో మొత్తం 400 బస్సు?లు ఉన్నాయి.. అయితే కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులు రానుండటంతో.. పాత బస్సుల్ని పక్కన పెడతారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులతో దాదాపుగా 7వేల లీటర్ల డీజిల్ వరకు ఆదా అవుతుంది.. కాలుష్యం కూడా తగ్గుతుందంటున్నారు. విద్యాధరపురం డిపోలో ఈ బస్సుల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాదు విద్యాధరపురం డిపోను పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేటాయిస్తున్నారు.. అక్కడ ఉన్న బస్సుల్ని పొరుగున ఉన్న డిపోలకు తరలిస్తారు.. ఉద్యోగుల్ని కూడా అక్కడికి పంపిస్తారని చెబుతున్నారు.విద్యాధరపురం డిపోలో అవసరమైన పనులు చేపట్టేందుకు రూ. 12.5 కోట్లు కేటాయించారు. ఈ ఎలక్ట్రిక్ బస్సుల కోసం సబ్ స్టేషన్ (6,000 కేవీ), ఛార్జింగ్ స్టేషన్ నిర్మిస్తారు. మొత్తం 20 ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో పాయింట్‌లో ఐదు బస్సుల్ని ఛార్జ్ చేసుకోవచ్చు. అయితే నిధుల్లో కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం సమకూరుస్తాయి. ఈ బస్సుల నిర్వహణ బాధ్యతను పినాకిల్ మొబిలిటీ సంస్థకు అప్పగించారు. ఈ బస్సుల్లో విధులు నిర్వహించేందుకు మొత్తం 250 మంది డ్రైవర్లను పినాకిల్ సంస్థ సమకూరుస్తుంది. ఈ బస్సులకు సబంధించి అవసరమైన 250 మంది కండక్టర్లను ఆర్టీసీ సర్దుబాటు చేయనుంది. ఒక్కో బస్సులో 40 సీట్లు ఉంటాయి.. అలాగే ఉచిత బస్సు పథకం స్త్రీశక్తి కూడా వర్తిస్తుంది.

## వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వ్యవసాయరంగ బడ్జెట్‌పై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఉద్యాన పంటల్లో ప్రపంచంలోనే రాయలసీమను నెంబర్‌వన్‌గా చేస్తామని తెలిపారు. రాయలసీమలో ఉద్యాన పంటల దిగుబడుల్ని 400 మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో వ్యవసాయరంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని, కృత్తిమ మేథ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరక్కుండా చర్యలు చేపట్టామని చంద్రబాబు ప్రకటించారు. వ్యవసాయంలో సాంకేతికత ఉపయోగించి రైతులను లాభాలబాట పట్టించడం, రాయలసీమలో లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి నీటి భద్రత కల్పించడంతో పాటు డిమాండ్ ఆధారంగా పంటలు వేయడం, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచసూత్రాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో రైతు భరోసా రూ.7500 మాత్రమే ఇచ్చారని, కూటమి ప్రభుత్వం దాన్ని రూ.14 వేలకు పెంచిందని చెప్పారు. రైతుల ఆత్మహత్యలు తగ్గుముఖం పట్టేలా చర్యలు తీసుకున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రానికి 14 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం విస్తరించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

**జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే**

"వైఎస్సార్సీపీ హయాంలో సాగురంగంలో తీవ్రంగా నష్టపోయాం. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే. పంచ సూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధికి చర్యలు. డిమాండ్ ఉన్న పంటలు పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహిస్తే పంటలకు మంచి ధర వస్తుంది. ఉచిత విద్యుత్‌కు ఏటా రూ.13,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతులకు పంపిణీ చేస్తున్నాం. రైతు భరోసా పేరుతో వైఎస్సార్సీపీ ప్రభుత్వం మిగతా ప్రోత్సాహకాలు ఆపేసింది. ధాన్యం రైతులకు రూ.10 వేల కోట్లకు పైగా ఇచ్చాం. మేం వచ్చాక రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించాం. ఎక్కడా రైతుల ఆత్మహత్యలు జరగకుండా చర్యలు చేపట్టాం. రైతుల ఆత్మహత్యకు కారణాలు తెలుసుకుని సమస్య పరిష్కరిస్తున్నాం. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నాం. సాగురంగంలో ఏఐ, ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నాం. 8 వేలకు పైగా గ్రామాల్లో 15 లక్షల మంది ప్రకృతి సేద్యం చేస్తున్నారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. కౌలురైతులు ఎక్కువ విస్తీర్ణంలో పంట వేసి నష్టపోతున్నారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు. "వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నాం. రైతులకు ఆధునిక పరికరాలను పరిచయం ప్రోత్సహిస్తున్నాం. ఫుడ్ ప్రాసెసింగ్‌పై అధిక దృష్టి పెట్టాం. ప్రకృతి సేద్యాన్ని 50 లక్షల ఎకరాలకు విస్తరిస్తాం. రాయలసీమలో 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు అవుతోంది. దేశంలోనే అత్యధిక పండ్లు పండే ప్రాంతంగా రాయలసీమ ఉంది. రాయలసీమలో హార్టికల్చర్‌ను 40 లక్షల ఎకరాలకు పెంచుతాం. రాయలసీమ హార్టికల్చర్‌కు రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. ఏలూరు దగ్గర అతిపెద్ద కోకో సిటీ వస్తుంది. ఏజెన్సీలో కాఫీ పంట విస్తీర్ణం పెరుగుతోంది. ఆక్వా ఉత్పత్తిలో దేశంలోనే తొలి స్థానంలో ఉన్నాం. అతిపెద్ద ఆక్వా కల్చర్ హబ్‌గా మన రాష్ట్రం తయారవుతుంది."

## రాష్ట్రానికి మరో కీలక కంపెనీ

-మొదటిపేజీ తరువాయి

ప్రొటీరియల్ ప్రకటించింది. మెట్ గ్లాస్ ఇండియా పేరుతో కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రొటీరియల్ సంస్థ ప్రతినిధులు దిల్లీలో వెల్లడించారు. ఈ సంస్థ అల్లాయ్ రిబ్బన్‌ను ఉత్పత్తి చేయనుంది. తొలిదశలో సుమారు 77 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. 200 మందికి నేరుగా ఉద్యోగాలు కల్పించనుంది. ఈ ఏడాది 2026 అక్టోబర్ నుంచి కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు సంస్థ చైర్మన్ శాన్ స్టాక్ తెలిపారు. అధునాతన జపాన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ప్లాంట్?లో ఉపయోగించనున్నట్లు చెప్పారు. తొలిదశలో ఏడాదికి 30 వేల టన్నుల సామర్థ్యంతో ప్లాంట్ పని చేస్తుందని వివరించారు. ప్లాంట్‌లో పని చేసేందుకు స్థానిక యువతకు ఎక్కువ అవకాశం ఇస్తామని, ఇందుకు పలువురిని ఎంపిక చేసి వారికి జపాన్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

"శ్రీసిటీలో స్టీల్ కర్మాగారం ఏర్పాటు చేయనున్నాం. మెట్?గ్లాస్ ఇండియా పేరుతో ఏర్పాటు చేస్తాం. అధునాతన జపాన్ టెక్నాలజీని వాడనున్నాం. అల్లాయ్ రిబ్బన్?ను ఉత్పత్తి చేయాలని భావిస్తున్నాం. తొలిదశలో ప్లాంట్ ఏటా 30 వేల టన్నులు ఉత్పత్తి చేయనుంది. అక్టోబర్ నుంచి కార్యకలాపాలు ప్రారంభిస్తాం." – శాన్ స్టాక్, ప్రొటీరియల్ సంస్థ ఛైర్మన్


దాదాపు 200 వందల మందికి తొలి దశలోనే ఉద్యోగాలు కల్పించడంతో పాటుగా వారికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చిన అనంతరం ఉద్యోగాలు కల్పించనున్నారు. తొలిదశలో 77 మిలియన్ డాలర్ల పెట్టుబడికి ఆంధ్రప్రదేశ్ మరోసారి వేదిక కానుంది. మరోవైపు గత ఏడాది తిరుపతి జిల్లా శ్రీ సిటీలో డైకిన్ మూడో ప్లాంట్ నిర్మాణంతో ఏడాదికి 50 లక్షల ఏసీలను ఉత్పత్తి చేయనున్నామని డైకిన్ సంస్థ దక్షిణ ప్రాంత వైస్ ప్రెసిడెంట్ నిమ్మగడ్డ కుటుంబరావు తెలిపారు. ఏపీలో ఇప్పటికే 2 ప్లాంట్లను ఏర్పాటు చేశారని, మూడోది ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో డైకిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. మూడో ప్లాంట్ నిర్మాణంలో భాగంగా రూ.2,500 వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నామని అన్నారు. రాష్ట్రంలో యువతకు 5 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మూడు ప్లాంట్లతో కలిపి ఏటా 50 లక్షల ఏసీలను ఉత్పత్తి చేస్తామన్నారు. వీటిల్లో 15 నుంచి 20 లక్షల ఏసీలను విదేశాలకు ఎగుమతి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణనిచ్చి, ఉద్యోగాల్లోకి తీసుకుంటామని చెప్పారు. కొత్తగా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. తడ చుట్టుపక్కల ఉన్న మహిళలకు తర్ఫీదు ఇచ్చి, ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్?లపై ఉన్న నమ్మకం, కంపెనీలకు అందిస్తున్న ప్రోత్సాహకాలతో ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నామని నిమ్మగడ్డ కుటుంబరావు వెల్లడించారు.

## పవన్ క్యాంపు కార్యాలయంలోకి చొరబడిన వ్యక్తి

-మొదటిపేజీ తరువాయి



చేయడంతో కార్యాలయ ఆవరణలో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం విజయవాడ నుంచి ఆటోలో వచ్చిన సదరు వ్యక్తి నేరుగా కార్యాలయం లోపలికి ప్రవేశించాడు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌ఓ) గదిలోకి వెళ్లి సుమారు పావుగంట సేపు అక్కడే గడిపాడు. భద్రతా సిబ్బంది అతడిని ప్రశ్నించడంతో వాగ్వాదానికి దిగి, వారిని తోసివేశాడు. అనంతరం అక్కడే ఉన్న ఒక కర్రను తీసుకుని కాన్వాయ్‌లోని వాహనాల అద్దాలను పగులగొట్టాడు. వెంటనే అప్రమత్తమైన జనసేన సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకుని మంగళగిరి పోలీసులకు సమాచారం అందించారు. నిందితుడిని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతానికి చెందిన నీలాద్రిగా పోలీసులు గుర్తించారు. ప్రజావాణి కార్యక్రమంలో తన సమస్యపై వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చినట్లు ప్రాథమిక సమాచారం. అయితే, విచారణ సమయంలో అతడు పొంతనలేని సమాధానాలు ఇస్తుండటంతో, అతడికి మతిస్థిమితం సరిగా లేదేమోనని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన తెలిసిన వెంటనే గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిందితుడిని స్వయంగా విచారించారు. కేవలం మానసిక స్థితి కారణంగానే దాడి చేశాడా? లేక దీని వెనుక ఏదైనా రాజకీయ కుట్ర దాగి ఉందా? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఇదే కార్యాలయం వద్ద డ్రోన్ సంచారం కలకలం రేపిన నేపథ్యంలో, తాజా ఘటనతో జనసేన శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.




సంపాదకీయం

# చీప్.. లిక్కర్ కేసు!

**లిక్కర్ కేసు ఉత్తిదే అని తేలిపోయింది. అభియోగాలు కాదు..ఆధారాలు చూపండి అని కోర్టు వేసిన ప్రశ్నలకు సిబిఐ బిక్కచచ్చిందనే చెప్పాలి. అభియోగాలు సరే..ఆధారాలు ఉన్నాయా అని నిలదీసింది. ఆధారాలు లేకుండా ఎలా కేసు నమోదు చేశారని ప్రశ్నించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ లిక్కర్ కేసును కొట్టివేసింది. ఈ వ్యవహారంతో ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23మంది నిర్దోషులగా కోర్టు తేల్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా..సిబిఐ ఎందుకింత నిర్లక్ష్యంగా, నిస్తేజంగా తయారయ్యిందన్న అనుమానం కలుగుతోంది.**

సిబిఐ లాంటి సంస్థ లిక్కర్ పాలసీ కేసులో పక్కా ఆధారాలు లేకుండా ఎందుకింత డ్రామా నడిపిందన్నదే అనుమానం. ఇక్కడే ఆధారాలు లేవని కోర్టు తేల్చింది. అయినా హైకోర్టులో సవాల్ చేస్తామని చెబుతోంది. అక్కడా ఇలాగే ఎదురుదెబ్బలు తప్పవంటే...ఆధారాలు రెడీ చేసుకోవాలి. అలాంటి ఆధారాలు ఉన్నాయా అన్నది సిబిఐకే తెలియాలి. నిజానికి ఈ కేసులో ఆధారాలు ఉండివుంటే సిబిఐ బలంగా పోరాడి ఉండేది. కానీ ఆధారాలు లేకుండా కేసులు పెట్టడం వల్ల కేజ్రీవాల్ రాజకీయ జీవితం దెబ్బతింది. కవిత రాజకీయ జీవితం దెబ్బతింది. అంటే ఇదంతా ఓ పద్దతి ప్రకారం, ఓ ప్లాన్ ప్రకారం జరిగిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఆయేషా మీరా కేసు, వైఎస్ వివేకానంద కేసు, ఇప్పుడు లిక్కర్ పాలసీ కేసు కూడా తుస్సుమంది. ఏ విషయంలోనూ సిబిఐ విజయం సాధించలేదు. అయితే రాజకీయంగా మోడీ, అమిత్ షాలు విజయం సాధించారు. ఈ కేసులతో వారు రాజకీయంగా లబ్ది పొందారనే చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీ సిఎంను ఆరు నెలలపాటు జైలులో పెట్టారు. మనీష్ సిసోడియాను రెండేళ్లకు పైగానే జైల్లో పెట్టారు. కవితను కూడా ఓ ఆరు నెలలు జైల్లో పెట్టారు. ఇప్పుడు వారి జీవితాల్లో ఓ మచ్చ పడింది. వారు నిర్దోషుల ని కోర్టు తెలిపింది. అయితే ఈ జైలు జీవితం అనుభవించడానికి కారణమైన సిబిఐ ఏం సమాధానం చెబుతుందన్నదే ప్రశ్న. పలుకుబడి ఉన్నవారే ఇంతటి నరకానికి గురయితే ఇక, సామాన్యుల గతేం కాను. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లిక్కర్ వ్యవహారంలో ఈడీ అధికారులు అరెస్టు వెనక.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తలపెట్టిన రాజకీయ యాగం ఉందని ఆనాడు నమ్మని వారికి ఇప్పుడు నిజమని తోస్తున్నది. ఈ ప్రశ్నకు అప్పుడే సమాధానం లభించినా ఎవ్వరూ నమ్మలేదు. లిక్కర్ పాలసీ కేసు నిజమే కాబోలని అంతా అనుకున్నారు. ఎందుకంటే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాషాయ ఏలుబడి లోకి రావాలన్న మోదీ సంకల్పంలో భాగంగానే కేసులని అర్థం అవుతోంది. యూపీఏ హయాంలో అన్నా హజారేతో కలసి అవినీతి వ్యతిరేక ఉద్యమం నడిపిన కేజ్రీవాల్... ఇప్పుడు అవే అవినీతి ఆరోపణలపై అరెస్టవడం మోదీ మహిమ కాక మరోటి కాదని ఇప్పుడు తేలిపోయింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరక ముందు ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారిగా పనిచేసిన కేజ్రీవాల్‌పై సర్వీస్‌లో ఉన్నప్పుడు అవినీతి ఆరోపణలు లేవు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత కూడా ఆయనపై అవినీతి ఆరోపణలు లేవు. ఆమ్ ఆద్మీ పార్టీని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలనుకున్న తర్వాతే ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. తనకు పోటీగా వస్తున్నాడని మోదీ భావించినందు వల్లనే పక్కాగా ఈ కేసు పథక రచన సాగిందని, తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ ఇచ్చిన తీర్పుతో స్పష్టం అయ్యింది. ఈలోగా కేజ్రీవాల్‌కు జరగాల్సిన డ్యామేజీ జరిగి పోయింది. మద్యం కేసులో స్వీకరించిన ముడుపుల మొత్తాన్ని పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారని ఈడీ ఆరోపించడంతో పాటు, పెట్టిన కేసులతో ఆయన పరువు గంగలో కలిసింది.ఎంతగా అంటే ఆప్ పార్టీ అతః పాతాళానికి తొక్కివేయబడింది. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కుమార్తె కవితను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు లిక్కర్ కేసులో అరెస్టు చేసి ఢిల్లీ జైల్లో పడేశారు. ఆరు నెలలు ఆమె జైలులో మగ్గాల్లి వచ్చింది. కవిత అరెస్టు న్యాయమా? అన్యాయమా? అన్న చర్చ జరిగింది. ఈ దుస్థితికి ఆమె స్వయంకృతాపరాధమే కారణం అన్న ప్రచారం జరిగింది. పదేళ్లపాటు తండ్రి కేసీఆర్ ఏకఛత్రాధిపత్యంగా పాలించిన తెలంగాణ రాష్ట్రంలో సంపాదించుకున్నది చాలక లిక్కర్ కేసులో తలదూర్చారని అంతా న ఇందించారు. సంపాదించింది చాలదు అన్నట్టుగా ఆమె ఏకంగా దేశ రాజధాని ఢిల్లీలో లిక్కర్ వ్యాపారంలోకి కూడా చొరబడ్డారని దుమ్మెత్తి పోశారు. ఈడీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే కవితకు న్యాయస్థానాలలో ఉపశమనం లభించకుండా అరెస్టు చేశారని కేటీఆర్ ఆరోపించారు. జార్ఖండ్ రాష్ట్రం కోసం పోరాడిన దివంగత శిబూ సోరెన్ జైలుకు కూడా వెళ్లారు. ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన కుమారుడు హేమంత్ సోరెన్‌ను కూడా జైల్లో పెట్టారు.ఇదంతా కూడా మోడీ రాజకీయ చతురతలో భాగమా అన్న అనుమానాలు ఉన్నాయి. జైలుకు వెళ్లిన వారు ఔననే అంటున్నారు. రాజకీయంగా బిజెపిని విస్తరించే క్రమంలో తమకు అడ్డుగా ఉన్న పార్టీలను అడుసు లోకి తొక్కే ప్రయత్నంలో భాగంగానే కేసులతో జైల్లో కుక్కారన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలు ఎలా ఉన్నా కోర్టు తీర్పుతో ఇప్పుడది నిజమని స్పష్టం అవుతోంది. అదను చూసి దెబ్బ కొట్టాలని అంటారు. కేజ్రీవాల్, కవితలను అరెస్టు చేయడం, కేసు వీగి పోవడం వంటి పరిణామాలు ఇప్పుడు బీజేపీకి కీడు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. వీరంతా మరోమారు మోడీ లక్ష్యంగా గళం విప్పే అవకాశం ఉంది. ప్రధాని మోదీని ఎదిరించడం అసాధ్యమని గుర్తించిన నాయకులు తమ సొంత రాష్ట్రాలకే పరిమితమై సామంత రాజులుగా మారిపోయి అధికారంలో కొనసాగగలుగుతున్నారు. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీకే పరిమితమై ఉన్నట్టయితే గోవా, పంజాబ్ ఎన్నికల్లో తలదూర్చేవారు కాదు. ఢిల్లీని ఏలుకోమని ప్రజలు ఆశీర్వదిస్తే దేశాన్ని ఏలుతానని బయలుదేరి ఇప్పుడు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి కొనితెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పోటీ చేయడం వల్ల అనేక రాష్ట్రాలలో ప్రతిపక్ష ఓట్లు చీలి బీజేపీ లాభపడింది. ప్రతిపక్షాల అనైక్యత, రాజకీయ దురాశ వల్ల రాజకీయంగా పెనుభూతంగా మారిన ప్రధాని మోదీని ఇప్పుడు అందరూ ఏకమైనా కదిలించలేని పరిస్థితి.



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్నటి వరకు ఎగిరెగిరి పడ్డారు. ప్రధానమంత్రి అయిపోదామని కలలుగన్నారు. స్వరాష్ట్రంలో ఎదురు ఉండకూడదని వామపక్ష కూటమిని దెబ్బతీశారు. అధికారంలో కొనసాగాలంటే నరేంద్ర మోదీ రాజకీయ చదరంగంలో ఆరితేరాలి.

**కంచర్ల అచ్యుత రావు**
**ఎడిటర్, మనసులో మాట,**
**తెలుగు దినపత్రిక**

# అభియోగాలే తప్ప ఆధారాలేవీ!

- కేజ్రీవాల్, సిసోడియా, కవితకు ఊరట
- సీబీఐపై రౌస్ అవెన్యూ కోర్టు తీవ్ర ఆగ్రహ
- నిందితులందరికీ క్లీన్ చిట్
- దర్యాప్తు అధికారులపైనే విచారణ జరగాలని వ్యాఖ్య
- హైకోర్టుకు వెళ్తామన్న సీబీఐ




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయస్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు దిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. దిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితలను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.

## అమెరికా విద్యపై విముఖత

**45 శాతం తగ్గిన భారతీయుల విద్యార్థుల సంఖ్య**
**- ట్రంప్ వీసా పాలసీల గందరగోళం..**
**భారతీయ మేనేజ్‌మెంట్ కోర్సులకు పెరిగిన డిమాండ్**




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాలనే భారతీయ విద్యార్థుల కల క్రమంగా మసకబారుతోంది. అమెరికా వీసా విధానాల్లో అనిశ్చితి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న కఠిన నిర్ణయాల కారణంగా అక్కడి యూనివర్సిటీల్లో చేరుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం, ఆగస్ట్ 2025 నాటికి అమెరికాలో భారతీయ విద్యార్థుల ప్రవేశాలు ఏకంగా 45 శాతం తగ్గాయి. ఇదే సమయంలో భారతీయ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్‌కు అంతర్జాతీయంగా డిమాండ్ 25 శాతం పెరగడం విశేషం. ఉత్తర అమెరికా స్టడీ కారిడార్‌లో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, వలస చట్టాల కఠినతరం విద్యార్థులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా స్టూడెంట్ వీసాల తిరస్కరణ పెరగడం, చదువు పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాల (హెచ్‌ఉ 1బీ)పై స్పష్టత లేకపోవడంతో విద్యార్థులు ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు. కెనడా, బ్రిటన్, అమెరికా దేశాల్లో వీసా రూల్స్ కఠినతరం కావడంతో ఇప్పుడు ఆసియా మరియు ఐరోపా దేశాలు విద్యార్థులకు ఆకర్షణీయమైన గమ్యస్థానాలుగా మారుతున్నాయి. కేవలం వీసా సమస్యలే కాకుండా, అమెరికాలో విద్య ఇప్పుడు సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు భారంగా మారింది. గత ఐదేళ్లతో పోలిస్తే చదువుల ఖర్చు రెట్టింపైంది. ప్రస్తుతం ప్రైవేట్ వర్సిటీల్లో చదువుకోవాలంటే సుమారు రూ. 40 లక్షల వరకు ఖర్చవుతుండగా, గతంలో ఇది రూ. 25 లక్షలుగా ఉండేది. ప్రభుత్వ వర్సిటీల్లో కూడా ఫీజులు రూ. 17 లక్షలకు చేరాయి. వీటికి తోడు నివాస ఖర్చులు ఏటా రూ. 12 లక్షలు, హెల్త్ ఇన్సూరెన్స్ కోసం రూ. 1.5 లక్షలు అదనంగా భరించాల్సి వస్తోంది. పార్ట్ టైమ్ ఉద్యోగాలపై ఆంక్షలు ఉండటంతో భారతీయ విద్యార్థులు అమెరికా ఆశలను వదులుకుని స్వదేశీ విద్యా వ్యవస్థపై లేదా ఖర్చు తక్కువగా ఉండే ఇతర దేశాలపై మొగ్గు చూపుతున్నారు.

## నేను నిజాయితీపరుడిని.. నిజమే గెలిచింది

**మోదీ, అమిత్ షాల కుట్రకు బలయ్యా.. ● ఆరు నెలల జైలు జీవితంపై ఉద్వేగం**
**కన్నీరు పెట్టుకున్న అరవింద్ కేజ్రీవాల్**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** ఢిల్లీ మద్యం విధానం కేసులో రౌస్ అవెన్యూ కోర్టు తనను నిర్దోషిగా ప్రకటిస్తూ డిశ్చార్జ్ చేసిన అనంతరం అరవింద్ కేజ్రీవాల్ మీడియా సమావేశంలో కన్నీటి పర్యంతమయ్యారు. "నేను నిజాయితీపరుడిని అని ఈరోజు కోర్టు నిరూపించింది. నా జీవితంలో నేను ఎన్నడూ తప్పు చేయలేదు, కేవలం ప్రజల కోసమే పనిచేశాను" అని చెబుతూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తనపై మోపిన నిందలు, ఎదుర్కొన్న అవమానాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా కలిసి ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక సిట్టింగ్ ముఖ్యమంత్రిని అరెస్టు చేసి, ఆరు నెలల పాటు జైల్లో ఉంచడం రాజకీయ కక్ష సాధింపునకు పరాకాష్ట అని మండిపడ్డారు. మనీష్ సిసోడియా వంటి నేతలు రెండేళ్ల పాటు జైలులోనే గడపాల్సి వచ్చిందని గుర్తు చేస్తూ, టీవీ ఛానెళ్లలో తనను దొంగగా, అవినీతిపరుడిగా చిత్రీకరించి దుష్ప్రచారం చేశారని విలపించారు. రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును ప్రస్తావిస్తూ.. సీబీఐ సరైన ఆధారాలు లేకుండా, కేవలం కల్పిత కథనాలతో కేసులో ఇరికించిందని న్యాయస్థానమే స్పష్టం చేసిందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈ కేసులో కల్వకుంట్ల కవిత సహా 23 మందికి క్లీన్ చిట్ లభించడంపై స్పందిస్తూ, ఇప్పటికైనా కేంద్రం ప్రతిపక్షాలపై వేధింపులు ఆపి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. సత్యమే గెలుస్తుందని ఈ తీర్పు మరోసారి రుజువు చేసిందన్నారు.

# అఫ్ఘాన్-పాక్ మధ్య ముదిరిన ఘర్షణ

- పాకిస్థాన్ 'బహిరంగ యుద్ధం' ప్రకటన
- వైమానిక దాడులతో దద్దరిల్లిన కాబుల్, కాందహార్
- రంగంలోకి 'సూసైడ్ స్క్వాడ్'

**ఇస్లామాబాద్/కాబుల్, ఫిబ్రవరి 27:** పాకిస్థాన్ – అఫ్గానిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరుకున్నాయి. అఫ్గానిస్థాన్‌తో తాము 'బహిరంగ యుద్ధం' ప్రారంభించామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ప్రకటించారు. "మా సహనం నశించింది.. ఇకపై మాకు, మీకు మధ్య యుద్ధమే" అంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. గురువారం రాత్రి అఫ్గాన్ దళాలు జరిపిన కాల్పులకు ప్రతిగా పాక్ వైమానిక దళం 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్' పేరుతో అఫ్గాన్ భూభాగంపై విరుచుకు పడింది. పాక్ యుద్ధ విమానాలు అఫ్గాన్ రాజధాని కాబుల్‌తో పాటు కాందహార్, పక్తియా ప్రావిన్సుల్లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపాయి. కాబుల్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయని, ప్రజలు భయాందోళనలతో వణికిపోయారని స్థానికులు తెలిపారు. ఈ దాడుల్లో తమ వైపు 133 మంది అఫ్గాన్ సైనికులు మరణించారని, 27 పోస్టులను ధ్వంసం చేశామని పాక్ పేర్కొంది. అయితే, అఫ్గాన్ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాత్రం ప్రాణనష్టం జరగలేదని చెబుతూనే, పాక్ సైనికులను తమ వారు బందీలుగా పట్టుకున్నారని వెల్లడించారు.

### అఫ్గాన్ 'సూసైడ్ స్క్వాడ్' హెచ్చరిక

పాక్ దాడులకు ప్రతిగా అఫ్గాన్ మీడియా ఒక ఆందోళనకరమైన చిత్రాన్ని విడుదల చేసింది. 'సూసైడ్ స్క్వాడ్' పేరుతో ఉన్న ఈ ఫోటోలో ఆత్మాహుతి బాంబర్లు పేలుడు పదార్థాలు అమర్చిన దుస్తులు, కారు బాంబులతో సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పాక్‌లోని ప్రధాన నగరాలను లక్ష్యంగా చేసుకుని ఈ బెటాలియన్ దాడికి సిద్ధమవుతోందని అఫ్గాన్ భద్రతా వర్గాలు హెచ్చరించాయి. ఇప్పటికే తమ దాడుల్లో 55 మంది పాక్ సైనికులు చనిపోయారని అఫ్గాన్ ప్రకటించగా, పాక్ దానిని తోసిపుచ్చింది.

### మధ్యవర్తిత్వానికి ఇరాన్ సిద్ధం

ఇరు దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో పొరుగు దేశమైన ఇరాన్ శాంతి చర్చల కోసం ముందుకు వచ్చింది. రెండు దేశాల మధ్య సయోధ్య



కుదిర్చేందుకు తాము మధ్యవర్తిత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి ప్రకటించారు. రంజాన్ మాసం దృష్ట్యా ఇరు దేశాలు సంయమనం పాటించాలని కోరారు. రష్యా, చైనా దేశాలు కూడా ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తూ కాల్పుల విరమణకు పిలుపునిచ్చాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శనివారం 28 ఫిబ్రవరి 2026


# ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణం

- ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి అనిత
- ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కార్యక్రమాలు





**నక్కపల్లి, ఫిబ్రవరి 27 మనసులో మాట :** ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి వార్షిక కళ్యాణం నేపథ్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటాన్ని అర్చకులు మంత్రికి బహుకరించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కళ్యాణ వేదిక వద్ద కోలాటం, భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన చిన్నారి వెంకట సాయి గాయత్రి చేసిన కూచిపూడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ నృత్య కళాకారులను మంత్రి అభినందించి సత్కరించారు. మహిళల మధ్య కూర్చొని ప్రదర్శనలు తిలకిస్తూ, చిన్నారులతో ముచ్చటించారు. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం వారి లడ్డు ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. మంత్రి అనిత గారి ఆర్థిక సహాయంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి, భక్తులకు స్వయంగా మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతి నిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మార్చి 8 న అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం

### రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మెన్ మళ్ళ సురేంద్ర, కృష్ణ కుమారి దంపతులకు పాలకమండలి ఆహ్వాన పత్రిక అందజేత

**అనకాపల్లి, ఫిబ్రవరి 27 (మనసు లో మాట):** ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం మార్చి 8 న పునః ప్రారంభోత్సవం నకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర, కృష్ణ కుమారి దంపతులకు ఆలయ ఈఓ వై.శ్రీధర్, ఆలయ కమిటీ చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్లబాబు), ఆలయ ధర్మకర్తలు ఆహ్వాన పత్రిక ను అందజేశారు. శుక్రవారం అనకాపల్లి పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర స్వగృహం లో సురేంద్ర కృష్ణ కుమారి దంపతులను మర్యాద పూర్వకంగా కలుసుకొని, దేవాలయం పున ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ ప్రజలందరూ శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ గర్భ గుడి దర్శనం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ హయం లో అమ్మవారి ఆలయం అంగ రంగ వైభవంగా రూపుదిద్దుకొని ప్రారంభోత్సవం జరపడం ఆనందం కలిగించిందన్నారు. కాగా అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని, కమిటీ వారికి సురేంద్ర ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.



## స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**నర్సీపట్నం ,ఫిబ్రవరి 27 (మనసులో మాట)..** అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి గౌరవ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారిని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్ లో ఈ కలయిక జరిగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క గారు తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారికి అందజేసి, వివాహ వేడుకకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు.

## సమాజ సేవ కోసం యువత రాజకీయాల్లోకి రావాలి

### - స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం ,ఫిబ్రవరి 27 (మనసులో మాట)..** అమరావతి : చదువు, ఉద్యోగం, కుటుంబం అనే పరిధులను దాటి సమాజానికి మరింత మెరుగైన సేవలు అందించేందుకు యువత రాజకీయాల్లోకి అడుగుపెట్టాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. చట్టసభల పనితీరును ప్రత్యక్షంగా వీక్షించేందుకు వస్తున్న విద్యార్థులతో శుక్రవారం సభా విరామ సమయంలో ఆయన ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ఆసక్తికరమైన సందేహాలను ఆయన ఓపికగా నివృత్తి చేశారు. అంతేకాకుండా, అసెంబ్లీని సందర్శించిన ఈ విద్యార్థులందరికీ త్వరలోనే రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును కూడా చూసే అవకాశం కల్పిస్తామని స్పీకర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే దిశగా ప్రభుత్వం చేపట్టిన 'ఏపీ అసెంబ్లీ విజ్ఞాన యాత్ర' గత పది రోజులుగా అత్యంత ఉత్సాహంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం ఒక్కరోజే 558 మంది విద్యార్థులు శాసనసభను సందర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు మొత్తం 124 పాఠశాలలకు చెందిన 4,276 మంది విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. చిన్న వయసులోనే అసెంబ్లీ కార్యకలాపాలను, సభా కార్యక్రమాలను దగ్గరుండి చూసే అరుదైన అవకాశం దక్కడం పట్ల విద్యార్థులు అమితానందం వ్యక్తం చేస్తున్నారు. స్పీకర్ అయ్యన్న , శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, బోడె ప్రసాద్, బొండ ఉమ విద్యార్థుల తో గ్రూప్ ఫోటోలు దిగారు.

## ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం



**అచ్యుతాపురం ఫిబ్రవరి 27 మనసులో మాట..** అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలోజరిగిన అభివృద్ధి కార్యక్రమ కూటమి ప్రభుత్వం మరియు ఎలమంచిలి నియోజవర్గం శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ జడ్పీ నిధుల సహకారంతో సుమారు 15 లక్షల వ్యయంతో చేపట్టిన ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు. జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్. సతీష్ కుమార్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులను అధికారికంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ పథకం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీటి సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల మంచినీటి కష్టాలను తీర్చే దిశగా ఒక మంచి ముందడుగు. ఈ యొక్క కార్యక్రమంలో ఎర్రవరం కోటమి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛరథం ప్రారంభించిన హోంమంత్రి అనిత



**ఎస్. రాయవరం, ఫిబ్రవరి 28,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలానికి మంజూరైన స్వచ్ఛరథంను రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడిఅనిత శుక్రవారం ప్రారంభించారు.క్యాంపు కార్యలయం వద్ద ఈవాహానంను మంత్రిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ స్వచ్ఛరథం మండలంలోని ప్రతిగ్రామం, గడపను నిర్దేశిత తేదీ లలో సందర్శించి, వారి వద్దనుండి కాగితాలు, అట్టలు, గాజులు ఇతర పొడిచెత్తను సేకరించివారికి సరిపడే నిత్య అవసరాలు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ మీనాకుమారి,డిప్యూటీ ఎంపిడిఓ సత్యనారాయణ,టిడిపి నేతలు కొప్పిశెట్టివెంకటేష్, వెంకట్రాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లోకేష్ ధ్యేయం..

### - మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



**అనకాపల్లి టౌన్ ఫిబ్రవరి 26 మనసులో మాట..** పెట్టుబడులు సాధనపై ప్రపంచవ్యాప్తంగా రాష్ట్రాల మధ్య తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ అన్ని రాష్ట్రాలను అధిగమించి, జాతీయ అంతర్జాతీయ సంస్థలను పెట్టుబడులు సాధించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చూపిన దూరదృష్టి, ప్రణాళిక, కృషి, పట్టుదల, ఎకోసిస్టమ్, స్పీడ్ అప్ డూయింగ్ కారణంగా రాష్ట్రానికి 23 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

దేశంలో పెట్టుబడి సాధించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో మొదటి స్థానంలో ఉందని, రాష్ట్రానికి పెట్టుబడులు పోటెత్తడానికి చంద్రబాబు నాయుడు బ్రాండ్, లోకేష్ యువతకి ఉద్యోగాలు ఇవ్వాలని సంకల్పం, విశ్వసనీయత ప్రధాన కారణమని నాగ జగదీష్ అన్నారు. పెట్టుబడులు సాధించిన ఫ్యాక్టరీలు విశాఖ అనకాపల్లి జిల్లాలో 2300 కోట్లతో బ్లూ జెట్ హెల్త్ కేర్ ఫార్మా ఈనెల 28వ తేదీన అచ్యుతాపురం సేజ్ లో 102.48 ఎకరాలలో ఫార్మాస్యూటికల్, ఇంటర్మీడియట్, కాంట్రాక్ట్ డెవలప్మెంట్ తయారీ యూనిట్ ఏర్పాటు కు శంకుస్థాపన జరుగుతుందని, అలాగే అచ్యుతాపురం రాంబిల్లి పారిశ్రామిక ప్రాంతంలో అనేక చిన్న, మధ్యతరగతి యూనిట్లను ఏర్పాటు చేస్తున్నారని, ఇప్పటికె ఆరు ఎం ఎస్ ఎం ఇ లు ప్రారంభమైనట్టు అధికారులు వెల్లడించారని, మరికొన్ని పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని నాగ జగదీష్ అన్నారు. మార్చి 7వ తేదీన నక్కపల్లి మండలంలో ఆర్సులర్ మిట్టల్ ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఒక లక్ష 65 వేల కోట్లు పెట్టుబడులతో రెండు దశలో ఉక్కు కర్మాగారం నిర్మాణం కానున్నదని, దీని మూలంగా ఒక లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు అనకాపల్లి జిల్లా వాసులకు రానున్నాయని నాగ జగదీశ్ ఆశాభావం వ్యక్తపరిచారు. ఇక విశాఖపట్నం జిల్లా ను ఆర్థిక జోన్ గా అభివృద్ధి చేయడానికి బడ్జెట్లో 28 వేల కోట్లు కేటాయించారని విశాఖ రైల్వే జోన్, కాగ్నిజెంట్, టిసిఎస్ ఐటి కంపెనీలు వచ్చాయని, గూగుల్ డేటా సెంటర్, ఆదోని డేటా సెంటర్, రిలయన్స్ డేటా సెంటర్, అనేక ఐటి కంపెనీలు రానున్నాయని దీనివల్ల ఉత్తరాంధ్ర ప్రాంతంలో లక్షల ఉద్యోగాలు యువతీ యువకులకు రానున్నాయని నాగ జగదీష్ అన్నారు.



## అచ్చుతాపురం మండలంలో వైసిపి పార్టీ తీవ్ర నష్టం

**అచ్యుతాపురం ఫిబ్రవరి 27 మనసులో మాట..** ప్రముఖ సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు దాట్ల శివరామరాజు గత 30 సంవత్సరాల నుండి మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజుకి అత్యంత అలకంగా వ్యవహరించిన మిలటరీ రాజు దివంగత మాజీ ఎమ్మెల్యే కేకేవిఎస్ రాజు గారి తమ్ముడు చిరంజీవి రాజు గారి అల్లుడు మిలిటరీలో దేశం కోసం 20 సంవత్సరాల నుండి సేవ చేసి నేడు అచ్చుతాపురం మండలంలో పలు దేవాలయాల ఆర్థిక సహాయం అందించి పలువురు మన్నలను పొందారు నేడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలకు కూటమి ప్రభుత్వం లో చేస్తున్న జనసేన పార్టీలోకి మాటూరు గ్రామమునకు చెందిన తనయుడు దట్ల విజయరామరాజు దట్ల గౌతం కు విజయవాడలో గల పార్టీ కార్యాలయంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమీక్షంలో పార్టీ కండువాళ్లు కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. ఆయన వెంట మాటుడు గ్రామ కూటమిలో గల జనసేన నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు. దీంతో మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీ మిలటరీ రాజు జనసేనలో చేరడంతో పాటు తీవ్ర నష్టంగా పోయే పరిస్థితి ఉందని పలువురు మేధావులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత

- టీడీపీ శ్రేణులు, ప్రజల సమస్యలను పరిస్కరించేందుకే గ్రీవెన్స్ సెల్
- రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి, ఫిబ్రవరి 27 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శుక్రవారం గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అర్భన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కు టిడిపి శ్రేణులు, ప్రజలు వివిధ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జుల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కాగా అనకాపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాలలో సామాజిక భవనాలను నిర్మించాలని వారిని కోరగా మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సహకారంతో కృషి చేస్తామని అన్నారు. అంతేకాకుండా అనకాపల్లి మండలంలోని పలు గ్రామాలలో రోడ్లు,కాలువలు నిర్మించాలని కోరారు.కశింకోట మండలంలోని గ్రామంలో ఇళ్లపై విద్యుత్ తీగలు ఉన్నాయని తొలగించాలని కోరగా వెంటనే ఆయన ఆర్ఇసిఎస్ అధికారులతో మాట్లాడారు.అనకాపల్లి మండలంలో పలు గ్రామాలలో వాటర్ సమస్య పై, వాటర్ ట్యాంక్ సమస్యలపై పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, తెలుగుమహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి, రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, టిడిపి నాయకులు డాక్టర్ కెకెవిఎ నారాయణరావు, బిఎస్ఎంకె జోగినాయుడు, బొలిశెట్టి శ్రీనివాసరావు, పోలవరపు త్రినాధ్, కర్రి బాబి, టి. ఎల్ ప్రసాద్, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు,పెద్ద ఎత్తున ప్రజలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి పోవద్దు

**ఎస్. రాయవరం, ఫిబ్రవరి28,(మనసులో మాట):** విద్యార్థులు మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎన్. సూర్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఎస్.రాయవరం మండలం, ధర్మవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు మద్యం, మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ మద్యం, మాదకద్రవ్యాలు బారినపడి అనేక కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని, రోడ్డు ప్రమాదంలో వికలాంగులు అవుతున్నారని విద్యార్థులు మద్యం మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మీ పరిసర ప్రాంతాలలో అనర్థాల పై అవగాహన కల్పించి ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే. సింహాచలం, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి వై. నాని బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణంరాజు కాలువ గట్టుపై రహదారి నిర్మాణానికి సహకరించండి

### ఎంపీడీవో ఉషారాణికి వినతి పత్రం అందజేస్తున్న రైతులు



**మునగపాక , ఫిబ్రవరి 27, మనసులో మాట..** మునగపాక పేట గట్టు రైతులు అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డులో చాలాకాలంగా రాకపోకలు సాగిస్తున్నారు. అయితే ఇటీవల ఈ రోడ్డు మార్గంలో విపరీతమైన ట్రాఫిక్కు పెరిగిపోవడంతో పంట పొలాలకు వెళ్లే రైతులు ప్రమాదాలకు గురవుతున్నారు. మునగపాక కృష్ణంరాజు కాలువ గట్టుమీద రహదారి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి సహకరించాలని, ఆ రహదారి ద్వారా రైతులు ప్రయాణం సాగిస్తే ప్రమాదాల బారి నుండి రక్షించబడతారని తక్షణమే ప్రభుత్వం కృష్ణంరాజు కాలువ గట్టుపై రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి రైతులకు సహకరించాలని రైతు సంఘం అధ్యక్షుడు మల్ల జగ్గప్పారావు ఎంపీడీవో ఉషారాణికిచ్చిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మునగపాక రైతు సంఘం అధ్యక్షుడు ఎన్ వి మహేష్, పాల సంఘం అధ్యక్షులు మల్ల సంజీవరావు, బొడ్డేడ సీతారామరాజు, పేల శివ అప్పారావు, పీలా నాగప్పరావు పాల్గొన్నారు

# నేడు తునివలసలో సీతారామాంజనేయ స్వామి తీర్థం మహోత్సవం



**చీడికాడ, ఫిబ్రవరి 28: (మనసులో మాట)..** మండలంలో తునివలస గ్రామంలో శ్రీ సితరామాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం శనివారం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు వారు శుక్ర వారం మాట్లాడుతూ ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న ఈ తీర్థం జరుగుతుందన్నారు తీర్థం సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో పూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు మధ్యాహ్నం కోలాటం సాయంత్రం జిల్లాస్థాయి ఎడ్ల పోటీలు జరుగుతాయి అన్నారు రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**అచ్యుతాపురం ఫిబ్రవరి 27 మనసులో మాట..** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తేదీ - 28-02-2026 శనివారం ఉదయం 6 గంటలనుండి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ యలమంచిలి నియోజకవర్గ పరిధిలో పట్టణ ,మండల గ్రామాల్లో జరగబోయే కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, క్లస్టర్ , యూనిట్, బూత్,గ్రామాలలో - వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావలసిందిగా కోరుతున్నాము. లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసినప్పుడు ఫోటోలు తీసి మై టీడీపీ యాప్ లో తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

# అనకాపల్లి లో సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు




**అనకాపల్లి, ఫిబ్రవరి 27 (మనసు లో మాట):** అనకాపల్లి గవరపాలెం జివిఎంసి చిన్న హైస్కూల్ లో అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యలయం, మానస హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ప్రథమ చికిత్స (సిపిఆర్) ఏ విధంగా చేయాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెల రోటరీ క్లబ్ జరిపే సేవా కార్యక్రమంలో భాగంగ గవరపాలెం జీవీఎంసీ చిన్న హై స్కూల్ లో విద్యార్థులకు సిపిఆర్ అవగాహన సదస్సు నిర్వహించినట్టు ఆయన తెలియజేశారు. ముఖ్యఅతిథులు డాక్టర్ పృథ్వి, డాక్టర్ దివాకరం మాట్లాడుతూ హార్ట్ ఎటాక్ వచ్చిన రోగులకు తక్షణమే సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చునని ఆయన తెలియజేశారు. సిపిఆర్ చేయడం వల్ల గుండె మరలా కొట్టుకొని ఊపిరితిత్తులు పనిచేసే బ్రెయిన్ కు రక్తం సరఫరా అవుతుందని తెలియజేశారు. అలాగే గుండె సాధారణ స్థితికి వస్తుందని అప్పుడు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లాలని ఆయన తెలియజేశారు. ప్రతిరోజు వ్యాయమం చేయడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ సాఫీగా జరుగుతుందన్నారు. అలాగే మనిషి స్పృహ ఉందా లేదా ఒకసారి కొట్టి తనిఖీ చేసి ఊపిరితిత్తుల్లోనికి రెండుసార్లు గాలి ఊది పేషెంట్ ముక్కుమూసి నోటితో ఊపిరిని పంపించాలన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎం సిహెచ్ మహాలక్ష్మి , క్లబ్ సభ్యులు బుద్ధ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ రెండో విడతలో బూరుగుపాలెం పంచాయతీకి రూ.36 లక్షలు



**మాకవరపాలెం ఫిబ్రవరి 27 (మనసులో మాట)..** మాకవరపాలెం మండలం: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "పల్లె పండుగ" రెండో విడత కార్యక్రమంలో భాగంగా బూరుగుపాలెం పంచాయతీకి రూ. 36 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుగారు మంజూరు చేశారు. పంచాయతీ పరిధిలో డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు ఈ నిధులను వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రామారాయుడుపాలెం గ్రామంలో రూ. 8 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు బూరుగుపాలెం పంచాయతీకి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. కార్యక్రమంలో మాకవరపాలెం మండల ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి, బూరుగుపాలెం నీటి సంఘం చైర్మన్ పోలిరెడ్డి జోగు బాబు, వైస్ సర్పంచ్ మేరపు రెడ్డి అప్పలనాయుడు, బూరుగుపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాచలపు అప్పలనాయుడు, వార్డు సభ్యులు రుత్తల బుచ్చన్న నాయుడు, గేదె శ్రీనివాసరావు, మాజీ వార్డు సభ్యుడు మేరపు రెడ్డి అప్పలనాయుడు, గ్రామ పెద్దలు చొక్కాకుల దేవుడు బాబు, ఈ. సంశెట్టి పాండవులు, రాజాన రమణ తదితరులు పాల్గొన్నారు. మహిళలు, యువకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యువత సమస్యలకు పరిష్కారాలు చూపే శక్తివంతులు కావాలి

### - దాడి విద్యా సంస్థల చైర్మన్ దాడి రత్నాకర్ పిలుపు




**అనకాపల్లి, ఫిబ్రవరి 27 (మనసు లో మాట) :** యువత రాజకీయాలకు రావాలని దాడి విద్యా సంస్థల చైర్మన్ దాడి రత్నాకర్ పిలుపునిచ్చారు. స్థానిక దాడి వీరునాయుడు (డివిఎన్ ) కళాశాల ప్రాంగణంలో కేంద్ర యువజన సర్వీసు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ (నెహ్రూ యువ కేంద్రం) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 'వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026' సదస్సు ను ఆయన జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశం పట్ల ప్రేమ, గౌరవం పెంపొందించుకోవాలని అదే ఉన్నత స్థాయికి తీసుకువెళు తుందని చెప్పారు. భారత దేశ అభివృద్ధి భవిష్యత్తు కార్యాచరణ గురించి యువత తెలుసుకోవాలని ఆయన కోరారు. సాంకేతిక నైపుణ్యం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా యువత భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని అన్నారు. సమస్యల గురించి చర్చించడమే కాదు, ఆ సమస్యలకు పరిష్కారాలు చూపే శక్తివంతులు కావాలని యువతకు విజ్ఞప్తి చేశారు. నేటి ఈ యూత్ పార్లమెంట్ ప్రజాస్వామ్య వ్యవస్థపై గౌరవాన్ని, పారదర్శకమైన చర్చల ప్రాధాన్యతను నేర్పుతుందన్నారు. ఆలోచనల్లో నవ్యత ఉండాలి, ఆశయాల్లో దేశభక్తి ఉండాలన్నారు. డిజిటల్ విప్లవాన్ని అందిపుచ్చుకుంటూ, స్థానిక సమస్యలకు గ్లోబల్ పరిష్కారాలను వెతకాలని పిలుపునిచ్చారు. యువత బాధ్యతలను గుర్తించినప్పుడే 'వికసిత్ భారత్' కల సాకారం అవుతుందని దాడి రత్నాకర్ స్పష్టం చేశారు. మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరావు మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన యువత వల్లనే దేశం సురక్షితంగా ఉంటుంద న్నారు. సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూనే ఆధునిక సాంకేతికతను ప్రతి ఒక్కరూ జోడించాలని హితవు పలికారు. 'మై భారత్' పోర్టల్ గురించి ఆయన వివరించారు. యువత తమ పేరును నమోదు చేసుకుని దేశ నిర్మాణంలో వాలంటీర్లుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ స్కూల్ ఆఫ్ జర్నలిజం కమ్యూనికేషన్ ఛైర్మన్ ఎన్.నాగేశ్వరరావు, రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ, మండల మాజీ విద్యాశాఖ అధికారి శిష్టల తమ్మిరాజు, దాడి వీరునాయుడు కాలేజీ ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, వైస్ ప్రిన్సిపల్ ఎస్.దయామాధురి, ఎన్.ఎస్.ఎస్. జాతీయ అవార్డు గ్రహీత రెడ్డి లీలా ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.ఆర్.జమీర్ పాల్గొన్నారు. అనంతరం సదస్సులో భాగంగా '50 ఏళ్ల అత్యవసరపరిస్థితి-భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు' అంశంపై డిబేట్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో జిల్లాలోని 18 కళాశాలల నుంచి 175 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం విజేత లకు సర్టిఫికెట్లు, బహుమతులను అందజేశారు.

### పదవతరగతి మోడల్ టెస్ట్ విజేతలుకు

# ఎస్ ఎఫ్ ఐ బహుమతులు ప్రధానం



**ఎస్. రాయవరం, ఫిబ్రవరి 28, (మనసులో మాట):** ఎస్ రాయవరం మండలం లో ఎస్ ఎఫ్ ఐ అధ్వర్యంలోపదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన మోడల్ టెస్ట్ విజేతలుకు శుక్రవారం బహుమతులను అందచేసారు. మండలంలో 11 జిల్లాపరిషత్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ మోడల్ నమోనా టెస్ట్ నిర్వహించిందని, ఈ హై స్కూల్లో ప్రథమస్థానం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగిందనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. రాయవరం ఏఎస్ఐ టి వెంకటేశ్వర్లు పాల్గొని బహుమతులనుఅందచేసారు. ఉప్పరాపల్లి పాఠశాలలో విజేతకు టడిప్యూటీ డిఇఓ పి. అప్పారావుబహుమతి నిఅందచేసారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు అవ్వకుండా మంచిగా చదువుకోవాలని, భవిష్యత్తులో అధికారులుగా మారి దేశానికి సేవ చేయాలని ఏఎస్ ఐ సూచించారు. అ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గర్ల్స్ హైస్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎంలు మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలు లో పాల్గొనడం వలన పరీక్షలు పట్ల భయాందోళన తొలగి, పోటీతత్వం పెరుగుతుందని భవిష్యత్తు కాంపిటేషన్ ఎగ్జామ్ కి వీరికి ఉపయోగపడతాయని వారన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఏం బాలాజీ మాట్లాడుతూ 800 మంది విద్యార్థులు ఈ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, వీరికి రెండు ప్రాంతాలుగా విభజించి బహుమతి ప్రధాన కార్యక్రమం చేయడం జరిగింది. ఎస్ రాయవరం మండల ప్రాంతాన్ని అనుకున్న గ్రామాలు స్కూళ్లలో సుమారుగా 11 స్కూల్ లకు టాప్ 11 మందికి బహుమతులు ఇవ్వడం జరిగింది అన్నారు.. మొదటి బహుమతి వినయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినికే. ఖ్యాతి, రెండో బహుమతి గర్ల్స్ హై స్కూల్ వి ద్యార్థి కె.సాయి శ్రీ. తృతీయ స్థానం మహాత్మ జ్యోతిరావు పూలే లింగరాజుపాలెం విద్యార్థినిబి. నాగమణి ఎంపికైనట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బందిపాల్గొన్నారు.

# తోటాడ స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### నిధులు కేటాయించడం పట్ల ఎమ్మెల్యే విజయ్ కుమార్ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు ధన్యవాదాలు



**మునగపాక, ఫిబ్రవరి 27, మనసులో మాట..** మునగపాక మండలం,తోటాడ స్మశాన వాటికలో ప్రహరీ నిర్మాణశీతో పాటు మోటారు కనెక్షన్ ఏర్పాటుకు ఎమ్మెల్యేసుందరపు విజయ్ కుమార్ 10 లక్షల రూపాయిలు మంజూరు చేశారు. ఈ పనులకు సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు భూమిపూజ చేసారు. ఎంపిటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, పొలమరశెట్టి ఆనందరావు,కూటమి నాయకులు దొడ్డి రమేష్,ఆడారి ప్రసాద్,పోలమరశెట్టి గంగాధర్,జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు గొన్నాబత్తుల కుమార్,హైస్కూల్ చైర్మన్ కరణం సంతోష్,ఓంకార పీఠం నుండి సూరిశెట్టి వీరలక్ష్మి నారాయణ,భాస్కరావు దేవారపు నానాజీ,సకురు గణేష్,సేనాపతి అప్పలరాజు జిలక్ష్మణరావు, తోటాడ కన్నారావు,నడుపూరి రవి,తుట్టా దుర్గారావు,సిద్ధనాతి సిద్దు,అచ్చియ్య నాయుడు, నాగేశ్వరరావు, రాము,అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని స్మశాన వాటికను ఇటీవల 6.5 లక్షలతో కొంతమేర ప్రహరీ నిర్మించడం జరిగిందని,ఇప్పుడు ఎలమంచిలి శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్ ఈ పనికి 10 లక్షల నిధులు మంజూరు చెయ్యడం చాలా గొప్ప విషయమని ఆయనకు రెండుగ్రామాల ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు.



### అత్యంత వైభవంగా వెంకటేశ్వరస్వామి

# ధ్వజారోహణ వేడుకలు

**అనకాపల్లి, ఫిబ్రవరి 27 (మనసు లో మాట):** అనకాపల్లి దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం ఫాల్గుణ శుద్ధ ఏకాదశి పర్వదినాన స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ధ్వజారోహణ వేడుకలు అత్యంత వైభవం గా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామివారి ని పెండ్లి కుమారునిగా అలంకరించి, గరుడ ఆల్వార్ల కు ఆగమ శాస్త్ర ప్రకారం పూజలు జరిపారు. తదనంతరం ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించి గోవింద నామస్మరణతో, ధ్వజారోహణ కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రధాన అర్చకులు పులకండం విజయబాబు, పులకండం గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్య నిర్వహణ అధికారి కె చంద్ర తేజ, అర్చకులు పులకండం ప్రసాద్ బాబు, పులకండం రాజేష్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గోళి మురళి, సిహెచ్ నూకరాజు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నుల వసూళ్లలో నక్కపల్లి ఫస్ట్



**కోటవురట్ల (మనసులో మాట) ఫిబ్రవరి 27:** నర్సీపట్నం డివిజన్ పరిధిలో ఇంటి పన్నుల వసూళ్లలో 80 శాతంతో నక్కపల్లి మండలం మొదటి స్థానంలో ఉన్నట్లు డీఎల్డీఓ నాగలక్ష్మి తెలిపారు. శుక్రవారం కోటవురట్లలో ఇంటి పన్నుల వసూళ్లపై ఎంపీడీవో చంద్రశేఖర్తో కలిసి స్పెషల్ నిర్వహించారు. మార్చి 15లోగా శత శాతం ఇంటి పనులు వసూళ్లు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. వసూళ్లలైన ఇంటి పన్నులకు సంబంధించిన సొమ్ము సంబంధిత పంచాయతీలోని ఉంటుందన్నారు. ఈ సొమ్ముతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. పారిశుద్యం, తాగునీటి అవసరాలకు ఈ సొమ్మును వినియోగించుకోవచ్చునన్నారు. నర్సీపట్నం డివిజన్ పరిధిలో రూ. 15 కోట్లు డిమాండ్ ఉందన్నారు. ఇప్పటివరకు రూ. 11 కోట్లు వసూలు చేసామన్నారు. మార్చి 15 లోగా శత శాతం పన్నులు వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. పన్నుల వసూళ్లలో పాయకరావుపేట, ఎస్ రాయవరం మండలాలు వెనుకబడి ఉన్నాయన్నారు. డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు, పంచాయతీ కార్యదర్శి రఘురాం పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లాలో భారీ ఎత్తున మహిళా దినోత్సవ ఏర్పాటు

### - జిల్లా కార్యాలయంలో గోడపత్రిక ను ఆవిష్కరించిన నాయకులు



**అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 27 (మనసులో మాట):** అనకాపల్లి జిల్లా, అన్ని గ్రామాలలో మహిళా దినోత్సవ వేడుకలు (స్త్రీ పంచకం) బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. శుక్రవారం చదువులవారివీధిలో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో మహిళా దినోత్సవం వేడుకలకు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఓరుగంటి నాగమణి మాట్లాడుతూ మార్చి 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో "స్త్రీ పంచకం" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రాష్ట్ర నాయకత్వంనిర్ణయించిందన్నారుఈ సందర్భంగా జిల్లాలో మహిళలకు సమాన హక్కులు, మహిళా సాధికారిక, లింగ వివక్ష, విద్య ఉపాధి, ఆరోగ్య తదితర అంశాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు వారు వివరించారు. సమాజంలో మహిళల పాత్రను మరింత బలపరచడం మరియు మహిళా శక్తిని ప్రోత్సహించడం కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమన్నారు. ఈకార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి దళమ్మ దేవి, అటల్జీ మండలం మహిళా అధ్యక్షురాలు బల్లిన లక్ష్మి, నూకాంబిక దేవస్థానం డైరెక్టర్ మంగ, మండల అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, మారిశెట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# 'జనసేన ఉద్యమి'సభ్యత్వం నమోదు చేసుకున్న జనసేన సీనియర్ నాయకుడు తోట నగేష్



**పాయకరావుపేట ఫిబ్రవరి 27 మనసులో మాట.** జనసేన సీనియర్ నాయకుడు,ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ శుక్రవారం 'జనసేన ఉద్యమి'సభ్యత్వం నమోదు చేసుకున్నారు. జనసేన ఉద్యమి సభ్యులు ఐ.ఎన్ మూర్తి ఆధ్వర్యంలో తోట నగేష్ మొట్ట మొదటి సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచాల గోపి,ఇంజరపు సూరిబాబు,గట్టెం ఏసు తదితరులు పాల్గొన్నారు.



## విబిజి రామ్ జీ నూతనచట్టం 2025 పై మార్గదర్శకాలు జారీ -ఎంపిడిఓ

**ఎస్. రాయవరం, ఫిబ్రవరి 28,(మనసులో మాట):** వికసిత్ భారత్ -రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్(గ్రామీణ)2025 నూతన చట్టంపై ప్రజలుకు అవగాహన కల్పించేందుకు గాను ఆరువారాలు పాటు ప్రజాచైతన్య కార్యక్రమాలు నిర్వహించేందుకు పంచాయితీరాజ్ కమిషనరు మార్గదర్శికాలు జారీచేసారని ఎస్. రాయవరం ఎంపిడిఓ పి. మీనాకుమారి తెలిపారు. శుక్రవారం ఎస్. రాయవరం ఎంపిడిఓ కార్యలయంలో ఆమె విలేకర్లుకు ప్రజాచైతన్య కార్యక్రమం వివరాలువెల్లడించారు. మొదటివారంకార్యక్రమంలో భాగంగా మార్చి 2 వతేదీవరుకు ఈ చట్టంపై కరపత్రాలుపంపిణీ, పత్రికలు, సోషల్ మిడియా ద్వారా ప్రజలుకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రెండవవారం మార్చి 7 వతేది వరుకు గ్రామస్థాయి ప్రతిజ్ఞ కార్యక్రమాలు, పనిపారదృకత కూడిన పూర్తి చెల్లింపుఆంశంపై ప్రతిజ్ఞ నిర్వహిస్తామన్నారు. మూడవ వారంరచ్చ బండ, గ్రామసభలలో పరస్పర చ ర్చ జరుగుతుందన్నారు. 4 వవారం పాఠశాల విద్యార్థులుకు చిత్రలేఖనం, డిబేట్ పోటీలు, 5 వవారం గత చట్టంలోని లోపాలను వివరించనున్నట్లు తెలిపారు. ఆరవ వారం వంద రోజులు పనిచేసిన కార్మికులుకు సన్మానం నిర్వహిస్తామని తెలిపారు.

## సొంత నిధులతో చేలకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన కర్రి సాయికృష్ణ

### టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ రైతుల అభినందనలు







**మునగపాక, ఫిబ్రవరి 27, మనసులో మాట..** గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, మహిళలు రాత్రివేళ చేలకు వెళ్లే సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ముందడుగు వేశారు. యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలంలోని మునగపాక మూల సంఘాల పరిధిలో సొంత నిధులతో విద్యుత్ దీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని వేగవంతంగా కొనసాగిస్తున్నారు. కొన్ని నెలల క్రిందట జరిగిన రైతు సంఘం సమావేశంలో 12 మూల సంఘాల చేల్లో లైట్లు ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని ఆయన కార్యరూపంలోకి తీసుకువచ్చారు. ఇప్పటికే ములబందగోడి, పేటకట్టు, ముసిలితల్లి మూల సంఘం, తంపరముల ప్రాంతాల్లో దీపాల ఏర్పాటు పూర్తి అయి, రైతులకు అందుబాటులోకి వచ్చాయి. తాజాగా మునగపాక అరబుపాలెం రహదారి సమీపంలోని శ్రీ వీరాంజనేయ మూల సంఘం పరిధిలోని చేల్లో కూడా విద్యుత్ దీపాల ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను సాయికృష్ణ స్వయంగా పరిశీలిస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపించారు. సాయంత్రానికల్లా అన్ని స్థంబాలపై లైట్లు అమర్చి, రైతుల సమక్షంలో స్విచ్ ఆన్చేయనున్నట్లు తెలిపారు. ఈ చర్యతో రాత్రి వేళల్లో చీకటి సమస్య తొలగిపోనుందని రైతులు, మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ సాయికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా మిగిలిన మూల సంఘాల పరిధిలో కూడా త్వరలోనే దీపాల ఏర్పాటు పూర్తి చేస్తామని సాయికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తయిన తర్వాత మునగపాక లో చీకటి సమస్య పూర్తిగా తొలగిపోతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భీసెట్టి గోవింద్, ఆడారి కన్నారావు మరియు శ్రీ వీరాంజనేయ మూల సంఘం రైతులు పాల్గొన్నారు.

## బీలా స్రవంతిని పరామర్శించిన శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్



**మునగపాక, ఫిబ్రవరి 27, మనసులో మాట..** మునగపాక గ్రామానికి చెందిన శ్రీకాళహస్తి దేవస్థానం డైరెక్టర్ బీ లా స్రవంతి భర్త సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు లక్ష్మణరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నాటి నుండి ఎంతో తీవ్ర విషాదంలో ఉన్న శ్రీకా కాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ బిలాస్రవంతిని గురువారం శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ స్వయంగా వచ్చి ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. దేవస్థానం డైరెక్టర్గా నియమించినప్పటినుండి బిలా స్రవంతి చురుకుగా పాలకమండల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంలోనూ, శ్రీకాళహస్తి దేవస్థానానికి వచ్చే భక్తులు పట్ల ఆమె ఎంతో ప్రేమాభిమానాలతో వారందరికీ దర్శనాలు కల్పిస్తూ మంచి పేరు తెచ్చుకున్న తరుణంలో ఆమె భర్త లక్ష్మణరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని, భర్త చనిపోవడంతో బీదరికంలో ఉన్న బిలా స్రవంతిని దేవస్థానం తో పాటు మా పాలకమండలి అంతా ఆమెకు అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటామని స్రవంతికి చైర్మన్ సాయి ప్రసాద్ భరోసా పలికారు. కుటుంబ సభ్యుల వివరాలను సాయిప్రసాద్ తెలుసుకొని ఇద్దరుఆడపిల్లలతో ఉన్న ఆమెను భయపడవద్దు అన్ని విధాల ఆదుకుంటామని భరోసా పలికారు. ఈ కార్యక్రమంలో పాలక మండల సభ్యులు కొప్పెర్ల నాగరాజు, పడాల మురళి పలువురు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి శ్రామికులకు మంచి రోజులు

### మునగపాక ఎంపీడీవో ఉషారాణి



**మునగపాక, ఫిబ్రవరి 27, మనసులు మాట..** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం వి బి జి రాంజీ పథకంగా ఒకటి, నాలుగు, 2026 నుండి మార్పు చేయడం జరిగిందని స్థానిక ఎంపీడీవో ఉషారాణి తెలిపారు. ఉపాధి హామీని గ్రామీణ కుటుంబానికి వంద రోజులు పని దినాల నుండి 125 రోజులకు పెంచడం జరిగిందని ఆదాయ భద్రతకు బలోపేతం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. వ్యవసాయ పనులు జరుగు తరుణంలో ఆరు నెలలపాటు విరామం ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన ద్వారా సుస్థిర ఆస్తులు నిర్మించుటలో భాగంగా సిసి రోడ్లు, సీసీ డ్రైన్లు వ్యక్తిగత ఇంకుడు గుంతలు, మరియు కంపోస్ట్ పీట్స్ నిర్మాణం చేయుటకు, హార్టికల్చర్ ద్వారా ప్లాంటేషన్ వంటి పనులు ద్వారా వ్యక్తిగత ఆదాయ వనరులు పెరిగేలా చేయడం జరిగిందని ఆమె అన్నారు. గ్రామాల్లో చెరువులు పునరుద్ధరణ, కాలువలు పూడికి తీత పనులు, కందకాలు ఏర్పాటు చేయడం వల్ల నీటి నిల్వలు పెరిగి వ్యవసాయానికి ఎంతగానో దోహదపడుతుందని ఆమె అన్నారు.

## కల్తీ నెయ్యి దోషులను ప్రజాక్షేత్రంలో నిలబెట్టాలి

### - గాజువాక తెలుగు మహిళ



**గాజువాక (మనసులోమాట )ఫిబ్రవరి 27..** పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో కల్తీ చేసిన మూర్ఖులకు తగిన శిక్ష పడాల్సిందేనని గాజువాక తెలుగు మహిళ అధ్యక్షురాలు కనక భవానీ అన్నారు.పాత గాజువాక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.వైకాపా ప్రభుత్వ హయాంలో ఇంతటి ఘోరం జరగడం చూస్తుంటే ఇందులో ఆ పార్టీకి చెందిన పెద్ద తలకాయల హస్తం ఉందని స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. ప్రసాదాన్ని కల్తీ చేసిన వారందరినీ ప్రజా క్షేత్రంలో నిలబెట్టాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లాక్కోజు దేవి,అధికార ప్రతినిధి నమ్మి పుష్పలత, ఉపాధ్యక్షురాలు గంతకోరు సత్యవతి,గుర్రాల రుక్మిణి,నాగోతు భార్గవి, సుంకర స్వాతి,సంతోషి కుమారి యాదవ్, సంజీవి, గుర్రం సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ బృందం



**అచ్చుతాపురం ఫిబ్రవరి 27 మనసులో మాట..** హరిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల తిమ్మరాజుపేట ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ నిర్వహించారు. జిల్లా టాస్క్ ఫోర్స్ ప్రధాన అధికారిని డాక్టర్ జె. ప్రశాంతి ఆధ్వర్యంలో జిల్లా గణాంక అధికారి రామచంద్రరావు, డిపిఓ జగదీష్, జనార్ధన్ తో కూడిన బృందం రికార్డులను, రిపోర్టులను, ఆన్లైన్ సేవలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామాల్లో వ్యాధులపై ప్రజలు అవగాహన కల్పించాలని, అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి మందులు అందించాలని, గర్భిణీలు బాలింతలకు అందించిన సేవలు పరిశీలించారు హెచ్.పి.వి వ్యాక్సిన్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఫ్రైడే ఫ్రైడే జరుగుతున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ శరగడం భాగ్యలక్ష్మి శివబాపు నాయుడు ,హెల్త్ సూపర్వైజర్ సునీత, ఉమామహేష్ వైద్య సిబ్బంది జోష్న ,ఆదిలక్ష్మి, శ్రీలక్ష్మి, దివ్య సుందరి, శశికళ, నాగలక్ష్మి, గుణలక్ష్మి, దేవకి, జ్యోతి నాగజ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంగనవాడి టీచర్లు హెల్పర్లు సంస్థలు పరిష్కారం చేయాలంటూ


## చలో విజయవాడ జయప్రదం చేయండి



**అచ్యుతాపురం ఫిబ్రవరి 27 మనసులో మాట..** అంగనవాడి టీచర్లకు,కనీస వేతనం 26000, ఆయాలకు, 20000 పెంచాలని, పెండింగ్ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్స్ చేసి మెయిన్ సెంటర్ గా మార్చాలని, చట్టబద్ధమైన గ్రాట్యూటీ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ చలో విజయవాడ జయప్రదం చేయండి


ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కుంద్రపు సోమునాయుడు అంగనవాడి మండల కార్యదర్శి కె. నారాయణమ్మ మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు విస్మరించి అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోగా యాప్ల భారంతో పని ఒత్తిడిని పెంచుతున్నాయని 24 గంటలు యాప్స్ తోనే సరిపోతుంటే ఎప్పుడు పిల్లలకి చదువు చెప్పాలని ప్రశ్నించారు ధరల విపరీతంగా పెరుగుతున్నప్పటికీ అంగన్వాడీల జీతాలు మాత్రం పెంచడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు అచ్చుతాపురం వరలక్ష్మి, పద్మ, జయ, సత్యవతి, నారాయణమ్మ, అంబిక, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడి లైట్లతో శంకు చక్ర నామాలు



బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 27(మనసులో మాట); శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కొలువైవున్న వడ్డాది గిరిజాంబగిరిలో ఎల్ఈడి లైట్ల శంకు చక్ర నామాలను ఆవిష్కరించారు. దాతల సహకారంతో సుమారు రూ.10 లక్షలు అంచనా వ్యయంతో దీనిని నిర్మించారు.ఇవి శాశ్వతంగా వెలగనున్నాయి.శుక్రవారం సాయంత్రం పలుకూరి సురేష్,భైరవ కృష్ణ, బేతి వెంకటరమణ, ఉప్పల రమేష్ ప్రారంభించారు. నిర్మాణానికి కృషిచేసిన బేతి వెంకటరమణ, సయ్యపురెడ్డి నాగేశ్, ఆది రమేష్, దాసరి అప్పారావు, తలారి శంకర్, నారం సాయి, బొబ్బరి రాజు,సయ్యపరెడ్డి విగ్నేశ్,ఆరిపాక కామేశ్వరరావులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. కాగా ఎల్ఈడి లైట్లు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పలువురు సెల్ఫీలు తీసుకుంటున్నారు.

## పట్టణ సుందరీకరణకు ఎల్ఈడి రోప్ లైట్స్...



**అనకాపల్లి టౌన్ , ఫిబ్రవరి28 మనసులో మాట..** పట్టణ సుందరీకరణ భాగంగా నేషనల్ హైవే బైపాస్ రింగ్ జంక్షన్ వద్ద నుంచి శారద నది వంతెన వరకు నేషనల్ హైవే పూడిమడక జంక్షన్ వద్ద నుంచి గుండాల జంక్షన్ వరకు సుమారు 265 రోడ్ సెంటర్ వీధి లైట్స్ కు మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు జీవీఎంసీ వారు ఎల్ఈడి రోప్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కీ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషన్ చక్రవర్తి , పట్టణ ట్రాఫిక్ సిఐ, జీవీఎంసీ అధికారులు, వార్డ్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ కాలనీలో 8,80,000 తో సీసీ రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ

### - భూమి పూజ నిర్వహిస్తున్న కూటమి నేతలు

**మునగపాక, ఫిబ్రవరి 27, మనసులో మాట..** మునగపాక గ్రామంలో ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆశీస్సులతో ఎన్నాఇజిఎస్ వర్క్ ఎన్టీఆర్ కాలనీ లో ఎనిమిది లక్షల 80 వేల రూపాయలతో సిసి రోడ్డు గ్రాంట్ ఎమ్మెల్యే సుందర్ విజయ్ కుమార్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం గురువారం ముహూర్తం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనసేన టెక్కలి పరశురాం, దాడి ముసలి నాయుడు , కాంద్రేకుల సంధ్య , ఏవి సత్యనారాయణ, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు, గ్రామ శాఖ అధ్యక్షుడు సూరిశెట్టి అప్పలనాయుడు, ఆడారి గణేష్ ,ఆడారి శ్రీకాంత్, వేగి కాశి, పెంటకోట రవీంద్ర, వీర మహిళ సరస్వతి, ఎలక రవి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ బృందం



**మునగపాక , ఫిబ్రవరి 27, మనసులో మాట..** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల తిమ్మరాజుపేట ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ నిర్వహించారు. జిల్లా టాస్క్ ఫోర్స్ ప్రధాన అధికారిని డాక్టర్ జె. ప్రశాంతి ఆధ్వర్యంలో జిల్లా గణాంక అధికారి రామచంద్రరావు, డిపిఓ జగదీష్, జనార్ధన్ తో కూడిన బృందం రికార్డులను, రిపోర్టులను, ఆన్లైన్ సేవలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామాల్లో వ్యాధులపై ప్రజలు అవగాహన కల్పించాలని, అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి మందులు అందించాలని, గర్భిణీలు బాలింతలకు అందించిన సేవలు పరిశీలించారు హెచ్.పి.వి వ్యాక్సిన్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఫ్రైడే ఫ్రైడే జరుగుతున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ శరగడం భాగ్యలక్ష్మి, శివబాపు నాయుడు ,హెల్త్ సూపర్వైజర్ సునీత, ఉమామహేష్ వైద్య సిబ్బంది జోష్న ,ఆదిలక్ష్మి, శ్రీలక్ష్మి, దివ్య సుందరి, శశికళ, నాగలక్ష్మి, గుణలక్ష్మి, దేవకి, జ్యోతి నాగజ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునగపాక శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి రెండు లక్షల విరాళం



**మునగపాక, ఫిబ్రవరి 27, మనసులో మాట..** మండల కేంద్రం మునగపాక బైపాస్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మాణం అవుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మునగపాక వాస్తవ్యులు స్వర్గీయ పెంటకోట సత్యనారాయణ ఎస్పీ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు.2,00,000/-రూపాయలు విరాళాన్ని అందజేశారు. వారికి వారి కుటుంబానికి శ్రీ శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా కలగాలని కోరుకుంటూ నిర్వాహకులు ఆకాంక్షించారు.

## ఆకట్టుకున్న విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన



**మునగపాక, ఫిబ్రవరి 27, మనసులో మాట..** చిన్నారుల్లో మేధాశక్తిని వెలికితీసే అద్భుతమైన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనకు తోటాడలోని మదర్ బ్లిస్ మోరల్ హైస్కూల్ వేదికయ్యింది.జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఇందులో బ్లేడ్ పునరుత్పాదక శక్తి, రోబోటిక్స్ మరియు పర్యావరణ శాస్త్రంపై వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు.ప్రదర్శనను విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తిలకించారు.పిల్లల్లో శాస్త్రీయ ఉత్సుకతను ప్రోత్సహించే లక్ష్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో డిజాస్టర్ అలర్ట్, అంబులెన్స్ అలర్ట్,సౌర శక్తి వినియోగం,సాటిలైట్, కార్బన్ ప్యూరిఫికేషన్, హైడ్రో ఎలక్ట్రిసిటీ, చంద్రయాన్ 3, హైడ్రాలిక్ ట్రైన్, జీవశాస్త్ర నమూనాలు,పర్యావరణ పరిరక్షణ నమూనాలు, మరియు పనిచేసే నీటి శుద్ధి యంత్రాలు వంటి సృజనాత్మక నమూనాలు ప్రదర్శించి అబ్బురపరిచారు.చదువుతో పాటు అనేక అంశాలపై విద్యార్థుల్లో చైతన్యశీ తెచ్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అనిత తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# గత ప్రభుత్వ హయాంలో పక్కదారి పట్టిన 63 కోట్లు కక్కిస్తాం

## - డిసిసిబి ఛైర్మన్ కోనతాతరావు



**రావికమతం ఫిబ్రవరి 27 (మనసులో మాట)..** గత ప్రభుత్వ హయాంలో బినామీ పేర్లతో ప్రాథమిక సహకార సంఘాల ద్వారా రుణాలు పక్క దారి పట్టించిన 63 కోట్లు కక్కిస్తామని డిసిసిబి ఛైర్మన్ కోన తాతారావు తెలిపారు. మండల కేంద్రం సహకార కేంద్ర బ్యాంకు, మేడివాడ రావికమతం చినపాచిల ప్రాథమిక సహకార సంఘాల పనితీరును శనివారం ఆయన సమీక్షించారు సందర్భంగా ఆయా గ్రామాల రైతులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం సహకార సంఘాల ద్వారా అందుతున్న సేవలు పై రైతులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఖరీఫ్ లో సహకార సంఘాల ద్వారా యూరియా ఎక్కువగా సరఫరా చేయాలని గొంప ఎంపిటిసి గెంజి సూర్యనారాయణ , రావికమతం సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, రావికమతం పిఏసిఎస్ చైర్మన్ ఉప్పునూరు నాగేశ్వరరావు , మేడివాడ పిఏసిఎస్ చైర్మన్ గూటాల చిన్న తదితరులు కోరారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి యూరియా అనకాపల్లి అల్లూరి జిల్లాలకు ఎక్కువ కేటాయింపు లకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సహకార సంఘాలు పటిష్టంగా ఉంటే నే రైతులకు సులువుగా వ్యవసాయ రుణాలు అందుతాయన్నారు. దీనికోసం సహకార సంఘాలలో అవకతవకలు నిరోధించేందుకు జిల్లాలో 98 ప్రాథమిక సహకార సంఘాలను కంప్యూటరీకరణ పూర్తి చేసామన్నారు గత ప్రభుత్వ హయాములతో బినామీ పేర్లతో ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 63 కోట్లు రుణాలు ఉంది నేటికీ తిరిగి చెల్లించలేదని వెల్లడించారు. ఇప్పటికే బినామీ పేర్లతో రుణాల పొందిన వారిని గుర్తించమని చెప్పారు చట్ట ప్రకారం వీరీ నుంచి పక్కదారి పట్టిన రుణాలు వసూలు చేస్తామని తెలిపారు. వరి చెరుకు కు ప్రస్తుతం ఎకరానికి ఇస్తున్న రుణం మొత్తం పెంచాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళమన్నారు. చోడవరం మాడుగుల నియోజవర్గాలలో నిరుద్యోగుల ఉపాధి కోసం వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ మంజూరు చేయించుకుంటే రుణాలు ఇస్తామన్నారు. ఎం ఎస్ ఎం ఈ ద్వారా చిరు వ్యాపారాలు, డైరీ, పౌల్ట్రీ లకు ఎం ఎస్ ఎం ఇ నుంచి ప్రతిపాదనలు తెచ్చుకుంటే రుణాలు ఇవ్వడానికి డిసిసిబి లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 46 ప్రాథమిక సహకార సంఘాలకు సొంత భవనాలకు నిధులు మంజూరు చేయాలని నిర్ణయించమని తెలిపారు డ్వాక్రా గ్రూపులకు వాణిజ్య బ్యాంకులకు దీటుగా 20 లక్షల రూపాయల వరకు రుణాలు ఇవ్వాలని డిసిసిబి లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో 33 బ్రాంచీలు పనిచేస్తున్నాయని మరొక మూడు బ్రాంచ్ లు కొత్తగా ప్రారంభించేందుకు రిజర్వ్ బ్యాంకును అనుమతి కోరుతూ ప్రతిపాదనలు పంపిమని వివరించారు.

# మార్చి 1 న చింతలపూడి లో వనవాసి కళ్యాణ యోజన

## - పౌర్ణమి సేవా సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.కె.వి.ఎ నారాయణరావు



**అనకాపల్లి, ఫిబ్రవరి 27 (మనసులో మాట):** గిరిజనులకు తోచినంత సహాయం వనవాసి కళ్యాణ యోజన పేరిట అందివ్వాలని సంకల్పించినట్టు పౌర్ణమి సేవా సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.కె.వి.ఎ నారాయణరావు అన్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు లోని కళ్యాణి నర్సింగ్ హోమ్ మీటింగ్ హాల్ లో శు క్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో డాక్టర్ నారాయణరావు మాట్లాడారు మార్చి 1 న దేవరాపల్లి మండలం చింతలపూడి లో గిరిజనులకు అవసరమైన వస్తువులు అందజేయనున్నట్టు తెలియజేశారు. భారత వికాస్ పరిషత్ రీజినల్ కార్యదర్శి పిల్లా గోపాలరావు మాట్లాడుతూ చింతలపూడి లో గిరిజనులకు లక్ష రూపాయలు విలువైన స్టీల్ పాత్రలు, ఉలెన్ రగ్గులు అందించడం జరుగుతుందన్నారు. చింతలపూడి గ్రామం తోపాటు చుట్టుపక్కల ఉన్న కొత్తూరు, వంతువానిపాలెం, కోరడ, బల్లిపురం, కొక్కులబంద, నేరలపూడి, బోదిగరువు, సమ్మెద తదితర గ్రామాలకు చెందిన 60 గిరిజన కుటుంబాలకు సహాయం చేయలన్న సంకల్పం తో వనవాసి కళ్యాణ యోజన ప్రాజెక్ట్ ద్రారా అవసరమైన వస్తువులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నిర్మల ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్పర్సన్ పిల్లా నిర్మల మాట్లాడుతూ అనకాపల్లి భారత వికాస్ పరిషత్ స్వచ్ఛంద సేవ సంస్థ, నిర్మల ఛారిటబుల్ ట్రస్ట్, పౌర్ణమి సేవ సంస్థ ల సంయుక్త అధ్వర్యంలో వనవాసి కళ్యాణ యోజన పేరిట గిరిజనులకు తోచినంత సహయం చేయడం జరుగుతుంద న్నారు. ఈ సేవ కార్యక్రమానికి అనకాపల్లి భారత వికాస్ పరిషత్ అధ్యక్షులు ఎన్.ఎ.బి.వర్మ, కార్యదర్శి దాడి శివరాం, కోశాధికారి నారాయణ, ప్రోగ్రాం కన్వీనర్ ఆళ్ళ ఓంరాం, త్రినాథ్, పౌర్ణమి సేవ సంస్థ నుంచి పెతకంశెట్టి ఆదికోటి, ముఖ్య ప్రోత్సాహకులు వి. ఈశ్వరరావు, సురేష్ కుమార్ జైన్, శారదమ్మ తదితరులు ఉన్నరని తెలియజేశారు. ఈ సమావేశం లో పౌర్ణమి సేవ సంస్థ ప్రతినిధులు పెతకంశెట్టి ఆదికోటి, శివ మళ్ళ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపమాక వెంకన్నకు పట్టు వస్త్రాలు సమర్పించిన హోంమంత్రి అనిత

## - బారులుతీరిన భక్తులు - ఆకట్టుకున్న సంస్కృతిక ప్రధర్శనలు





**ఎస్. రాయవరం, ఫిబ్రవరి 27 (మనసులో మాట ):** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలోని శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శుక్రవారం ఉదయం ఆలయ అర్చకులుతో పాటు టిటిడి అధికారులుహోంమంత్రి అనిత కుస్వాగతం పలికారు. పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కళ్యాణ్ ఉత్సవాల్లో భాగంగా స్థానిక అధికారులు చేపట్టిన ఏర్పాట్లు ను మంత్రిస్వయంగా పరిశీలించారు.భక్తులతో మమేకమై సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.కుటుంబ సమేతంగా ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా శుక్రవారం తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకు నేందుకు వేలాది మంది భక్తులు క్యూ లైన్ లో బారులు తీరారు. కళ్యాణోత్సవం సందర్భంగా స్వామివారిని వివిధ ఆభరణాలతో విశేషంగా అర్చకులు అలంకరించారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల కోసం ఉచిత అన్న సమారాధనతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ, ఫలహారం, మంచినీరు భక్తులుకు ఉచితంగా పంపిణీ చేశారు. భక్తుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం నుండి రప్పించిన లడ్డు ప్రసాదాన్ని భక్తులకు టిటిడి అధికారులు విక్రయించారు. కల్యాణోత్సవంలో భాగంగా వివిధ గ్రామాలు నుండి వచ్చినబృందాలతో కోలాటం ప్రధర్శించగా,నృత్య ప్రదర్శనలు, భజనలు ఏర్పాటు చేశారు.శు క్రవారం అర్ధరాత్రి తరువాత నిర్వహించే స్వామివారి కల్యాణోత్సవం తిలకించేందుకు ఉదయం నుండి ఆలయ ప్రాంగణంలో భక్తులు వేచి ఉన్నారు. సుమారు 300 మంది పోలీసులతో ఆలయం వద్ద నక్కపల్లి ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేసారు.



# కోమాళ్ళపూడిలో ద్వాదశ జ్యోతిర్లింగాల విగ్రహ ప్రతిష్ఠ



**బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 27(మనసులో మాట);** మండలంలోని కోమల్లపూడిలో కాశీ విశ్వేశ్వర స్వామి సహిత ద్వాదశ జ్యోతిర్లింగాల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కోనేరులో నిర్మించిన శివపార్వతుల విగ్రహాలను, ద్వాదశ జ్యోతిర్లింగాలను, సింహాద్వారం ఆవిష్కరించారు. ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. ఆలయ ప్రాంగణం భక్తులు శివనామస్మరణతో ఆధ్యాత్మిక వెల్లివిరిసింది. ఈ కార్యక్రమాలలో చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త గేదెల సత్యనారాయణ, విగ్రహ దాతలు బుదిరెడ్డి దేముడు బాబు దంపతులు, పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. భక్తులకు అన్నసమారాదన చేశారు. కోలాటం, తప్పెట గుళ్ల పోటీలు, ఎడ్ల పరుగుపందెం పోటీలు నిర్వహించి విజేతలకు నగదు పురష్కారం అందజేశారు. పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# ఘనంగా వడ్డాది వెంకన్న కళ్యాణోత్సవాలు ప్రారంభం



**బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 27(మనసులో మాట);** మండలంలోని ప్రసిద్ధి చెందిని వడ్డాది వెంకటేశ్వరస్వామి 153వ వార్షిక కళ్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొండా కన్నబాబు అన్న కుమారుడు దొండా శ్రీరామ్ గురువారం రాత్రి అంకురార్పణ, ధ్వజారోహణ చేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు.ఆనవాయితీ ప్రకారం స్వామివారికి దొంగ పెళ్లి నిర్వహించారు. పుట్టమన్ను తవ్వి ప్రమిదలలో వేసి వివిధ రకాల పంటలు విత్తనాలు జల్లారు. ఉత్సవాల ముగింపు నాటికి ఏవిత్తనాలు మొలకెత్తుతాయో ఆరకం పంటలనే ఈప్రాంత రైతులు సాగు చేస్తారు. ఇది ఇక్కడి భక్తుల నమ్మకం.శుక్రవారం ఏకాదశి కావడంతో తెల్లవారుజాము నుండే స్వామి దర్శనానికి భక్తులు బారులుతీరారు. దూర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. క్యూలైన్లన్నీ కిక్కిరిసాయి. గోవింద నామస్మరణతో గిరిజాంబగిరి మారుమ్రోగింది. గ్రామములో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు కొండ క్రిందనే వాహనాలను నియంత్రించారు.దీంతో వృద్ధులు, చిన్నారులు కొండ ఎక్కేందుకు ఇబ్బంది పడ్డారు.పలువురు భక్తులకు ప్రసాద వితరణ, త్రాగునీరు అందించారు.స్థానిక వెంకటేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.ఎస్ఐ ఏ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# దెబ్బ పాలంలో వాటర్ బాటిల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ప్రారంభించిన పప్పల

**అచ్యుతాపురం ఫిబ్రవరి 27 మనసులో మాట..** అచ్చుతాపురం మండలం దిబ్బపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన లాలం మధు కుటుంబ సభ్యుల వాటర్ వాటర్ బాటిల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంను మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు , రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు , రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ ,మండల అధ్యక్షులు పీలా తులసీరామ్ ,సీనియర్ నాయకులు కూనిశెట్టి రమణ,లాలం రాము, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు,గ్రామ శాఖ అధ్యక్షులు లాలం రాజు,క్లస్టర్ ఇంచార్జ్ యాంద్ర అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



### విబిజి రామ్ జి నూతన చట్టం పై

# అవగాహన కల్పించాలి

## - ఎంపీడీవో సువర్ణరాజు



**దేవరాపల్లి, ఫిబ్రవరి 27, (మనసులో మాట) :** ఉపాధి హామీ పథకం పేరు మార్పుతో వచ్చిన నూతన చట్టాలపై గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది అవగాహన కల్పించాలని శుక్రవారం ఎంపీడీవో ఎం.వి. సువర్ణరాజు ప్రకటనలో పేర్కొన్నారు. విబిజి రామ్ చట్టంలోని 125 రోజుల పనికి చట్టబద్దమైన హామీ, ఆలస్య చెల్లింపుల నిబంధనలు, నిరుద్యోగ భృతి, పంచాయితీ రాజ్ సంస్థల పాత్ర మొదలుగు అంశాలపై ఒక పాంప్లెట్ ముద్రించి ప్రజలకు పంపిణీ చేసి, ఈ చట్టంపై ప్రజలకు పూర్తిస్థాయిలో నాలుగు వారాలపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ఈ చట్టం పై అవగాహన పెంచాలన్నారు.

# కమనీయం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**దేవరాపల్లి, ఫిబ్రవరి 27, (మనసులో మాట) :** మారేపల్లిలో పాండవుల కొండపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి కళ్యాణం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల నుంచి వచ్చిన గ్రామాల భక్తులతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామిని పలువురు ప్రముఖులు దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు.





# 10 లక్షలతో ఉపాధి పనులు

**చీడికాడ, ఫిబ్రవరి 27: (మనసులో మాట)..** మండలంలో బైలపూడి గ్రామంలో 10 లక్షలతో ఉపాధి పనులు జరుగుతున్నాయి ఈ పనులు రామయ్య చెరువులో ప్రారంభం అయ్యాయి ఈ పనులు రెండు వారాల నుండి జరుగుతున్నాయని వి ఆర్ పి సత్యనారాయణ తెలిపారు ఈ పనులు పూర్తయితే వర్షాకాలంలో చెరువుల నుండి రైతులకు సాగునీరు సక్రమంగా అందుతుందని విఆర్పి సత్యనారాయణ తెలిపారు

### బ్లూ జెట్ పరిశ్రమకు శంకుస్థాపనకు విచ్చేయుచున్న నారా లోకేష్

### తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

## - సీనియర్ నాయకులు పప్పల



**అచ్యుతాపురం ఫిబ్రవరి 27 మనసులో మాట..** యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ లో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు ఆర్జీలను స్వీకరించారు. అనంతరం పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ రేపు ఎలమంచిలి నియోజకవర్గంలో రాంబిల్లి మండలంలో బ్లూజెట్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయుచున్నారని, నారా లోకేష్ పర్యటనను తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసి నాయుడు,జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గెంజి శ్రీనివాసరావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లి బాబురావు,మజ్జి రామకృష్ణ,కరణం రవి కుమార్,గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి



**చీడికాడ, ఫిబ్రవరి 27, (మనసులో మాట)..** గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మండల టిడిపి అధ్యక్షులు పోతల చిన్నంనాయుడు అన్నారు మండలంలో వీరభద్ర పేట గ్రామంలో 25 లక్షలు లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు డ్రైనేజీ పనులను చిన్నంనాయుడు శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి కృషి వల్లన గ్రామాల్లో సిసి రోడ్డులు డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి అన్నారు మొదటి విడతలో చాలా గ్రామాలకు నిదులు ఇవ్వడం జరిగింది అన్నారు రెండవ విడతలో వీరభద్రంపేట గ్రామానికి 15 లక్షలు నిధులు ఎమ్మెల్యే మంజూరు చేయడం జరిగింది అన్నారు ఈ నిధులతో గ్రామంలో సీసీ రోడ్లు డ్రైనేజీ బాగుపడతాయన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంటాకు నరసింహమూర్తి మాజీ సర్పంచులు పోతల రమణ సబ్బవరపు అరుణ కుమారి టిడిపి నాయకులు వంటాకు కుమారు నాయుడు సబ్బవరపు గంగునాయుడు పల్లె రాజుబాబుబిజెపి నాయకులుచిరువూరి శివాజిరాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

### అనకాపల్లి జిల్లా విద్యా రంగంలో

# చారిత్రాత్మక ఘట్టం

- అనకాపల్లికి కేంద్రీయ విద్యాలయం మంజూరు
- స్థానిక యువతకు ఉపాధి కల్పన లక్ష్యం
- జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కేంద్రీయ విద్యాలయల స్థాపనకు కృషి
- అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 27 (మనసులో మాట): జిల్లా విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్టు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ తెలిపారు. శుక్రవారం ఎంపీ సీఎం రమేష్ క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేశారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి కేంద్ర స్థాయి ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా కేంద్రియ విద్యాలయం మంజూరు కావడం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని ఆ ప్రకటనలో తెలిపారు. 2026 - 2027 విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానుండగా ప్రారంభ దశలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు బోధన ఉంటుందన్నారు. జాతీయ స్థాయి సీబీఎస్ఈ విధానంలో నాణ్యమైన విద్య అందించాలన్న ఎంపీ సి.ఎం రమేష్ పట్టుదలతో కేంద్ర ప్రభుత్వంతో చేసిన సమన్వయం ఫలితంగా ఈ విద్యాసంస్థ అనకాపల్లికి లభించిడంతో కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆధునిక సదుపాయాలతో శాశ్వత క్యాంపస్ నిర్మాణం చేపట్టబడనుందని భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అనకాపల్లిలో కొత్త కేంద్రీయ విద్యాలయం ప్రారంభానికి అధికారిక అనుమతి వచ్చిందన్నారు. జిల్లా యువతకు స్థిరమైన ఉపాధి కల్పించడం ప్రధాన సంకల్పమని కొత్త పరిశ్రమలు, కేంద్ర సంస్థలు మంజూరులు, పెట్టుబడుల ఆహ్వానంఅన్నీ స్థానిక యువత భవిష్యత్తుకు బలమైన భరోసా ఉంటుందన్నారు.ఉపాధితో పాటు విద్య మరియు వైద్య రంగాలపై కూడా సమాన ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నమని సీఎం రమేష్ తెలిపారు.ఇప్పటికే ఆరోగ్య రంగంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయనీ, అదేవిధంగా ఇప్పుడు కేంద్రియ విద్యాలయం మంజూరుతో విద్యా రంగంలోనూ స్పష్టమైన మార్పు కనిపిస్తుందన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక కేంద్రీయ విద్యాలయం స్థాపన కొరకు కృషి చేస్తామని తెలిపారు.ప్రజలకు మెరుగైన విద్యా,వైద్య సదుపాయాలు అందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అనకాపల్లి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతాం అని ఉపాధి,విద్య,వైద్యం ఈ మూడు రంగాల్లో అనకాపల్లిని రాష్ట్రంలోనే కాక దేశంలోనూ ఆదర్శంగా నిలబెట్టడం మా లక్ష్యం అని తెలిపారు.అనకాపల్లి జిల్లా అభివృద్ధి నూతన దశలోకి ప్రవేశించిందని,ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అభివృద్ధి, ఉపాధి,విద్య రంగాల్లో జిల్లా దేశానికి మార్గదర్శకంగా ఎదుగుతోందని వెల్లడించారు.




మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు

శనివారం 28 ఫిబ్రవరి 2026




# గోదావరి పుష్కరాల దృష్ట్యా..

**- రైల్వే మౌలిక సదుపాయాలపై విస్తృత సమీక్ష - గత అనుభవాలు, 2027 అంచనాలపై సమగ్ర చర్చ**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 27:** గోదావరి పుష్కరాలు నేపథ్యంలో యాత్రికుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తరపున ఏర్పాటు చేస్తున్న మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు తదితర అంశాలపై శుక్రవారం రాజమహేంద్రవరం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్, రైల్వే అధికారులు ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమీక్షలో సాధారణ భక్తుల సౌకర్యాలు, పుష్కర్ నగర ఏర్పాట్లు, టికెట్ల జారీ విధానం, యాత్రికుల రాకపోకల నిర్వహణ, విభాగాల వారీ సమన్వయం వంటి కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. 2003, 2015 సంవత్సరాలలో నిర్వహించిన పుష్కరాల సందర్భంగా నమోదైన భక్తుల సంఖ్య, వివిధ మార్గాల ద్వారా రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ పరిధిలో నడిపిన రైళ్ల వివరాలను పరిశీలించారు. 2027లో అంచనా వేయబడుతున్న యాత్రికుల ప్రతి రోజు సగటున రైళ్ల ద్వారా 5.5 లక్షల అంచనా సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అదనపు రైళ్ల ప్రతిపాదనలు, అవసరమైన ఏర్పాట్లపై ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

యాత్రికుల సౌకర్యార్థం సీసీ కెమెరాల ఏర్పాటు, నిఘా వ్యవస్థ బలోపేతం, సాధారణ టికెట్ల జారీ కోసం అదనపు బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు, అదనపు సిబ్బంది నియామకం, తాగునీరు, విశ్రాంతి శాలలు, పారిశుద్ధ్య సదుపాయాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై సెక్టార్ వారీగా అధికారులు వివరాలు సమర్పించారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో కూడిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఆయా స్టేషన్లలో అంచనా ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను ముందస్తుగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ప్లాట్‌ఫారమ్‌ల వినియోగం, అదనపు టికెట్ కౌంటర్లు, సీసీ కెమెరాల ఏర్పాటు, భద్రతా సిబ్బంది మోహరింపు, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, ప్రయాణికుల మార్గదర్శక సూచికలు వంటి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

బెజవాడ జోన్ రైల్వే సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ షణ్ముఖ వడివేల్ ఎస్ మాట్లాడుతూ గత పుష్కరాల గణాంకాలను వివరిస్తూ 2003లో 13 రోజుల వ్యవధిలో మొత్తం 20.29 లక్షల మంది, 2015లో 15 రోజులలో 39.31 లక్షల మంది ప్రయాణికులను రైల్వే శాఖ నిర్వహించినట్లు తెలిపారు. 2027 పుష్కరాల సందర్భంగా 12 రోజుల వ్యవధిలో సుమారు 64.00 లక్షల మంది ప్రయాణికుల రాకపోకలు ఉండవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రాజమండ్రి, గోదావరి స్టేషను, కొవ్వూరు, నిడదవోలు రైల్వే స్టేషన్ల వద్ద రద్దీ అధికంగా ఉండే అవకాశముందని వివరించారు. అదనపు ప్రత్యేక రైళ్లు నడపటం, ప్లాట్‌ఫారమ్‌ల విస్తరణ, ప్రయాణికుల మార్గదర్శక సూచికల ఏర్పాటు, రైల్వే స్టేషన్లలో భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవల సమన్వయం వంటి అంశాలపై కార్యాచరణ ప్రణాళికను వివరించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డీ నరసింహ కిషోర్ భద్రతా వ్యవస్థీకరణపై సమగ్ర వివరాలపై సమగ్రంగా చర్చ నిర్వహించారు. రైల్వే స్టేషన్లు, పుష్కర్ ఘాట్‌లు, ముఖ్య కూడళ్ల వద్ద అదనపు పోలీసు బలగాల మోహరింపు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, ప్రత్యేక నియంత్రణ గదుల ఏర్పాటు, టికెట్ కౌంటర్ల వద్ద రద్దీ నియంత్రణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డీ నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఎక్స్ మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఇంచార్జి ఆర్డీవోలు కే భాస్కర్ రెడ్డి, ఎంఆర్ఆర్ ప్రేమ్ కుమార్, బెజవాడ జోన్ రైల్వే సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ షణ్ముఖ వడివేల్ ఎస్., సహాయ సెక్యూరిటీ కమిషనర్ పీ శివ ప్రసాద్, పరిపాలన అధికారి అజ్నాజ్ కుమార్ సిన్హా, రైల్వే ఇన్స్పెక్టర్లు బీ రాజు, వైవీ రమణ, ఎల్ విశ్వనాథ్, అర్బన్ తహసీల్దార్ పీహెచ్.జీఆర్ పాపారావు, రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నన్నయలో సైన్స్ డే వర్క్ షాప్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 27:** నేడు ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా "శాస్త్రజగతి - వికసిత భారత మహిళా ఉత్ప్రేరక జాగృతి" అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. శుక్రవారం యూనివర్సిటీలో దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలు తెలియజేశారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ లో వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పద్మశ్రీ అవార్డు గ్రహీత, నేషనల్ ఇన్స్టిట్యూట్ వేదిక్ సైన్సెస్ డైరెక్టర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అనుబంధ ప్రొఫెసర్, డిఫెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ టెక్నాలజీ పూర్వ ఉపకులపతి డాక్టర్ ప్రహ్లాద రామారావు హాజరై ఉపన్యసిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ పీ విజయనిర్మల, డాక్టర్ టీ హైమావతి, ఎస్ రాజ్యలక్ష్మి, సుష్మ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

**నేడు నన్నయలో యూనియన్ బడ్జెట్ పై చర్చ..**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ లోని ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో యూనియన్ బడ్జెట్-ప్యానెల్ చర్చ 2026 - 27 ను నిర్వహిస్తున్నారని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. శుక్రవారం దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలు తెలియజేశారు. యూనివర్సిటీలోని ఇంగ్లీషు ల్యాబ్ లో యూనియన్ బడ్జెట్ పై చర్చ నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి చార్టెడ్ అకౌంటెంట్ వీవీఎస్ నారాయణ హాజరవుతారని చెప్పారు. ఆర్థిక శాస్త్ర విభాగం విద్యార్థులంతా ఈ చర్చలో కీలకంగా వ్యవహరించి విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, ప్రిన్సిపాల్ ఆచార్య డీ జ్యోతిర్మయి, విభాగాధ్యాపకులు పాల్గొన్నారు.



**ట్రాఫిక్‌నకు అంతరాయం లేకుండా**

# జంక్షన్ అభివృద్ధి

**- జక్కంపూడి రామ్మోహన్ రావు విగ్రహం చుట్టూ సుందరీకరణ**
**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**
**- రూ. 3.5 లక్షల పనులు పరిశీలన**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 27:** స్థానిక కంబాల చెరువు వద్ద మాజీ మంత్రి దివంగత జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహం వద్ద ట్రాఫిక్‌నకు ఎలాంటి అంతరాయం లేకుండా సదరు జంక్షన్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. సదరు జంక్షన్ వద్ద రూ.3.5 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహం చుట్టూ సుందరీకరణ పనులను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జంక్షన్‌ను ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చేయాల్సిన ఈ పనులను వ్యక్తిగత కారణాలో లేక ఇతర కారణాల చేతనో గత పాలకులు పనులు పూర్తి చేయకుండా అర్థాంతరంగా నిలిపివేశారని విమర్శించారు. నగరంలోని సురుచి సెంటర్, సిమెంటరీ పేట వంటి ఇతర బాటిల్‌నెక్ జంక్షన్‌లను కూడా ప్రణాళిక బద్దంగా అభివృద్ధి చేస్తామన్నారు.

**గతంలో అర్థాంతరంగా మిగిలిన ప్రాజెక్టు.. ఇప్పుడు పూర్తి..**

ఈ జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహం ఉన్న జంక్షన్ ఒక వైపుగా ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహం ఉన్న ఈ జంక్షన్ వద్ద వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ప్రారంభించి అర్థాంతరంగా నిలిపివేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి చేసిన జక్కంపూడి రామ్మోహన్ రావు నగరానికి... నగర ప్రజలకు సుపరిచితులన్నారు. అందుకే ఆయన గౌరవార్థం విగ్రహాన్ని స్థాపించినప్పుడు ఎవరూ వ్యతిరేకించలేదని గుర్తు చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే ఏసీవై రెడ్డి విగ్రహావిష్కరణలో కూడా అందరూ పాల్గొన్నారని అన్నారు. ఇది నగరంలో మంచి సాంప్రదాయంగా మారిందన్నారు.

**ట్రాఫిక్, పరిశుభ్రత సమస్యలకు దూరం.. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి..**

కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు కావాల్సిన... అవకాశం ఉన్న అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. నగరంలో ఇంకా తాడితోట, సురుచి జంక్షన్‌లను అభివృద్ధి చేస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయన్నారు. జంక్షన్ల అభివృద్ధి పనులు ప్రస్తుతం టెండర్ స్టేజ్‌లో ఉన్నాయని, నగరంలోని అన్ని బాటిల్‌నెక్ పాయింట్‌లను అభివృద్ధి చేస్తామన్నారు. నగర ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు త్వరలో పూర్తవుతాయని, ఇలాంటి జంక్షన్‌లు మరిన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నగరంలోని ట్రాఫిక్ అంతరాయానికి ఒక పరిష్కారం వస్తుందని, పారిశుద్ధ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు ఆయన వెంట ఉన్నారు.



# పంట కాలువలు, డ్రైనేజీలు, చెరువులపై ఆక్రమణలు తొలగించాలి..

**- జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 27..** జిల్లాలోని పంచాయతీ, రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్ పరిధిలోని నీటి వనరుల కింద ఉన్న కాలువలు, చెరువులు, డ్రైన్స్ లపై ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో జేసీ అపూర్వ భరత్.. రెవెన్యూ, ఇరిగేషన్, డ్రైన్స్, పంచాయితీ ఇతర శాఖల అధికారులతో కలిసి వాచ్ డాగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని వాటర్ బాడిలకు సంబంధించిన ఆక్రమణల వివరాలు రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్, ఇరిగేషన్, డ్రైన్స్ శాఖల అధికారులతో ఆయన ఈ సందర్భంగా చర్చించారు. అక్రమణల గుర్తింపు, నోటీసులు జారీ,ఆక్రమణల తొలగింపు పురోగతిని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆరా తీశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నీటి వనరులను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా కాలువలు, చెరువులు, డ్రైన్స్ లపై ఉన్న ఆక్రమణలను తొలగించాలన్నారు. రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీ అధికారులు తమ పరిధిలోని వాటర్ బాడీస్ పైన ఉన్న ఆక్రమణలను గుర్తించి, సర్వే నంబర్లు ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియ మరింత వేగం చేయాలన్నారు. జిల్లాలో డ్రైనేజీ, ఏలేరు, గోదావరి డివిజన్ల పరిధిలో ఉన్న ఆక్రమణలను గూగుల్ మ్యాప్ ద్వారా అంచనా వేసుకుని ప్రతినెల నిర్దిష్ట కార్యచరణ ప్రణాళిక ప్రకారం తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.తిప్పేనాయక్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లి బాబు, కె.శ్రీరమణి, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, డ్రైన్స్ ఈఈ ఎంవీవీ. కిషోర్ అన్ని మండలాల తహశీల్దార్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కల నమోదు పక్కాగా చేయాలి

**- మూడు రోజుల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి**
**- తొలి రోజు ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ రాహుల్ మీనా**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 27:** ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో జన గణన ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్‌లో జనాభా లెక్కల సేకరణపై యంత్రాంగానికి నిర్వహించిన మూడు రోజుల శిక్షణా తరగతుల తొలి రోజుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ జనాభా లెక్కింపు-2027 ప్రక్రియ దేశానికి అత్యంత కీలకమన్నారు. గత జనగణన 2011 లో నిర్వహించ బడిందన్నారు. కోవిడ్-19 కారణంగా 2021లో జరగాల్సిన ప్రక్రియ వాయిదా పడిందన్నారు. రానున్న జనాభా లెక్కల సేకరణ రెండు దశల్లో జరుగుతుందని తెలిపారు. మొదటి దశ 'హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్, రెండవ దశ 'పాపులేషన్ ఎన్యుమరేషన్'గా నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో పాల్గొనే సిబ్బంది ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో డోర్ టు డోర్ వివరాలు సేకరించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణలో ప్రత్యేకత ఉందని, మొట్టమొదటి సారిగా పూర్తి స్థాయి డిజిటల్ విధానంలో ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే వెబ్ పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' చేసుకునే అవకాశాన్ని కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి అధికారి కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి అత్యంత పారదర్శకంగా జనాభా లెక్కలను సేకరించాలని స్పష్టం చేశారు. నేషనల్ ట్రైనర్లు అందించే శిక్షణలో మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని ఖచ్చితత్వం, పారదర్శకతతో గణన ప్రక్రియను నిర్వహించాలని డీఆర్వో టీ సీతారామ మూర్తి సూచించారు. ప్రతి గృహాన్ని సమగ్రంగా నమోదు చేయడం ద్వారా సరైన, విశ్వసనీయ గణాంకాలు సిద్ధమవు తాయని చెప్పారు. జాయింట్ డైరెక్టర్ (సెన్సస్) చంద్రకళ మాట్లాడుతూ ఈ శిక్షణలో జనాభా లెక్కింపు విధానాలు, ఫారమ్‌లు భర్తీ విధానం, డిజిటల్ సాధనాల వినియోగం, ఫీల్డ్ స్థాయి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సవివరంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని సందేహాలను వెంటనే నివృత్తి చేసుకోవాలని, తద్వారా క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన అమలు సాధ్యమవుతుందని మాస్టర్ ట్రైనర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో టీ సీతా రామమూర్తి, జాయింట్ డైరెక్టర్ (సెన్సస్) చంద్రకళ, జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎల్. అప్పలకొండ, ఆర్డీఓ (రాజమండ్రి) ఎస్ భాస్కర్ రెడ్డి, ఆర్డీఓ (కొవ్వూరు) ఎం ఆర్ ఆర్ ప్రేమ్ కుమార్, ఇతర అధికారులు, సెన్సస్ అధికారుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేడు ముందస్తుగా పెన్షన్ పంపిణీ

**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 27:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు జిల్లా వ్యాప్తంగా 2,70,496 మందికి రూ.118.61 కోట్ల పెన్షన్ సొమ్ము పంపిణీ మార్చి ఒకటవ తేదీ ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే జిల్లా వ్యాప్తంగా సామాజిక భద్రతా పెన్షన్లను ఈ నెల 28 (శనివారం) పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి గ్రామం, వార్డు సచివాలయం స్థాయిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు.

జిల్లా పరిధిలో స్పౌజ్ పెన్షన్ కింద 363 మంది వితంతవు లకి రూ.14,52,000 లను ఈ నెల లో పంపిణీ చేస్తున్నామన్నారు. మండలాల వారీగా కొత్తగా మంజూరు చేసిన విధవ పింఛన్లకు మొత్తం 363 మందికి రూ.14,52,000 విడుదల చేయబడింది. అనపర్తి, బిక్కవోలు, చాగల్లు, దేవరపల్లె, గోకవరం, గోపాలపురం, కడియం, కపిలేశ్వరపురం, కొరుకొండ, కొవ్వూరు (గ్రామీణ, అర్బన్), మండపేట (గ్రామీణ, అర్బన్), నల్లజర్ల, నిడదవోలు (గ్రామీణ, అర్బన్), పెరవలి, రాజమహేంద్రవరం (అర్బన్, రూరల్), రాజానగరం, రంగంపేట, రాయవరం, సీతానగరం, తాళ్లపూడి, ఉండ్రాజవరం మండలాలలో ఈ పింఛన్లు మంజూరు చేయబడగా, అత్యధికంగా రాజమహేంద్రవరం (రూరల్)లో 33 పింఛన్లు, నల్లజర్లలో 29, రాజానగరంలో 27 మంజూరయ్యాయి. ఈ మొత్తంతో లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించబడినట్లు అధికారులు తెలిపారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ అందుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ చెప్పారు.

# రెండు డ్రెడ్జింగ్ బోట్ల సీజ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 27:** తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం అర్బన్, రూరల్ మండలాల పరిధిలోని పిడింగొయ్య, కోటిలింగాల గ్రామాల్లో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా గనులు- భూగర్భ శాఖ అధికారి డీ ఫణిభూషణ్ రెడ్డి తెలిపారు. తనిఖీ సందర్భంగా ధవళేశ్వరం ఇసుక ర్యాంపు నుండి రోటరీ కైలాస భూమి వరకు నదీ ప్రవాహంలో గట్టు సమీపంలోని 3.200 కేఎం వద్ద డ్రెడ్జింగ్ ద్వారా ఇసుక త్రవ్వకాల ఆనవాళ్లతో ఉన్న ఒక డ్రెడ్జింగ్ బోటును గుర్తించారు. అయితే ఆపరేటర్, యజమాని తదితరులు అందుబాటులో లేరు. స్థానిక విచారణలో అది ఏల్చూరు నివాసి ఎం హరికృష్ణకు చెందినదిగా తెలిసిందన్నారు. అలాగే కోటిలింగాల డి-సిల్టేషన్ ఇసుక ర్యాంపు సమీపం లోని 11.900 కేఎం వద్ద ఇసుక సక్కింగ్ మెషినరీతో కూడిన "ఇనవిల్లి వరసిద్ధి వినాయక" అనే పేరుగల మరో బోటును గుర్తించారు. ఆపరేటర్, యజమాని తదితరులు అక్కడ లేరు. స్థానిక విచారణలో అది విజయవాడకు చెందిన రాకీకి చెందినదిగా తెలిసింది. ఇసుకను డ్రెడ్జింగ్ ద్వారా త్రవ్వడం పర్యావరణ నిబంధనలు హైకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనకు దారి తీసినందున, పై రెండు బోట్లను జలవనరుల శాఖ ఏఈకి తదుపరి చర్యల నిమిత్తం స్వాధీనం చేశారు. ఇసుక వెలికితీతకు డ్రెడ్జింగ్ బోట్లను వినియోగించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఇసుక త్రవ్వకాల కోసం సక్కింగ్ మెషినరీ కలిగిన డ్రెడ్జింగ్ బోట్లను వినియోగించి నట్లయితే, సంబంధితులపై క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ కింద కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. సంయుక్త తనిఖీలలో జిల్లా గనులు-భూగర్భ శాఖ అధికారి డీ ఫణిభూషణ్ రెడ్డి, జలవనరుల శాఖ ఈఈ జీ శ్రీనివాసరావు, డీఈ కే ఆనందబాబు, ఏఈ శివ, గనులు -భూగర్భ శాఖ సాంకేతిక సిబ్బంది మనీషా (టీఏ), శైలజ (టీఏ), జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సిబ్బంది యూవీవీ సత్యనారాయణ, ఎస్ సాయి కృష్ణ (హోం గార్డ్), రెవెన్యూ శాఖకు చెందిన వై సత్యనారాయణ (వీఆర్ఓ, ధవళేశ్వరం), ఎస్ రామిరెడ్డి (వీఆర్ఓ, కోటిలింగాల వార్డు) పాల్గొన్నారు.



# జగదీశ్వరరావుకు పొన్నాడ పరామర్శ

**తాళ్లరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 27:** అనారోగ్యంతో బాధపడుతూ కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వైఎస్సార్సీపీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దడాల జగదీశ్వరరావును ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. జగీశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో ప్రభుత్వాస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా జగదీశ్వరరావు ఆరోగ్య వివరాలను పొన్నాడ అడిగితెలుసుకున్నారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి వల్లుబుని దొరబాబు తదితరులు ఉన్నారు.

# బ్లడ్ కోసం అల్లాడుతున్న తల సేమియా పేషెంట్ కు రక్తం అందించిన సూర్యోదయ సంస్థ



**కోటనందూరు (మనసులో మాట) ఫిబ్రవరి 27..** బ్లడ్ కోసం అల్లాడుతున్న తల సేమియా పేషెంట్ కు సూర్యోదయ సంస్థ బ్లడ్ ను అందించింది. కాకినాడ జిల్లా, తుని మమత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బంగారయ్య పేట గ్రామానికి చెందిన కే నాగ అనంతలక్ష్మి కి ఓ పాజిటివ్ బ్లడ్ దొరకక 4 రోజులుగా అల్లాడుతుండ గా సూర్యోదయ సేవా సంస్థకు తెలియజేయగా సంస్థ ప్రతినిధులు వెంటనే స్పందించి వీనస్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో వారికి రక్తం అందించారు. ఈ సందర్భంగా పాప కుటుంబ సభ్యులు సూర్యోదయ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మీరు చేసిన సహాయం వెలకట్టలేనిదని, ప్రతినెల ప్రాణగండంతో మా పాప జీవితం గడుస్తుందని, మంచి మనసుతో రక్తదాతలు ముందుకు వచ్చి మా పాప ప్రాణాలు కాపాడాలని, తల సేమియా వ్యాధితో బారిన పడిన వారికి ప్రతి 21 రోజులకు రక్తమెక్కించాలని లేనిపక్షంలో ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని, తమ బాధను సంస్థ ప్రతినిధులకు తెలియజేస్తూ హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రామవరం లో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

## - మెట్ట ప్రాంతంలో పామాయిల్ సాగుతో అధిక లాభాలు అందుకోవచ్చు - హార్టికల్చర్ ఆఫీసర్ ఏ శ్రీవల్లి




**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 27..** జగ్గంపేట మండలం ,రామవరం గ్రామంలో, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్, పెద్దాపురం వారి ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా పతంజలి ఫుడ్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డి.జి.మ్) ఎ.యస్ ప్రకాష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ చాలా అనుకూలమైన లాభదాయ కయమైన పంట అని, యాజమాన్య పద్ధతులు సరైన పద్ధతిలో ఉపయోగించినట్లాయితే అధికా లాభాలు పొందవచ్చు అని తెలిపారు.హార్టికల్చర్ ఆఫీసర్ ఎ శ్రీవల్లి ఆయిల్ పామ్ సాగు పై ప్రభుత్వ ఇస్తున్న మొక్క రాయితీలు, డ్రిప్ సబ్సిడీ, అంతర పంటలు గురించి వివరించడం జరిగింది.తరువాత టెక్నికల్ ఫీల్డ్ ఆఫీసర్ సి.హెచ్ దుర్గా ప్రసాద్ ఆయిల్ పామ్ లోని యాజమాన్యం, యంత్రికరణ పద్ధతులు,చీడ పీడలు,తెగుళ్ళు,మల్చించ్, గెలల నాణ్యత, పెర్టిగేషన్ తదితర విషయాలపై అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం క్రమానికి దబార్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ అప్పలరాజు పిప్పల్ల సాగు గురించి తెలపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు,డి.మ్ వై శ్రీనివాస్,క్లస్టర్ ఆఫీసర్ జె చక్రబాబు, క్లస్టర్ ఇంచార్జ్ కె రామకృష్ణ , సూపెర్వైసర్ జి తమ్మారావు, పి.శివ, ఆర్. గణేష్ , వి రాజా, మరియు ఇతరులు పాల్గొనడం జరిగింది.

# సామర్లకోటలో దళితులకు సోలార్ యూనిట్లు

## పేద దళితుల సంక్షేమానికి బృహప్రణాళిక; డిసిసిబి చైర్మన్ బాబు



**సామర్లకోట (మనసులో మాట) ఫిబ్రవరి 27..** పేద దళిత కుటుంబాల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం బృహత్ ప్రణాళిక చేపట్టినట్లు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అన్నారు. సామర్లకోటలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దళిత కుటుంబాల గృహాలపై ఉచిత సోలార్ యూనిట్ పథకాన్ని ఏర్పాటు చేయటంతో, శుక్రవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ ప్రారంభించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల కోసం అందిస్తున్న ఉచిత సోలార్ యూనిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామస్వామి బాబు కోరారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి సంకేమ పథకాలను అందిస్తూ, పేదల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాగు అన్నారు. బడుగు కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ సీరియల్ నాయకులు అడబాల కుమారస్వామి, యార్లగడ్డ రవిచంద్ర, కంటే జగదీష్ మోహన్, వల్లూరి శివశంకర్ దొరబాబు, మహిళా నేత రామలక్ష్మి తదితర నేతలు పాల్గొన్నారు

## అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జేపీసీ

# కాజులూరు మండల కమిటీ ఏకగ్రీవం



**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 26..** అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో కాజులూరు మండల కమిటీ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో, ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల ద్వారా మండల స్థాయి నాయకత్వ బృందాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన ప్రతినిధులు రెవిన్యూ శాఖ అభివృద్ధికి, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి. వేగేశ్వరరావు చైర్మన్‌గా ఎన్నిక కాగా కో–చైర్మన్‌గా ఎం.ఈ.వి.వి. సత్యనారాయణ , కన్వీనర్‌గా ఎం. శ్రీరాములు ట్రెజరర్‌గా సర్వేయర్ టి. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అదనంగా వైస్ చైర్మన్‌లు నాలుగు, జాయింట్ సెక్రటరీలు మూడు పదవులకు గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ రెవెన్యూ సహాయకులు గ్రామ సర్వేయర్లు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడ్డారు. ఎన్నికల ప్రక్రియలో కాజులూరు తహశీల్దార్ శ్రీ ఠాగూర్ పాల్గొని జేపీసీ నిర్మాణంపై ప్రసంగించారు. రెవిన్యూ ఉద్యోగుల ఐక్యత, సమన్వయం ద్వారా శాఖ మరింత బలపడుతుందని పేర్కొంటూ జేపీసీ కార్యక్రమాలకు అన్ని విధాలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కమిటీ తరఫున రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షుడు , జేపీసీ వైస్ చైర్మన్ మద్దాల బాపూజీ , రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి అనిశెట్టి రామకృష్ణ , వైస్ చైర్మన్ మల్లేష్ అల్లాడి హాజరై ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ రెవెన్యూ సహాయకులు గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి

# సింగరమ్మ అమ్మవారు

## - జాతరకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీ
## - సర్వంగ సుందరంగా ముస్తాబు అవుతున్న ఆలయం
## - రద్దీని దృష్టిలో పెట్టుకొని కట్టు దిట్టమైన భద్రతాపర్వాట్లు







**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 27..** జగ్గంపేట నియోజకవర్గం మల్లిశాల గ్రామ శివారు దట్టమైన అటవీప్రాంతం సింగరమ్మ చింత. ఈ సింగారమ్మ చింత లో కొలువై ఉన్న అమ్మవారు సింగారమ్మ అమ్మవారు.మల్లిశాల గ్రామ వాసుల ఆరాధ్య దేవతగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు ప్రసిద్ధి కేక్కారు.ప్రతి సంవత్సరం మార్చ్ నెలలో అమ్మవారి జాతరను వారం రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.మరికొద్ది రోజులలో నిర్వహిం చబోయే అమ్మవారి జాతరను పురస్కరించుకొని ఆలయాకమిటి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాన్ని సర్వంగా సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. ఆలయ ఆవరణలో మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీప కాంతులకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. చిన్నపిల్లలు,యువతను ఆకర్శించడానికి ఆలయ ఆవరణలో జాయింట్ వీల్స్, రంగులరట్నాలు సిద్ధమౌతున్నాయి. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు కోసం క్యూ లైన్ ఏర్పాటు చేస్తున్నారు. సింగారమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు మొక్కులు తీర్చుకొని ఆలయ ఆవరణలో కుటుంబ సభ్యులందరితో సహాపంక్తి భోజనాలు చేస్తారు. ఆలయ ఆవరణలో ఆనందంగా గడుపుతారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అనేకరకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.మార్చ్ 3 నుండి 7వరకు అమ్మవారి జాతర అత్యంత వైభవంగా జరగనుంది.అమ్మవారి జాతర పురస్కరించుకొని ఐదుగురు కమిటీ ప్రెసిడెంట్లు ముంద్రు కృష్ణారావు (ఎర్రబాబు ), పైడిపాల సూరిబాబు, పాలికిరెడ్డి సత్యనారాయణ, నక్కరాజు వీరబాబు, కుప్పల నాగు లను కమిటీ ప్రెసిడెంట్ లుగా నియమించారని, అందరి సమన్వయంతో జాతర ను విజయవంతం చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్బంగా వారు తెలియంజేశారు. ఈ సందర్బంగా సింగారమ్మ ఆలయ కమిటీ ప్రెసిడెంట్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చ్ నెలలో సింగారమ్మ అమ్మవారి జాతర మల్లిశాల గ్రామస్తుల సహాయ సహకారాలతో అత్యంత వైభవంగా జరుగు తుందని, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం,మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు,అటవీ శాఖ అధికారులు ఆలయ అభివృద్ధికి అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించారని, మార్చ్ 3 ఉదయం మల్లిశాల లో జాతర ప్రారంభమై రాత్రి కీ సింగారమ్మ అమ్మవారి ఆలయం వద్ద తీర్థం అత్యంత ఘనంగా నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరూ అమ్మవారి జాతరకు విచ్చేసి అమ్మవారి ని దర్శించుకొని వెళ్ళవలిసిందిగా ఆలయ కమిటీ వారు తెలియజేశారు.



# మార్చి 27న శ్రీరామ శోభాయాత్ర

## - పెద్ద ఆంజనేయ స్వామి గుడిలో పోస్టర్ ఆవిష్కరణ
## - పుష్కర్ ఘాట్ లో బ్యానర్ ఆవిష్కరణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 27:** మార్చి 27వ తేదీన శ్రీరామ నవమి సందర్భంగా శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బైక్ ర్యాలీకి సంబంధించిన పోస్టర్ ని పెద్ద ఆంజనేయ స్వామి గుడిలో ఉత్సవ సమితి అధ్యక్షుడు పతివాడ రామరాజు తదితరులు ఆవిష్కరించారు. అనంతరం పుష్కర్ ఘాట్ దగ్గర బ్యానర్ ఆవిష్కరించారు. ఉత్సవ సమితి కార్యదర్శి యడ్లవలి అయ్యప్ప స్వామి, గణేష్ ఉత్సవ సమితి జిల్లా కార్యదర్శి కోట శ్రీనివాస రావు, సోముజీ, కురగంటి సతీష్ జగదీష్ రాజ్ పురోహిత్, కర్రి శ్రీనివాస్, పీ గోపాల రెడ్డి, బొమ్ముల రవిచంద్ర, బెజ్జవరపు రవి, ప్రదీప్, లీలా శంకర్, బజరంగ్దళ్ ప్రదీప్ యాదవ్, జై కృష్ణ, గోరక్షణ సమితి దమ్ము మహేష్, సత్య, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా పతివాడ రామరాజు మాట్లాడుతూ గత కొన్నేళ్ల నుంచి ప్రతి యేటా శ్రీరామనవమి నాడు శోభాయాత్ర పెద్ద ఎత్తున నిర్వహించుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ ఏడాది మార్చి 27వ తేదీన శ్రీరామ నవమి వేడుక సందర్భంగా శోభాయాత్రలో మరింత ఎక్కువ మందిని భాగస్వాములను చేసి, విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. క్రమ శిక్షణతో పురవీధుల గుండా శోభా యాత్ర సాగడానికి ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని ఆయన కోరారు.

# బీజేపీ.. 'ప్రజావారధి'

## పలు సమస్యలపై వినతులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 27:** 'మీ సమస్య – మా బాధ్యత' అనే నినాదంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్రమాన్ని స్థానిక క్వారీ ఏరియాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. బీజేపీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరు లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ, కోరుకొండ ప్రాంతంలో చెరువుల ఆక్రమణ, వికలాంగులు పింఛన్ల తదితర సమస్యలపై పలు వినపత్రాలు వచ్చాయి. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రజాసేవే పరమావధిగా, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా నిరంతరం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తోందని తెలిపారు. ఈ రోజు వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. జనతా వారధి జోనల్ ఇన్చార్జ్ బొమ్మల దత్తు, జిల్లా కన్వీనర్ శివరామరాజు, కో కన్వీనర్ బండి సత్య ప్రసాద్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, పార్టీ జోనల్ కో ఇన్చార్జ్ పడాల హత్తి రామ్, పార్టీ జిల్లా కార్యదర్శి స్వామి సూరి కిరణ్, మీనాక్షి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామర్లకోటలో ఎమ్మెల్యే ఆదేశాలపై ప్రజా దర్బార్



**సామర్లకోట (మనసులో మాట) ఫిబ్రవరి 27;** సామర్లకోట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నిమ్మకాయ చినరాజప్ప ఆదేశాలపై పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుండి వివిధ సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, సీఎం రిలీఫ్ ఫండ్,గృహ నిర్మాణ పథకాలపైన ప్రజలు వినతి పత్రాలు అందించినట్లు తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ తెలిపారు. ప్రజల నుండి స్వీకరించిన వినతి పత్రాలపై ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారుల ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సీనియర్ నాయకులు అడబాల కుమారస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ రవిచంద్ర, కంటే జగదీష్ మోహన్, వల్లూరి శివశంకర్ (దొరబాబు), పడాల వీరబాబు, అరుణ వంశీ, గోల్టి సత్యనారాయణ, మహిళా నేత రామలక్ష్మి పాల్గొన్నారు

# జగపతినగరంలో రామాలయాన్ని సందర్శించిన తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 27..** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామం బాలరాజు కాలనీలో రామాలయాన్ని జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ సందర్శించారు.అనంతరం సీతారాములను దర్శించుకొన్నారు.ఈ సందర్బంగా ఆలయం అభివృద్ధి కి నిధులు కేటాయించాలని ఆలయ కమిటీ వారు రమేష్ ను కోరడం తో ఎమ్మెల్యే నెహ్రూ దృష్టికి, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లి నిధులు మంజూరు కీ కృషి చేస్తానని రమేష్ ఈ సందర్బంగా వారికి తెలియజేశారు.కిర్లంపూడి మండల అధ్యక్షుడు గంధం ప్రభాకర్, యల్లపు దొరబాబు, దాడి చిన్న బుజ్జి, కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షుడు శరణం రాజబాబు, చిక్కాల కల్కి భగవాన్, నాగబోయిన శివ, కర్రీ కృష్ణ, ఆడారి హేమంత్, మరియు ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## కులాంతర వివాహం కాటేసింది
# పరువు హత్య

- ఇతర కులస్తుడిని పెళ్లి చేసుకుందని నెపం
- చెల్లెలి భర్త ను కిరాతకంగా హత్య
- ఒక్కసారిగా ఉలిక్కి పడ్డ గ్రామం

**మండపేట (మనసులో మాట) ఫిబ్రవరి 27..** ప్రశాంతత కు మారుపేరైన మండపేట ప్రాంతంలో ఒక్కసారిగా అలజడి రేగింది. పరువు హత్య ఘటన సంచలనం కల్గించింది. ఇతర కులస్తుడు నీ వివాహం చేసుకుందని కోపంతో ఆమె అన్నదమ్ములు చెల్లి భర్త ను దారుణంగా చంపేశారు.ఈ ఘటన మండపేట మండలం జెడ్ మేడపాడు లో చోటు చేసుకుంది. రూరల్ సి ఐ దొర రాజు వెల్లడించిన వివరాలు మేరకు తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం
ద్వారపూడి శివారు వేములపల్లి ఎస్ సి పేట
సమీపం లో ఈ ఘటన చోటు చేసుకుంది. వేములపల్లి కి చెందిన పోలిపల్లి సూర్యప్రకాశ్(41) , జెడ్ మేడపాడు గ్రామానికి చెందిన ఆయనవిల్లి సంధ్య ( రాయవరం డిప్యూటీ తహసీల్దార్) (40) లు ఒకే పాఠశాల లో చదువుకున్నారు. వీరిద్దరూ ప్రేమించుకున్నారు. సంధ్య ప్రస్తుతం రాయవరం డిప్యూటీ తహసీల్దార్గా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 26 న అన్నవరం దేవస్థానంలో వివాహం చేసుకున్నారు. కాగా పెళ్లి కుమారుడి కులం తెనుకులు కావడం తో వధువు కుటుంబ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము గౌడ్ కులస్తులమని వేరే కులస్తుడిని వివాహం చేసుకోవద్దని కుమార్తె కు చెప్పారు. కాగా వివాహం అనంతరం వరుడు సొంత ఇంటికి మోటర్ సైకిల్ పై చేరుకున్నారు.
సుమారు రాత్రి 11:30 గంటల సమయంలో పెళ్లికొడుకు ఇంటికి కుటుంబ సభ్యులు అన్నదమ్ములు వెళ్లి అతి కిరాతకంగా రాళ్లతో దాడి చేయడంతో పోలిపల్లి సూర్యప్రకాశ్ తీవ్ర గాయాలు అయ్యాయి. వధువు కళ్ళ ఎదుటే ఈ ఘోరం జరిగింది. అతను అక్కడికక్కడే మృతి చెందారు.సమాచారం తెలిసిన వెంటనే మండపేట రూరల్ ఎస్సై వి. కిషోర్, సీఐ పి.దొర రాజు సిబ్బంది తో ఘటనా స్థలంని చేరుకుని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డీఎస్పీ విద్యా సంఘటన స్థలాన్ని పరిశీలించారు.
మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మేడ పైనుండి జారిపడి వ్యక్తి మృతి



**ముమ్మిడివరం (మనసులో మాట) ఫిబ్రవరి 27.** ముమ్మిడివరం మండలం గేదెలంక గ్రామంలో ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు మేడ పై నుండి జారిపడి మృతి చెందాడు. గేదెలంక గ్రామానికి చెందిన పితాని బాలకృష్ణ (51 ) తన అక్క ఇంటి పై కడుతున్న పిట్టగోడకు ఇటుకల అందించేందుకు వెళ్లి అక్కడనుండి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. బాలకృష్ణకు భార్య బిందు మాధవి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్సై డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మార్చి 14 తేది న జాతీయ లోక్ ఆదాలాత్

### - మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ జిల్లా జడ్జి జి. ఆనంది

**కాకినాడ ( మనసులో మాట) ఫిబ్రవరి 27..** జాతీయ న్యాయ అధికార సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ న్యాయ సేవా సంస్థ ఆదేశానుసారం కాకినాడ 3 వ అదనపు జిల్లా జడ్జి మరియు చైర్మన్ మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ జి. ఆనంది వారి ఆదేశానుసారం మార్చి 14వ తేదీ శనివారం జరుగు జాతీయ లోక్ అదాలత్ నందు కాకినాడ కోర్టులో పెండింగులో ఉన్న సివిల్ తగాదాలు , రాజీచేసుకోదగిన క్రిమినల్ కేసులు , ఆక్సిడెంట్ కేసులు ప్రీ లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవలసిందిగా 3 వ అదనపు జిల్లా జడ్జి మరియు చైర్మన్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జి.ఆనంది ఒక ప్రకటనలో తెలిపారు.

# దయార్ధ్రహృదయం కలిగి ఉండాలి

### సహనం ఉపవాస దీక్ష నేర్పు గుణం - రంజాన్ రెండో శుక్రవారం ప్రార్ధనలు



**మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 27..** పేదల పట్ల దయార్ధ్రహృదయం కలిగి ఉండాలని మండపేట హానఫీ అహలే సున్నత్ వల్ జామియా మస్జిద్ ఇమామ్ ముహమ్మద్ గులామ్ ముర్షీద్ రజ్వీ అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో రెండో శుక్రవారం ప్రార్ధనలు మండపేట కలువ పువ్వు సెంటర్ లో ఉన్న ప్రసిద్ధ ప్రాచీన జామియా మస్జిద్ లో నిర్వహించారు. మండపేట పరిసర ప్రాంతాల నుండి ముస్లిం లు అధిక సంఖ్యలో తరలి వచ్చి జూమ్మ ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా మస్జిద్ ఇమామ్ ముహమ్మద్ గులామ్ ముర్షీద్ రజ్వీ ఆధ్యాత్మిక ప్రసంగం కుద్బా చేశారు. రంజాన్ నెల విశిష్టత తెలియజేశారు. సహనం ఉపవాస దీక్ష నేర్పు గుణం అన్నారు. ఆకలి దప్పికల తో ఉంటడం ఒక్కటే సత్కార్యం కాదని తోటి ప్రజల్లో నిరుపేదలను గుర్తించి వారికి అన్ని విధాలుగా సహాయం అందించాలని అదే సత్కార్యం లోకి వస్తుందన్నారు. మంచి ఆలోచనలు, క్రమశిక్షణ యుతమైన జీవన విధానం రంజాన్ మాసం ఉపవాసాలు నేర్పిస్తాయని చెప్పారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం లో ప్రతి ఒక్కరూ దానధర్మాలు చేయాలన్నారు. ఉపవాస దీక్షలు, తరావీహ్ దానధర్మాలకు (జకాత్) తప్పనిసరిగా ఆచరించాలని కోరారు. ఇస్లాం మతం సోదరభావం పెంపొందించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్లో తొమ్మిదవ నెల రంజాన్లో ఖురాన్ అవతరించిందని పేర్కొన్నారు. ఈ నెల రోజుల పాటు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు కఠోర ఉపవాసంతో ఆధ్యాత్మిక చింతనతో బాటు సమాజం లో ఉన్న అంతరాలను తగ్గించేలా కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నపానీయాలు మాని, ఇంద్రియ నిగ్రహాన్ని పాటిస్తూ అందరికీ ఉపయోగం పడేలా జీవన సరళి రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ మాసంలోనే మహనీయ మహా ప్రవక్త మహమ్మద్ రసూల్ సల్లలాహు అలైహి వ సల్లెం వారికి దివ్య పవిత్ర ఖురాన్ గ్రంథం ప్రసాదించబడిందని పేర్కొన్నారు. ఈ నెలలో ఖురాన్ పఠనానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పేదలకు సహాయం చేయడం, జకాత్ (దానం) ఫిత్రా (పేదలకు రంజాన్ విరాళం) ఇవ్వడం ద్వారా అందరూ సంతోషంలో ముస్లిం లు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఆధ్యాత్మికత ఐక్యత కు నిదర్శనమని చెప్పారు. మనస్సు, శరీరాన్ని చెడు నుండి దూరం పెట్టి అల్లాహ్ యందు భక్తిని ఏర్పరచుకోవాలని పేర్కొన్నారు. తోటి వారితో కలిసి ఇఫ్తార్ (ఉపవాస విరమణ) లో పాల్గొనడం వల్ల సామాజిక సమరస్యత పెరుగుతుందన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఫాతిహా, దరుద్ సలాం కార్యక్రమం నిర్వహించారు. ఇదే రీతి లో మండపేట సైదులు పేట లోని హజరత్ హంజా మస్జిద్, గాంధీనగర్ లోని అల్ అమీనా మస్జిద్, విజయ లక్ష్మీ నగర్ లోని అక్సా మస్జిద్ లలో శుక్రవారం ప్రార్ధనలు నిర్వహించారు.ఆయా మసీదు లలో ముస్లిం లకు అవసరమైన ఏర్పాట్లు ఆయా మసీదు బాధ్యులు ఏర్పాట్లు చేశారు.

# విద్యార్థినులకు 'విజ్ఞాన జ్యోతి' స్టడీ మెటీరియల్ పంపిణీ



**యానాం (మనసులో మాట) ఫిబ్రవరి 27:** స్థానిక పీఎం జవహర్ నవోదయ విద్యాలయంలో 'విజ్ఞాన జ్యోతి' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యానాం రీజినల్ అడ్మినిస్ట్రేటర్ అంకిత్ కుమార కు విద్యాలయ స్కౌట్ బ్యాండ్ ట్రూప్, సంప్రదాయ 'పూర్ణకుంభం'తో ఘన స్వాగతం పలికారు. స్కౌట్ అండ్ గైడ్స్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, ఆయన విద్యాలయ ప్రాంగణంలోని 'రాజీవ్ స్మృతివనం'లో కొబ్బరి, మామిడి, జామ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అంకిత్ కుమార్ మాట్లాడుతూ తన స్వీయ అనుభవాలను పంచుకుంటూ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఐఏఎస్ వంటి ఉన్నత స్థాయి పరీక్షలకు తాను ఏ విధంగా సిద్ధమైందీ వివరిస్తూ, కఠిన శ్రమతో పాటు అదృష్టం కూడా కలిసి రావాలని పేర్కొన్నారు. ఒకవేళ అపజయం ఎదురైనా కుంగిపోకుండా, దానిని విజయానికి పునాదిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం మార్కుల కోసమే కాకుండా, సబ్జెక్టుపై లోతైన అవగాహన కోసం చదవాలని, క్రమశిక్షణతోనే అద్భుతమైన కెరీర్ను నిర్మించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా 'ప్రశ్నించే ధోరణిని' అలవర్చుకోవాలని, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహించాలని కోరారు. చదువుతో పాటు ఇతర సహపాఠ్య కార్యక్రమాలకు సమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యాలయ పూర్వ విద్యార్థి, యానాం వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జోగి రాజు తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, నవోదయ విద్యాలయాలు గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు వరమని కొనియాడారు. తన ఎదుగుదలకు ఈ విద్యాలయమే పునాది అని తెలుపుతూ, పాఠశాల అభివృద్ధికి తమ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
అనంతరం 'విజ్ఞాన జ్యోతి' పథకం కింద ఎంపికైన విద్యార్థినులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా ఉచిత స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. ప్రధానాచార్యులు శ్రీ ఎస్.ఎస్. కీర్తి మాట్లాడుతూ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) రంగాలలో బాలికలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్షిప్లు, మెటీరియల్ వంటి ప్రయోజనాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యాలయం తరపున అతిథులను సముచితంగా సన్మానించారు. అనంతరం అతిథులు మెస్ సందర్శించారు. విజ్ఞాన జ్యోతి కోఆర్డినేటర్ యు. జయప్రకాష్, ఇతర ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీతారామస్వామి ఆలయ భూములకు బహిరంగ వేలం

### - నెలకు రూ.1.36 లక్షలు లీజు ఖరారు- మరో పాట వాయిదా





**తాళ్లరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 27:** మండల పరిధిలోని కాపులపాలెంలో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామివారి దేవస్థానానికి సంబంధించి యానాం కనకాలపేట గ్రామంలో ఉన్న భూములకు శుక్రవారం వేలం పాట నిర్వహించారు. స్థానిక ఆలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కాకినాడ ఉపకమీషనర్ డీఎల్వీ రమేష్ బాబు పర్యవేక్షణలో ఈవో యర్రా వెంకటేశ్వరరావు వేలం పాట నిర్వహించారు. సర్వే నెంబరు 161లో ఉన్న రెండు ప్రతులకుగానూ సుమారు 3 ఎకరాల 72 సెంట్ల ఖాళీ భూమికి లైసెన్స్ హక్కునకు బహిరంగా వేలం పాట నిర్వహించగా తొలిప్రతి రెండు ఎకరాలకు గానూ నెలకు రూ.1.36 లక్షలు చెల్లించేందుకు భూపతిరాజు వెంకట సత్య సాయిరాజు పాట దక్కించుకున్నారు. సుమారు 10 మంది పాల్గొన్న ఈ వేలంపాటలో రెండవ హెచ్చు పాటదారులు మేడిద లక్ష్మీ మంగతాయారు రూ.1.35 లక్షల వరకు పాడారు. దీంతో హెచ్చు పాటదారుడు సాయిరాజుకు అధికారులు పాట ఖరారు చేసారు. కాగా రెండవ ప్రతి 1.72 ఎకరాలకు గానూ సరైన దర రాకపోవడంతో పాటను వాయిదా వేసినట్లు అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ రమేష్ బాబు విలేకర్లతో మాట్లాడుతూ దేవస్థానాలకు ఆదాయం పెంచే చర్యల్లో భాగంగా ఖాళీగా, బీడుగా ఉన్న భూములను 11 ఏళ్ల కాలానికి నెలవారీ అద్దె చెల్లించు పద్ధతిన, అప్పగించిన తేదీనుంచి 11 ఏళ్ల కాలానికి లీజుకు ఇవ్వనున్నట్లు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ విజయవాడ కమీషనర్ వారి ఉత్తర్వులకు లోబడి ఆ భూములను వినియోగించు కోవాలని తెలిపారు. దేవాదాయ శాఖ నిబంధనలు ఉల్లంఘిస్తే తక్షణమే లైసెన్స్ రద్దు చేయడం జరుగు తుందన్నారు. సీల్డ్ టెండర్, ఈ టెండర్లకు ఎటువంటి ధరఖాస్తులు రాలేదన్నారు. ఖాళీ స్థలంలో శాశ్వత నిర్మాణాలు చేపట్టరాదని, లైసెన్స్ దారులు తాత్కాలిక షెడ్లు మాత్రమే వేసుకోవాలని, నిర్ణీత గడువు అనంతరం యధావిధిగా అప్పగించాలన్నారు. ప్రతీ మూడేళ్లకు 30 శాతం అద్దెను పెంపుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ వేలంపాటలో డీఈఓ కె. నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ వి. ఫణీంద్ర కుమార్, ఈఓలు వీఆర్ చౌదరి. ఆర్.రాజేశ్వరరావు. పి.కృష్ణారెడ్డి, డి.శ్రీనివాసరావు, కెసీవీ వేణుగోపాల్, కె.సోమరాజు, జి. అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు పెంచే వరకు అంగన్వాడీల పోరాటం ఆగదు

### కనీస వేతనం 26 వేలు చెల్లించాలని డిమాండ్

### ముగింపులో ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు పంపిన అంగన్వాడీలు - రాష్ట్ర అధ్యక్షురాలు బేబీ రాణి



**కాకినాడ (మనసులో మాట ) ఫిబ్రవరి 27..** ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి, సామాజిక ఉద్యమకారుడు ఐతాబత్తుల రామేశ్వరరావు అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని రెండోవరోజు ప్రారంభించి మాట్లాడుతూ అంగన్వాడీలు వేతనాలు పెంచకుండా ఉద్యమాన్ని విరమించే ప్రసక్తేలేదని తేల్చి చెప్పారు. అంగన్వాడీలను బుజ్జగించడం, బెదిరించడం మానుకొని సమస్యలు పరిష్కారంపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. మార్చి 2 నిర్వహించే చలో విజయవాడ మహాధర్నాకు ప్రభుత్వం స్పందించకపోతే తీవ్రస్థాయి పోరాటాలకు అంగన్వాడీలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏడేళ్ల నుండి వేతనాలు పెంచకపోతే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. దీక్షా శిబిరం నుండే రాష్ట్ర ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు రాసి పంపిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రావతి తెలిపారు. రెండవ శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపచేశారు.ఈ దీక్షా శిబిరంలో ధనలక్ష్మి, ఎన్.రాణి, వీరమణి, శుభరత్నం, సుజాత,సిహెచ్. రత్నం, వరలక్ష్మి, మచ్చా భవాని, శ్రీలక్ష్మి, భులక్ష్మి, చామంతి, సుధా తదితరులు పాల్గొన్నారు.



# రంగ రంగ వైభవంగా తాళ్లూరు జి అన్న తిరునాళ్లు

### - గజేంద్ర పుష్కరిణిలో స్నానమాచరిస్తున్న భక్తులు



**గండేపల్లి (మనసులో మాట )ఫిబ్రవరి 27.** గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జి అన్న మఠం అను పిలవబడే వార్షికోత్సవ తిరునాళ్లు రంగ రంగ వైభవంగా నిర్వహించారు.
ప్రతి సంవత్సరం శుద్ధ పాల్గన మాసం ఏకాదశి రోజు నుండి మూడు రోజులపాటు ఈ తిరునాళ్లు వైభవంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది పోలీస్ సిబ్బంది సేవలందించారు. భక్తులు ముందుగా తెల్లవారుజాము నుండి వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న గజేంద్ర పుష్కరిణి లో స్థానమాచరించి స్వామివారిని దర్శించుకుంటారు. కొత్తగా పెళ్లయిన జంటలు సరిగంగ స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుని వేడుకుంటారు. ఈ వార్షికోత్సవానికి జిల్లాల నుండి భక్తులే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. తిరునాళ్లకు వెళ్లే భక్తులకు నీలాద్రి రావు పేటలో గాంధీ బొమ్మ సెంటర్లో జాతీయ రహదారిపై తెలుగుదేశం పార్టీ నాయకులు కురుకూరి వీర వెంకట చౌదరి ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర మజ్జిగ ప్రసాదం పంపిణీ వేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు. తోట శ్రీ రాంజీ, రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, గ్రామ సర్పంచ్ సిలామంతుల వీరబాబు, ఓబిన్ని వీరబాబు, పైని వెంకటేశ్వరరావు, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దాపర్తి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

### వయోజనుల్లో అక్షర వెలుగులు నింపేందుకు

# అక్షర ఆంధ్రా

### అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం - జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 27..** జిల్లాలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ఉల్లాస్ అక్షర ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సంబంధిత అధికారులకు సూచించారు.
స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఉల్లాస్- అక్షర ఆంధ్రా కార్యక్రమం పై నిర్వహించిన సమీక్షా సమావేశం లో అందరు వాలంటరీ టీచర్లు ఉల్లాస్ అక్షర ఆంధ్రా అక్షరాస్యతా కేంద్రాల నిర్వహణ అనంతరం హాజరు తప్పనిసరి వేసేలా చూడాలని తెలియజేశారు. జిల్లాలో ఉల్లాస్- అక్షర ఆంధ్రా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు.ఈ సందర్భంగా టీసీఎస్ స్టేట్ అబ్జర్వర్ యాదా రామకృష్ణ, టీసీఎస్ వీడియో పాఠాలు మరియు అభ్యాసకుల సాధనా పత్రాలను పరిశీలించిన కాకినాడ జిల్లా పరిశీలన విషయాలు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కువివరించారు.
ఈ కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ ఉపసంచాలకులు పసుపులేటి పోశయ్య, జడ్పీ సీఈవో లక్ష్మణరావు, డ్వామా పీడీ అడపా వెంకట లక్ష్మి, డీఆర్డీఏ నుంచి జిలానీ, గణాంక సహాయకులు సునీల్ ఆనందబాబు, పోలిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా జిల్లా పరిషత్

# ఉన్నత పాఠశాల ఫేర్వెల్ డే



**రౌతులపూడి (మనసులో మాట )ఫిబ్రవరి 27:** మండలంలోని రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ డే ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేసే ఇటీవలే వేరే పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు కోళ్ల రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి పరీక్షలలో మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పరీక్షల సమయంలో ఎవరూ కూడా ఆందోళనకు గురి కాకూడదని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు ఈ కార్యక్రమంలో స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ సలీం, మరియు స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## కన్నుల పండగగా వరబాపనమ్మ అమ్మవారి జాతరామహోత్సవాలు

**గోకవరం (మనసులో మాట), ఫిబ్రవరి 27 :** మండల కేంద్రం గోకవరం గ్రామ శివారు కొత్తపల్లి రహదారిలో వేంచేసియున్న శ్రీ వరబాపనమ్మ అమ్మవారి జతర మహోత్సవాలు శనివారం లోకకళ్యాణర్థం, సర్వ భక్తజన సంరక్షణార్థం అమ్మవారికి ఐదుగురు దంపతులచే చండీ హోమం నిర్వహించడంతో ముగిస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు అమ్మవారి చీరలు, లడ్డూ ప్రసాదం వేలం, 11 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో మహా అన్నసంతర్పణ నిర్వహిస్తామన్నారు

**దాతల సహకారం..**

ఆలయంలో రంగులు గ్రానైట్, స్టీల్ మెస్సలు లాంటి ఆలయ అభివృద్ధికి ఆధ్యాత్మికవేత్త కంబాల శ్రీనివాసరావు లక్ష 90000 ధన సహాయం చేశారన్నారు. అలాగే అమ్మవారి ఆలయంలో గాజులు, పసుపు, కుంకుమ ప్యాకింగ్ తో పాటు ప్రసాదం ప్యాకింగ్ నిమిత్తం అయ్యే ఖర్చును దొరై స్వామి శ్రీనివాసన్ అందించారన్నారు. మాధవ స్వీట్స్, బేకరీ వారు లడ్డు, శ్రీనివాస్ హనుమాన్ ఎంటర్ప్రైజెస్ వారు బఫే ప్లేట్లు అందించినట్లు ఆలయ సేవకులు తెలిపారు, ఆలయంలో అమ్మవారికి ప్రతిరోజు కుంకుమ పూజలు అర్చకులు జగన్నాధ శర్మ, శ్రీను శర్మలు నిర్వహించారు

## కోళ్ళూరు ప్రసన్నాంజనేయ స్వామి హుండీ ఆదాయం రూ 4, 79,514/-



**పల్నాడు, ఫిబ్రవరి 27, (మనసులో మాట):** కోళ్ళూరు ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో హుండీ సొమ్ములను శుక్రవారం లెక్కించగా తొమ్మిది నెలలకి గాను రూ 4,79,514 /- రూపాయలు ఆదాయం వచ్చిందని బెల్లంకొండ గ్రూపు దేవస్థానాల కార్యనిర్వాహణ అధికారి సనిమెల్ల కోటిరెడ్డి తెలిపారు. బెల్లంకొండ మండలంలోని అడ్డరోడ్డు సమీపంలో గల కోళ్లూరు ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో సత్తెనపల్లి దేవాదాయ శాఖ పరిశీలకులు లీలావతి పర్యవేక్షణలో దేవస్థానం చైర్మన్ ఆస్తులు జగన్,దేవస్థాన అర్చకులు బొర్ర వెంకట అనంతా చార్యులు , దేవస్థాన కార్యనిర్వాహణాధికారి, సిబ్బంది, పిడుగురాళ్ల పట్టణ శ్రీ వాసవి అమ్మవారి మహిళా మండలి భక్తుల సహకారంతో ఉండి లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ జాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలనాధికారి అంకిత్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ నాయకుల సత్కారం




**యానాం (మనసులో మాట) ఫిబ్రవరి 27:** యానాంలో విశేష సేవలు అందించిన యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి, ఐఏఎస్ అధికారి అంకిత్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించి సత్కరించారు. ఇప్పటివరకు విశేష సేవలు అందించి బదిలీపై వెళుతున్న అంకిత్ కుమార్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాజకీయ నాయకుడిని లెక్కచేయకుండా ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేశారని అన్నారు. గతంలో ఐఏఎస్ అధికారి జవహర్ సేవలను కూడా గుర్తు చేసుకున్నారు. యానంలో దోమల వల్ల ఇబ్బంది పడుతున్న కారణంగా చివరిగా ఒక వినతి పత్రాన్ని అడ్మినిస్ట్రేటర్ కు అందజేశారు. కార్యక్రమంలో యానాం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్దాని దినేష్, యానాం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటంశెట్టి రామ్మూర్తి, అరుణ్ కుమార్, మచ్చ రాజు పాల్గొన్నారు

### యువతలో తెలుగు భాష పై ఆసక్తి పెంపొందేలా

# ప్రపంచ తెలుగు మహాసభలు వేదికగా నిలుస్తాయి - కలెక్టర్



**అమలాపురం (మనసులోమాట) ఫిబ్రవరి 27:** తెలుగు భాష ప్రపంచ వ్యాప్తంగా మరింత వ్యాప్తి చెందేలా, యువతలో భాష పై ఆసక్తి పెంపొందేలా ఈ మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు వేదికగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. ప్రపంచ తెలుగు భాష మహాసభలకు అమలాపురం విచ్చేయనున్న విఐపిల కోసం హెలికాప్టర్లు దిగే ప్రాంతాలను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో హెలిప్యాడ్ స్థల పరిశీలన, హెలిప్యాడ్ ఏర్పాటు పనులను వేదిక కిమ్స్ ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాహుల్ మీనాలు అధికారుల తో కలిసి పరిశీలించి ఏర్పాట్లపై ఇంజనీర్లకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 28 , మార్చి నెల 1 వ తేదీ శని, ఆదివారాలలో స్థానిక కిమ్స్ ప్రాంగణంలో నిర్వహించ బోయే 3 వ ప్రపంచ తెలుగు మహాస భలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరి హాజరవు తున్న నేపథ్యం లో పటిష్ట ఏర్పాట్లు గా విస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

రాష్ట్రాల గవర్న ర్లతోపాటుగా పొరుగు రాష్ట్రాలు, ఇతర దేశాలు నుండి అతిరథమహా రథులు, వివిధ రంగాలకు చెందిన సెలబ్రిటీలు వస్తు న్న నేపథ్యంలో కిమ్స్ ప్రాంగణ మునందు సభాస్థలి అతిథి గృహాల ఏర్పాట్లను వారు పరిశీలిం చి అతిథి ఏర్పాట్లు ఎటు వంటి లోపాలకు తావు లేకుండా నిర్వహించాలని సూచించారు ప్రతి తెలుగు వాడు ఈ మహాసభల విజయానికి తనవంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు. మూడవ ప్రపంచ తెలుగు మహాసభ లు విజయవంతంగా నిర్వ హించేందుకు ప్రభుత్వం మరియు నిర్వహణ కమిటీ విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టిందన్నారు.అదేవిధంగా. ప్రత్యేక ఏర్పాట్లను కిమ్స్ ప్రాంగణంలో జరగవలసిన ఏర్పాట్లపై, చేయవలసిన పనులపై అధికారులు కిమ్స్ ప్రతిని ధులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. సుమారుగా రెండు రోజులపాటు సుదీర్ఘంగా నిర్వహించే చర్చోపచర్చల్లో అతిథుల కు ఆత్మీయ ఆహ్వానం, వసతి ఏర్పా టు, వేదిక వద్దకు తోడ్కొనిరావడం, గౌరవంగా సాగనంపడం తదితర అంశాలపై కిమ్స్ కార్యవర్గానికి అధికారు లకు జిల్లా కలెక్టర్, ఎస్పీ దిశ,నిర్దేశం చేశారు. కోనసీ మ జిల్లాకే తలమానికంగా, కనీవినీ ఎరగనిరీతిలో జరగబోతున్న ఇటువంటి మహోత్తర కార్యక్రమము లో పలువురు భాషాభిమానులు పాల్గొని విజయవం తం చేయాలని ఆయన కోరారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి వైభవాన్ని ప్రద ర్శించడమే ఈ మహాసభల ముఖ్య ఉద్దేశ్య మన్నారు.వేదిక మరియు మౌలిక సదుపాయాలు కల్పన

విస్తృత స్థాయి సభల కోసం ఆధునిక సౌకర్యా లతో కూడిన ప్రాంగణం సిద్ధం చేయాలన్నా రు. ప్రతినిధుల కూర్చొనే ఏర్పాట్లు, ధ్వనిదృశ్య వ్యవస్థలు, భద్రతా చర్యలు సమగ్రంగా చేపట్టాలన్నా రు.దేశ విదేశాల నుంచి వచ్చే అతిథుల కోసం వసతి, రవాణా, భోజన సదుపాయాలు సమర్థవం తంగా ఏర్పాటు చేయబడ్డా యన్నారు.ప్రముఖ కవు లు, రచయితలు, పండి తులు పాల్గొనే సాహిత్య సదస్సులు, చర్చావేదికలు ఫలవంతంగా నిర్వహించా లన్నారు.తెలుగు భాషా అభివృద్ధి, భవిష్యత్ దిశలపై చర్చలు, అరుదైన గ్రంథాల ప్రదర్శనలు నిర్వ హిస్తారన్నారు.ఈ కార్య క్రమంలో కలిదిండి రవి కిరణ్, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లు పులి రామ కృష్ణారెడ్డి డి ఈఈ అన్యం రాంబాబు ఆర్ అండ్ బి ఇంజనీర్లు జిల్లా ఉద్యాన అధికారి బి వి రమణ బండారు రామ మోహన్ రావు కిమ్స్ ఏవో మోహన్ రాజు కాట్రేనికోన తాసిల్దార్ రవి కిరణ్, స్థాని క తహ సిల్దార్ దివాకర్ తదితరు లు పాల్గొన్నారు.

### 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు

# ముస్తాబ్ అయిన కిమ్స్ ప్రాంగణం




**అమలాపురం మనసులోమాట ఫిబ్రవరి 28:** అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో ఫిబ్రవరి 28, మార్చి 01 తేదీలలో రెండు రోజుల పాటు 3వ ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించడానికి కిమ్స్ ప్రాంగణం ముస్తాబ్ అయ్యింది. కోనసీమ ప్రాముఖ్యతను ప్రపంచం నలుమూలలకు తెలిసే విధంగా ఇక్కడ ప్రపంచ తెలుగు మహాసభ ఏర్పాటు చేసినట్లు కిమ్స్ అధినేత కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) తెలిపారు. గత రెండు ఏళ్లుగా ఈ సభలు రాజమహేం ద్రవరం గైట్ విద్యా సంస్థల ప్రాంగణంలో జరగగా, ఈసారి కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు ఈ సభలకు హాజరుకానున్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలు చాగంటి కోటేశ్వర రావు, గరికపాటి నరసింహారావు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. తెలుగు జాతి ఖ్యాతిని చాటిన నందమూరి తారక రామారావు పేరును మహాసభల ముఖ్య వేదికకు ఖరారు చేశామన్నారు. తెలుగు భాషా సాహితీ సదస్సులు, కవి సమ్మేళనాలు, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, పద్య పఠనం, వేషధారణ, ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేస్తా మన్నారు. భక్తుల దర్శనం కోసం అన్నవరం, భద్రాచలం, సింహాచలం, ద్వారకా తిరుమల, అయినవిల్లి దేవాలయాల నమూనాలను ఏర్పాటు చేసినట్లు చైతన్య రాజు తెలిపారు. శుక్రవారం కిమ్స్ ప్రాంగణంలో భద్రాచలం నుండి వచ్చిన ఉత్సవ విగ్రహాలతో సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఎం.డి కె.రవి కిరణ్ వర్మ, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ శశి కిరణ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

### దొడ్డిగుంట గ్రామంలో వివాహేతర సంబంధం

# ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది



**అనపర్తి (మనసులో మాట) ఫిబ్రవరి 27:** తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్న కోపంతో నిలదీసిన భర్తను, ప్రియుడు దారుణంగా హతమార్చిన ఘటన రంగంపేట మండలం దొడ్డిగుంట గ్రామంలో కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం, దొడ్డిగుంటకు చెందిన నాగేంద్ర భార్యతో అదే గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తి కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయమై నాగేంద్ర దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో గురువారం రాత్రి తన భార్యతో కలిసి శివ ఉండటాన్ని నాగేంద్ర కళ్లారా చూశాడు. దీంతో ఆగ్రహానికి గురైన నాగేంద్ర శివను నిలదీయడంతో ఇరువురి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. మాట మాట పెరిగి అది పెనుగులాటకు దారితీయడంతో, శివ తన వద్ద ఉన్న బలమైన ఆయుధంతో నాగేంద్రపై దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన నాగేంద్ర అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. హత్య అనంతరం కొద్దిపాటి గాయాలైన శివ కూడా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం అతను అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా నాగేంద్ర మరణం వెనుక నాగేంద్ర భార్య హస్తం కూడా ఉందని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న అనపర్తి సీఐ సుమంత్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఈ హత్యపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, మృతుడి భార్య పాత్రపై వస్తున్న ఆరోపణలను కూడా విచారిస్తున్నామని సీఐ సుమంత్ తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుని, వారికి తగిన శిక్ష పడేలా చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

### ఆలయ నిర్వాహకులు పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో

# ఘనంగా వెంకన్న స్వామి కల్యాణ మహోత్సవం

### కల్యాణ మహోత్సవాన్ని తిలకించిన తోట రవి,తోట గాంధీ,తోట వరుణ్,పాముల చంటి తదితరులు



**కిర్లంపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 26..** మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామివారి అష్టమ వార్షిక కల్యాణ మహోత్సవం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం నిత్యార్చన హోమం,బలిహరణ,సాయంత్రం స్వామి వారికి అర్చన,నిత్యహోమం వంటి పూజలు ఆలయ అర్చకులు గోవర్ధనం శ్రీధర్ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి అర్చన నిత్యహోమం,బలిహరణం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పాముల వీరబాబు శరణ్య దంపతులు,గండ్రెడ్డి అప్పలమూర్తి గంగభవాని దంపతులు పీటలపై కూర్చుని శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ పాల్గొని స్వామివారిని దర్శించుకుని దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ కుమారుడు తోట వరుణ్,మాజీ సర్పంచ్ కర్రి సూర్యకుమార్,వైస్ ఎంపీపీ బొద్దేటి గణపతి,శరకణం భద్రం,మండల వైసీపీ ఉపాధ్యక్షులు పాముల చంటి,మళ్ల నాగు,నక్కా అప్పలరాజు, నైదాన బాబ్జి, పెంటకోట శ్రీరాములు,శరకణం తాతాజీ,మండల బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు,దాడి పెదబుజ్జి, శరకణం పెదకాపు,యల్లపు నానాజీ,శరకణం సంతోష్,పెంటకోట సాయి,బుద్ద సాయి,ఆదారి శివనాగు,దాడి గోవిందు,యల్లపు లోవ తదితర భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించారు.



### జైహింద్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో

# మెగా రక్తదాన శిబిరం

**రౌతులపూడి, (మనసులో మాట )ఫిబ్రవరి 27:** ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ జై హింద్ హెల్పింగ్ హాండ్స్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 30 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జై హింద్ హెల్పింగ్ హాండ్స్ సభ్యుడు విజయ్ మాట్లాడుతూ మనం రక్తదానం చేయడం వల్ల వేరొకరికి ప్రాణ దానం చేయొచ్చానని ప్రతి ఒక్కరూ ఈ యొక్క రక్తదాన అవగాహన చేసుకోవాలని యువత ఎక్కువగా పాల్గొనాలని విజయ్ అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి మా జై హింద్ హెల్పింగ్ హాండ్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని విజయ్ తెలిపారు. ఇటంశెట్టి అశోక్, కీర్తి నాగు, లవుడు శ్రీను, ఆడప తాతాజీ, షేక్ సలీం, మరియు జైహింద్ హెల్పింగ్ హాండ్ సభ్యులు పాల్గొన్నారు.

## కాకినాడ మత్యాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లండి



**కాకినాడ ( మనసులో మాట) ఫిబ్రవరి 27..** కాకినాడ మత్స్యకారలు సమస్యలపై నాయకుడు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి( వెంకటేశ్వర రావు) కొండబాబుకి వినతిపత్రం అందజేసిన మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ 10వ డివిజన్ దుమ్ములపేట మరియు 12వ డివిజన్ పరలోపేట మత్స్యకార నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది


## పిఠాపురంలో ప్రైవేటు బస్సు - ఆటో ఢీ

### - ముగ్గురికి గాయాలు



**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 27:** పిఠాపురం పట్టణంలోని మెయిన్ రోడ్డుపై గల మాధవస్వామి కోనేరు వద్ద శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పిఠాపురం ఉప్పాడ బస్టాండ్ నుండి సామర్లకోట వైపు వెళ్తున్న ఆటోను, కాకినాడ వైపు నుండి వస్తున్న ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ సాదా కాంతారావుతో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న గోసాల వరలక్ష్మి, లగుడు వరలక్ష్మి అనే ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో లగుడు వరలక్ష్మి పరిస్థితి విషమంగా ఉండటంతో, మెరుగైన చికిత్స కోసం ఆమెను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





### వైభవంగా జనార్ధన స్వామివారి

# వార్షిక కళ్యాణం

**అనపర్తి (మనసులో మాట) ఫిబ్రవరి 27:** అనపర్తి పాత ఊర్లో గల శ్రీదేవి భూదేవి సమేత



శ్రీ జనార్ధన స్వామి విష్ణాలయం స్వామి వార్షిక కళ్యాణం శుద్ధ ఏ కాదశి శుక్రవారం నాడు వైభవంగా నిర్వహించారు. తొలుత పల్లకిలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను కొలువు తీర్చి మేళ తాళాలతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం వైభవంగా వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం వాడపల్లి వేణుగోపాలాచార్యులు నేతృత్వంలో వేదాంతం భాస్కరాచార్యులు సాయి తేజ వేదమంత్రాలు నడుమ పొలమూరు గ్రామానికి చెందిన తాడి వెంకట మహేష్ రెడ్డి శ్రీమతి సుమ దంపతులుచే భక్తి శ్రద్ధలతో శాస్త్రవేత్తంగా కళ్యాణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడి గోవింద్ రెడ్డి సరస్వతి దంపతులు ఆలయ చైర్మన్ నల్లమిల్లి సీతారామరెడ్డి నల్లమిల్లి వెంకట మునీశ్వర్ రెడ్డి నాగమణి టీచర్ తదితరులు భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# గురువు పై శిష్యుని మమకారం

**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 27:** విద్య నేర్పిన గురువు పట్ల భక్తిని చాటుకుంటూ శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం తొమ్మిదవ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా ఒక గొప్ప ఆదర్శాన్ని నెలకొల్పారు. సుమారు 48 సంవత్సరాల క్రితం పిఠాపురం పట్టణంలోని ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తనకు ఆంగ్ల పాఠాలు నేర్పిన ఉపాధ్యాయురాలు బడుగు శ్యామల ఫ్లోరెన్స్ ను శుక్రవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉమర్ అలీషా తన గురువును దుస్సాలువతో ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. "8, 9, 10 తరగతుల్లో ఆమె బోధించిన ఆంగ్ల భాషా పునాదుల వల్లే నేడు అంతర్జాతీయ వేదికలపై అనర్గళంగా ఆంగ్లంలో ప్రసంగించగలుగుతున్నాను" అని కృతజ్ఞత చాటుకున్నారు. దశాబ్దాల తర్వాత తన గురువును కలిసి ఆశీస్సులు పొందడం ఎంతో సంతృప్తిని, ఆనందాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా కొవ్వాడ శివాలయం 9వ వార్షికోత్సవం

- వైభవంగా శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణం
- పోటెత్తిన భక్తజనం



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 27..** కాకినాడ రూరల్ మండల పరిధిలోని కొవ్వాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయ 9వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు కొమనపల్లి సాయికిరణ్ శర్మ నేతృత్వంలో వేద పండితులు బులుసు ప్రభాకర్ శర్మ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, భద్రకాళీ వీరభద్ర స్వామి, వల్లి, దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణాలను అత్యంత వైభవంగా జరిపించారు. విశ్వావసు నామ సంవత్సర పాల్గుణ శుద్ధ ఏకాదశి సందర్భంగా ఉదయం 6 గంటలకు స్వామివార్లకు విశేష అభిషేకం, ఉదయం 7 గంటల నుండి స్వామి వార్లకు పల్లకి సేవ గ్రామోత్సవం చేశారు. అనంతరం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి, భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వాళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఆయా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# కోనసీమ తిరుమల వాడపల్లిలో అభివృద్ధి పనులు

- హుండీ ఆదాయం రూ.2.17కోట్లు
- పారదర్శకంగా ఆలయ అభివృద్ధి, ప్రతినెల ఆదాయం లెక్కలు.
- గతంలో కంటె భక్తులకు మెరుగైన సౌకర్యాలు
- ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు పాలక మండల్ సభ్యులు.






**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 27..** కోనసీమ తిరుమల వాడపల్లిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అన్నారు. హుండీ ఆదాయం రూ.2.17కోట్లు రావడం హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆలయ ఆదాయ, వ్యయాల లెక్కలన్నీ పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటూ, నెలకోసారి ఆదాయ, వ్యయాల వివరాలు మీడియా సమావేశంలో తెలపాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బండారు ప్రజలకు, భక్తులకు అన్ని విషయాలు వివరించాలని తెలిపారన్నారు. ప్రస్తుతం రూ.27కోట్ల నిల్వ ఉన్నాయని, రూ.14.45కోట్లు ఎఫ్డీఏల ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనగా 2024 నాటికి బ్యాంకులో ఎఫ్డీఏల రూపంలో రూ.5కోట్లు మాత్రమే ఉన్నాయన్నారు. 23-9-24కి ఆ మొత్తం రూ.6.47కోట్లకు పెరిగిందన్నారు. ఏడాదిన్నరలోనే రూ.27.82కోట్లకు పెరిగిందన్నారు. 2023-24లో నెలవారీ ఆదాయం సైతం రూ.52,51,290లుగా ఉండేదని, 2025-26కు వచ్చేసరికి రూ.1,87,33,329లకు పెరిగిందన్నారు. సుమారు రూ.1.20కోట్ల ఆదాయం పెరిగిందన్నారు. 2026 వ సంవత్సరంలో ఈనెల హుండీ ఆదాయం రూ.2,17,83,350లుగా వచ్చిందన్నారు. గతంలో కన్నా ఆదాయాలు పెరిగాయి. 2023లో కల్యాణానికి రూ.1.44కోట్లు ఖర్చుపెట్టారన్నారు. 2024లో రూ.1.20 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. 2025లో రూ.75 లక్షలు మాత్రమే ఖర్చుచేశామన్నారు. అభివృద్ధి సైతం అప్పటికీ ఇప్పటికీ పోల్చి చూస్తే ఎంతో మార్పు కనిపిస్తుందన్నారు. కోనేరు పనులు పూర్తవుతున్నాయని, వకుళమాత అన్నదాన భవనకేంద్రం మార్చి నెలాఖరుకు పూర్తిచేసి భక్తులకు అందుబాటులో తెచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. రహదారి విస్తరణ పనులు సైతం త్వరలో మొదలవుతాయన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్కల్యాణ్ మంజూరు చేసిన రూ.7కోట్లతో ఏటిగట్టు రహదారి అభివృద్ధి సైతం జరుగుతుందన్నారు. మెర్లపాలెం నుంచి లొల్ల వరకూ ఎమ్మెల్యే సహకారంతో రహదారి అభివృద్ధి జరిగిందన్నారు. వాడపల్లి అనగానే ప్రసిద్ధి క్షేత్రం అని రెండు రాష్ట్రాల్లో వెలుగొందుతుందన్నారు ఎమ్మెల్యే బండారు వాడపల్లి అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని, డిప్యూటి కమీషనర్ నల్లం సూర్యచక్రధర్రావు తోడ్పాటు అందిస్తున్నారన్నారు. పారదర్శకంగా అన్ని అంశాలు ప్రజల ముందు ఉంచాలనే మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న స్వామివారి కల్యాణం అద్భుతంగా నిర్వహిస్తామన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో స్వామివారి వైభవాన్ని ప్రచారం చేస్తున్న మీడియా మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# 12వ పిఆర్సీ కమీషన్ నియమించాలి

- ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మక్కెన శ్రీనివాసరావు డిమాండ్




**పల్నాడు, ఫిబ్రవరి 27, (మనసులో మాట):** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం ఈనెల 26,27 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాత తాలూకా కేంద్రాల వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పిడుగురాళ్ల తాలూకా కేంద్రంలో జిల్లా కార్యదర్శి దమ్మాటి శ్రీనివాసరావు అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి మక్కెన శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సీ ఇస్తానని, పెండింగ్ బకాయిలు చెల్లిస్తానని, సమయానికి కరువు భత్యం విడుదల చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. జులై 2023 నుండి 12వ పిఆర్సీ అమలు కావలసి ఉండగా గడువు ముగిసి 30 నెలల దాటిన నేటికీ కనీసం పిఆర్సీ కమిషన్ను కూడా నియమించకుండా ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని వెంటనే 12వ పిఆర్సీ కమిషన్ను నియమించి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు పై ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతామని ప్రతిపక్ష నాయకుడి హోదాలో చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ముఖ్యమంత్రి హోదాలో సిపిఎస్ రద్దు పై మాట్లాడకపోవడం సిపిఎస్ ఉద్యోగులను దగా చేయడమే అవుతుందన్నారు. ధరల ఇండెక్స్ ప్రకారం ఆరు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే తమాషా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కరువు భత్యాన్ని విడుదల చేయాలి. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లను ప్రజల్లో భాగంగా చూడాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి కిలోమీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల ఉండాలని , గత ప్రభుత్వం నిర్మించిన పేదల కాలనీలలో ఈ ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్ళ సముదాయాలలో కిలోమీటర్ పరిధిలో ప్రాథమిక పాఠశాలు లేని చోట వెంటనే ప్రభుత్వం నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు చల్లంచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు మెమో నంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ వర్తింపజేయాలని, టెట్ నుండి ఇన్ సర్వీస్ టీచర్లను మినహాయించాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించాలని, నెలవారి పదోన్నతులు పునరుద్ధరించాలని, ఈ హెచ్ ఎస్ అన్ని రకాల ఆస్పత్రులలో అన్ని రకాల వ్యాధులకు వర్తింపజేయాలని, కారుణ్య నియామకాలలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, 2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఈ హెచ్ ఎస్ వర్తింపజేయాలని, అన్ని రకాల బకాయిలు వెంటనే చెల్లించాలని, పదవీ విరమణ ప్రయోజనాలు కూడా వెంటనే చెల్లించాలని, పిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ పేమెంట్ల విషయంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా కార్యదర్శి దమ్మాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలల పిల్లలకి మాత్రమే వర్తింపజేయాలని, సబ్జెక్ట్ టీచర్ల కొరతను అధిగమించుటకు నెలవారి పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయులకు యాప్ లు భారాన్ని తగ్గించి బోధనకే పరిమితం చేయాలని, కేజీబీవీ టీచర్లకు ఎం టి ఎస్ వర్తింపచేయాలని, పి.ఎస్ హెచ్ఎం పోస్టులను ఎస్ జి టి లకు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించి ఖాళీలను భర్తీ చేయాలని, మున్సిపల్ పాఠశాలల పర్యవేక్షణకు మునిసిపల్ ఉపాధ్యాయులనే ఎంఈవోలుగా నియమించాలని, పెన్షనర్లకు 70 సంవత్సరాలకు 10 శాతం, 75 సంవత్సరాలకు 15% అడిషనల్ క్వాంటం పెన్షన్ పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం పిడుగురాళ్ల తహసిల్దారు వారికి 44 డిమాండ్లతో కూడిన మెమోరండం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజుపాలెం, బెల్లంకొండ, పిడుగురాళ్ల, మాచవరం మండలాల నుండి నాయకులు నాగాంజనేయులు, రవికుమార్, శ్రీధర్, ఉదయ్ కిరణ్, దివి నాగరాజు, ఆరిఫ్, రామకృష్ణ, హేమకిరణ్, రాయుడు, ఐ.వెంకటేశ్వర్లు, ఆర్ వి నాయక్, సాధినేని శ్రీను, చంద్రశేఖర్, తులసీ, పార్వతి, నారాయణమ్మ, లలిత, భవిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యంతో కూడిన విద్యనభ్యసించి
# ఉన్నత స్థాయి కి ఎదగాలి

- కనిగిరి విశ్వేశ్వరరావు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం



**కోటనందూరు(మనసులో మాట )ఫిబ్రవరి 27..** మంచి నైపుణ్యముతో కూడిన విద్యనభ్యసించి చదువుకున్న గురుకులానికి, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చి మీ భవిష్యత్తు జీవితానికి మంచి పునాదులు వేసుకోవాలని ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావు అన్నారు. కాకినాడ జిల్లా, తుని లోవ కొత్తూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఫేర్వెల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గత సంవత్సరం 2024-25 10వ తరగతి బ్యాచ్ మన గురుకులానికి మంచి పేరు ప్రతిష్టలు రాష్ట్ర స్థాయిలో తీసుకొచ్చారని 100% ఉత్తీర్ణత సాధించి 500 మార్కులు పైబడి 13 మంది సాధించారని వీరు త్రిబుల్ ఐటీ, అగ్రికల్చర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటినరీ కాలేజీల్లో అడ్మిషన్లు పొందారని ఈ సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ మంచి పేరు తెచ్చే విధముగా మంచి ఉత్తీర్ణత సాధించి మీ భవిష్యత్తు జీవితానికి మంచి పునాదులు వేసుకుని జీవితంలో మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని దీవించి, మీరు ఏ స్థాయిలో ఉన్న తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను, చదువుకున్న గురుకులాన్ని మర్చిపోకూడదని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రిన్సిపాల్ ను ఘనముగా సత్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గురుకులం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకునే
# మార్గాలను స్థిరపరచుకోండి

- టి రామకృష్ణ ఎస్ఐ కోటనందూరు

**కోటనందూరు (మనసులో మాట )ఫిబ్రవరి 27..** భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకునే మార్గాలను స్థిరపరుచుకోవాలని కోటనందూరు ఎస్సై టి రామకృష్ణ అన్నారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, అల్లిపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, చదువుపై ఏకాగ్రత, మంచి స్నేహితుల ఎంపిక, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, రోడ్డు భద్రతా నియమాలు మరియు చట్టాలపై ప్రాథమిక అవగాహన గురించి అవగాహన కల్పిస్తూ. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తేనే విజయం సాధ్యమని విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే కోటనందూరు పోలీస్ స్టేషన్ తరఫునుండి ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిత్యము కొనసాగుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అల్లిపూడి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు, లయోలా కాలేజీ ప్రిన్సిపాల్ రామకృష్ణ, మరియు ఇతర ప్రముఖులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆరోగ్యానికి 'ముఖ్యమంత్రి సహాయనిధి' సంజీవని

- మాజీ ఎమ్మెల్యే వర్మ



**పిఠాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 28:** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఒక సంజీవనిలా మారిందని, ఆరోగ్య ఖర్చుల భారంతో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొండంత అండగా నిలుస్తున్నారని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పేర్కొన్నారు. శనివారం కొత్తపల్లి మండలంలో పర్యటించిన ఆయన, వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సుమారు 4 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఇసుకపల్లిలో పంకే లోవరాజు, కాంద్రకోట మరియమ్మలకు, ఉప్పాడలో కుప్పిరి జ్యోతి, చేపల గూరయ్య, కారే సుబ్బలక్ష్మి, రామిశెట్టి హనుమంతులకు, అలాగే అమీనాబాద్కు చెందిన సోదే గోవింద్, కొత్తపల్లికి చెందిన ఆకుల యశ్వంత్ కుటుంబ సభ్యులకు ఈ చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు నిరుపేదల ఇంట్లో పెద్ద కొడుకుగా బాధ్యత వహిస్తూ, 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేస్తూ సంక్షేమాన్ని ప్రజల ముంగిటకు చేరుస్తున్నారని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సురాడ రాజు, అనిశెట్టి సత్యానంద రెడ్డి, సాన రాంబాబు, చంటి రాజు, సీకోటి నానాజీ, బాదిన నాగేశ్వర రావు, ముదదా విగ్నేష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలియో లేని సమాజం గా చూడాలని
# అవగాహన సైకిల్ యాత్ర

- డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మేనేజింగ్ డైరెక్టర్ ట్రస్ట్ హాస్పిటల్



**కోటనందూరు( మనసులో మాట )ఫిబ్రవరి 27..** పోలియోలేని సమాజం గా చూడాలని ప్రజలలో అవగాహన కల్పించడానికి సైకిల్ యాత్ర చేస్తున్నామని రోటరీ 3020 సంస్థ డిస్ట్రిక్ట్ గవర్నర్ మరియు ట్రస్ట్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. ఇచ్ఛాపురం నుండి విజయవాడ వరకు ఉన్న రోటరీ గవర్నమెంట్ ఏరియా లో ఇచ్ఛాపురం నుండి ప్రజలలో పోలియో నిర్మూలన కోసము అవగాహన కల్పిస్తూ సైక్లియాత్ర ప్రారంభించి నేడు కోటనందూరు విచ్చేసిన సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మీడియాతో మాట్లాడుతూ 1985లో పోలియో నిర్మూలన కోసము రోటరీ సంస్థ ప్రామిస్ చేసిందని, అప్పటినుండి పోలియో చుక్కలు చిన్న పిల్లలకు వేస్తూ ఉందని ప్రపంచంలో 99.9% తగ్గిందని, భారతదేశంలో 2014లో పోలియో రహిత భారత్ గా ప్రకటించబడిందని తెలియజేశారు. ఈ వ్యాధి తగ్గింది కదా అని నిర్లక్ష్యం చేస్తే ఇతర దేశాల నుండి మన దేశానికి వ్యాపించి సంవత్సరానికి 2 లక్షల మంది పోలియో వ్యాధి బారినపడే అవకాశం ఉందని, 100% పూర్తిగా తగ్గేవరకు పోలియోపై అవగాహన కల్పిస్తున్నామని ఇచ్ఛాపురం నుండి విజయవాడ వరకు వెయ్యి కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేసి, నిధులు సేకరిస్తూ పోలియోపై అవగాహన కల్పిస్తున్నామని, ఇప్పటివరకు 500 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రాజు, పి మల్లికార్జునరావు, బాబి, పల్లా రామకృష్ణ, నందిక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్ఓ తిప్పేనాయక్ సమావేశం

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 27..** జిల్లా రెవెన్యూ అధికారిపి.తిప్పేనాయక్ అధ్యక్షతన శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఎన్నికల కమీషన్ సూచనల మేరకు జిల్లాలో చేపడుతున్న ఓటరు జాబితా కార్యక్రమాలు, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన, ఫారం 6, 7, 8 పరిష్కారం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-సర్) వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమాలు అన్ని జిల్లాల్లో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా డీఆర్వో తిప్పే నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న 1640 పోలింగ్ కేంద్రాల్లో నేటి వరకు 16,48,436 మంది ఓటర్లుగా నమోదైయ్యారన్నారు. ఓటర్ల జాబితాలోని పేర్లు చేర్పులు, మార్పులు, తొలగింపు, కొత్తగా ఓటు నమోదు వంటి అంశాలపై 2026 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు ఫారం 6, 7, 8 లకు సంబంధించి 1,818 క్లైమ్స్ వచ్చాయన్నారు. వీటన్నింటినీ నిర్దిష్ట సమయంలోగ పరిష్కారించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఓటర్ల సౌలభ్యాన్ని పరిగణలోకి తీసుకుని పునర్వవస్థీకరణ, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. పోలింగ్ నిర్వహణకు అనువుగాలేని కేంద్రాలను అనువైన మరో భవనంలోకి మార్పుకు ప్రతిపాదిస్తామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 1640 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని... హేతుబద్దీకరణ ప్రకారం జిల్లాలో అదనంగా మరో 183 కొత్త పోలింగ్ కేంద్రాలు రానున్నాయని డీఆర్వో తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో త్వరలో స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ప్రక్రియ ప్రారంభం కానున్నదని ఈ ప్రక్రియ జిల్లాలో సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పార్టీలకు సంబంధించిన బూత్ ఏజెంట్లను తప్పనిసరిగా నియమించు కోవాలన్నారు. ఇందుకు బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన బిఎల్ఏ-2 ఫారమ్ లో వివరాల తెలియజేయాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు గదుల సాయిబాబా (టిడిపి), రావూరి వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ సీపీ), అడబాల సత్యన్నారాయణ (జనసేన); చోడిశెట్టి రమేష్ బాబు(భాజపా), సబ్బారపు అప్పారావు (బిఎస్పి); పోలిశెట్టి శ్రీనివాసు (ఐ.ఎన్.సీ); కరణం ప్రసాద రావు (సీపీఎం); నరాల శెట్టి శివ (ఆప్), ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## పెదపూడిలో వైభవంగా జనార్ధన స్వామి దివ్య కళ్యాణం



**పెదపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 27;** పెదపూడి లో ప్రాచీన జనార్ధన స్వామి ఆలయంలో ఏకాదశి సందర్భంగా శుక్రవారం రాత్రి శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ తంగెళ్ల వీర వెంకట సత్య ప్రసాద్ నూకరత్న దంపతులు యజ్ఞకర్తలుగా ఆలయ అర్చకులు పెద్దింటి నరసింహాచార్యులు పెద్దింటి వెంకట గోపాలచార్యులు సుదర్శనం రామ్ గోపాల్ ఆచార్యులు వేణు ఆచార్యులు తదితర ఆచార్య బృందం మేళతాళాలు మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో లక్ష్మీ జనార్ధన స్వామి దివ్య కళ్యాణం నిర్వహించారు. ఈవో వడ్డాది సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన దివ్య కళ్యాణ వేడుకల్లో కూటమి కన్వీనర్ పుట్ట గంగాధర్ చౌదరి, ఆరు మిల్లి అమ్మన్న చౌదరి, ఎలిదిండి సుబ్రమణ్యం, వందలాదిమంది భక్తులు తదితరులు పాల్గొన్నారు



# షాపు పెన్నులు బాదుడుమాకు...

- అక్రమ దారుల వ్యాపారాలకు లాభాలు - రైతు బజార్లో రైతే కనబడడు
- దళార్ల వ్యవస్థ దర్శనం
- ప్రస్తుతం రైతులకన్నా దళారుల సంఖ్య పెరిగి పోయిందనే విమర్శలు..
- దేశానికి రైతే రాజు వెన్నుముక్క అంటారు...
- అయితే రైతు బజార్లో రైతే కరువు....
- దళారుల హవా తో సామాన్య ప్రజల జేబులకు చిల్లు...
- దళారుల వ్యవస్థ ముడుపుల మత్తులో ఎస్టేట్ ఆఫీస్ ఆఫీసుకు దారి కరువు...
- రైతు బజార్లో ఉన్న షాపుల హద్దులు దాటి బయటకు దళారుల షాపులు రోడ్డుకు చేరేను.



కాకినాడ నగర నడిబొడ్డున ఉన్న కాకినాడ రైతు బజార్ సమస్య మరోసారి రాజకీయం, పరిపాలన వర్గాల్లో చర్చనీయాంశం గా మారింది. వచ్చే మార్చి 10వ తేదీ లోపు రైతు బజార్‌ను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి, స్థానిక ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమబాట పట్టాల్సి వస్తుందని ఆంధ్రప్రదేశ్ 93 బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు మాకిరెడ్డి భాస్కర్ గణేష్‌బాబు ప్రభుత్వ యంత్రాంగానికి ఘాటైన హెచ్చరిక జారీ చేశారు.

గత రెండు దశాబ్దాలుగా రైతు బజార్ నిర్వహణ పేరుతో స్థానిక నివాసితులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 1975 మాస్టర్ ప్లాన్ ప్రకారం 80 అడుగుల రహదారిగా గుర్తింపు పొందిన ఈ ప్రాంతాన్ని అనంతరం రైతు బజార్‌గా మార్చి, రహదారిని 40 అడుగులకు కుదించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు, రవాణా అంతరాయం, అత్యవసర సేవలకు అడ్డంకులు ఏర్పడ తున్నాయని విమర్శించారు. ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే చిన్నారులు సురక్షితంగా రాకపోకలు చేయలేని పరిస్థితి నెలకొనడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు.

స్థానిక ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలను జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా స్పందన లేకపోవడం ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోందని ఆరోపించారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన బజార్‌లో నిజమైన రైతు కనబడడంలేదని, దళారులు ఆధిపత్యం చెలాయిస్తున్నారనే ఆరోపణలు మరింత సంచలనం రేపుతున్నాయి. ఎస్టేట్ ఆఫీసర్ కనుసన్నల్లో అక్రమ కేటాయింపులు, చిన్నచిన్న స్థలాలకు భారీ ముడుపులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందని అన్నారు. కనీసం ఎస్టేట్ ఆఫీసర్ ఆఫీసులోకి వెళ్లడానికి కూడా దారి లేని పరిస్థితిలో దళార్ల షాపులు దర్శనమిస్తున్నాయి.. ఎస్టేట్ ఆఫీసర్ తనను ఎవరు ఏమి చేయలేరు నాకు మినిస్టర్ల పలుకుబడి చూపించుకుంటూ వ్యవహార శైలి పలువురులో దుమారం లేపుతుంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో చైర్మన్ బెండ విష్ణు వారానికి ఒక్కసారైనా రైతుబజార్ను సందర్శించి సమస్యలను పరిష్కరించే వారిని దళారి వ్యవస్థ ఆయన చూస్తే భయపడే విధంగా విధి నిర్వహణ నిర్వహించే వారిని పలువురు ప్రశంసించేవారు. ఇప్పటి చైర్మన్ ఇప్పటి వరకు కనీసం రైతు బజార్ రైతు కన్నెత్తి కూడా చూడలేని పరిస్థితిలో ఉన్నారని పలువురు వాపోతున్నారు. ఇక రాజకీయ కోణంలో కూడా ఈ అంశం వేడెక్కింది. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు నియోజకవర్గ పరిధిలో ఉన్న ఈ రైతు బజార్ విషయంలో రూరల్ ఎమ్మెల్యే జోక్యం ఎందుకని ప్రశ్నించడం ద్వారా అంతర్గత రాజకీయ ఉద్రిక్తతలపై కూడా ఆయన సంకేతాలు ఇచ్చారు. ప్రజా సమస్య పరిష్కారం కంటే అధికార, అవినీతి ప్రయోజనాలే ముందున్నాయా? అనే ప్రశ్నలు స్థానిక వర్గాల్లో వినిపిస్తున్నాయి.



మొత్తంగా మార్చి 10ను డెడ్‌లైన్‌గా నిర్ణయిస్తూ, ఆ తేదీ లోపు రహదారి విస్తరణ, ట్రాఫిక్ సదుపాయాల మెరుగుదల, అక్రమ కేటాయింపులపై విచారణ, దళారుల తొలగింపు వంటి చర్యలు తీసుకోకపోతే స్థానిక ప్రజలతో కలిసి భారీ స్థాయిలో ఆందోళన ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమాలు చేపట్టనున్నట్లు భాస్కర్ గణేష్‌బాబు స్పష్టం చేశారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా పరిపాలన ఎలా స్పందిస్తుందో అన్నది ఇప్పుడు కాకినాడ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# ఆదిత్య లో జిల్లా స్థాయి యువ పార్లమెంట్ 2026 సదస్సు



**గండేపల్లి (మనసులో మాట) ఫిబ్రవరి 27..** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో జిల్లా స్థాయి యువ పార్లమెంట్ 2026 సదస్సు ఘనంగా నిర్వహించబడింది అని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. యువతకు ప్రజాస్వామ్య విధానాలపై అవగాహన కల్పించడం, పార్లమెంటరీ విధానాలను తెలుసుకునే అవకాశాన్ని కల్పించడం మరియు జాతీయ అంశాలపై చర్చించేందుకు వేదికగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది అని అన్నారు. డా. ఎం. శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన అనంతరం డా.ఎం.ఎస్. రెడ్డి మాట్లాడుతూ యువ పార్లమెంట్ యువతకు చర్చల్లో పాల్గొని నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకునే అద్భుత అవకాశం అని పేర్కొన్నారు. గత సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేశారు. ఈ సంవత్సరం 306 మంది విద్యార్థులు నమోదు చేసుకో గా, విశ్లేషణ అనంతరం 138 మంది విద్యార్థులను ఎంపిక చేసి చర్చల్లో పాల్గొనేటట్లు చేశారు. ఇటువంటి చర్చలు దేశ నిర్ణయాత్మక ప్రక్రియను బలోపేతం చేస్తాయని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ జిల్లా యువజన అధికారి టి. గోపి మాట్లాడుతూ యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలన్నారు. వికసిత భారత్ యువ పార్లమెంట్ వంటి కార్యక్రమాలలో యువత చురుగ్గా పాల్గొనాలని సూచించారు. రిజిస్ట్రార్ డా. జి. సురేష్, ప్రో వైస్ చాన్సలర్ డా. ఎస్. రమశ్రీ, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా. డి. కిషోర్,డీన్ (అడ్మినిస్ట్రేషన్) శ్రీ వి. సత్యనారాయణ ఇటు వంటి కార్యక్రమాలు బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దుతాయి అని పేర్కొన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమానికి విద్యార్థులను ఎంపిక చేయడానికి డా. పి. రవి కుమార్ (డీన్, స్పోర్ట్స్ & కల్చరల్ అఫైర్స్, డా. బి. ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ, శ్రీకాకుళం), డా. చెల్లె నరేష్ (అసిస్టెంట్ ప్రొఫెసర్ , ఎస్ఆర్కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల, యానాం), ఎం. సత్యనారాయణ (ఎన్జిఒ ప్రతినిధి, కాకినాడ) జ్యూరీ సభ్యులుగా వ్యవహరించారు. అలాగే విశ్వవిద్యాలయం సీనియర్ ప్రొఫెసర్ డా. చి. శివరాం ప్రసాద్ మరియు డా. ఎన్. విశాలాక్షి జ్యూరీ సభ్యులు గా వ్యవహరించారు. ఐదుగురుఉత్తమ విద్యార్థులను ఎంపిక చేసి వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరిగింది తదనంతరం జ్యూరీ సభ్యులకు సన్మానం చేశారు..ఈ కార్యక్రమం నోడల్ అధికారి డా. బి. రాంబాబు ఇతర అధ్యాపకులు డా. ఐ.వి. వీరాంజనేయులు, డా. ఆర్. రఘునాథ్, డా. చి. రామ్ ప్రసాద్, డా. ఎల్. పరిణయ శ్రీ మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైభవంగా వల్లీ దేవసేనా సమేత త్రిముఖి లింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..



**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 27:** పట్టణంలోని రామా థియేటర్ సెంటర్ వద్ద వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత వీర వెంకట కుమార త్రిముఖ లింగేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం (27వ తేదీ) సాయంత్రం స్వామివారి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు.

కైతేపల్లి శ్యామ్ సేవ సుందర్ శర్మ - పద్మావతి దంపతులు, వారి సోదరులు కుమారుల సౌజన్యంతో ఈ కళ్యాణ వేడుక ఘనంగా జరిగింది. అర్చకులు చెరకుపల్లి వెంకటేశ్వర శర్మ, కైతపల్లి శ్యామసుందర్ శర్మ, కైతపల్లి రాజకుమార్ శర్మల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువును నిర్వహించారు. వల్లి దేవసేనా సమేత త్రిముఖలింగేశ్వర స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను నెమలి వాహనంపై ఉంచి నిర్వహించిన కళ్యాణ వేడుకను వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ఉత్సవాల్లో భాగంగా తదుపరి కార్యక్రమాలను ఆలయ అర్చక మేనేజ్‌మెంట్ ప్రతినిధి కైతపల్లి దత్త ప్రసన్న శర్మ తెలియజేస్తూ..

28వ తేదీ శనివారం ఉదయం అభిషేకం, కుంకుమ పూజ. రాత్రి 8 గంటలకు భజన కార్యక్రమం.

1వ తేదీ (ఆదివారం) ఉదయం కుంకుమ పూజ. సాయంత్రం 7 గంటలకు శ్రీ కుమారస్వామి భక్త బృందం సౌజన్యంతో హరికథా కాలక్షేపం.

2వ తేదీ (సోమవారం): ఉదయం అభిషేకం, కుంకుమ పూజ. మధ్యాహ్నం నాగవల్లి, తలంబ్రాలు వేడుక. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు రథోత్సవం. ఈ సందర్భంగా బాణాసంచా వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. 4వ తేదీ (బుధవారం): రాత్రి 8 గంటలకు శ్రీ పుష్ప యాగం నిర్వహించనున్నారు. భక్తులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది.



## ఆదిత్యలో నావికా రక్షణలో కెరీర్ అవకాశాలు పై ఉపన్యాసం

**గండేపల్లి (మనసులో మాట)ఫిబ్రవరి 27..** గండేపల్లి మండలం సూరంపాలెం, ఆదిత్య యూనివర్సిటీ భౌతిక మరియు రసాయన శాస్త్ర విభాగంలో డెఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ విశాఖపట్నంలోని సైంటిస్ట్ - ఎఫ్, డా. కిషోర్ కుమార్ కటికాని అతిథి ఉపన్యాసం నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో చాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. "నావికా రక్షణలో అధునాతన సాంకేతికతలు, విద్యాసంస్థలకు పరిశోధన మరియు అభివృద్ధి అవకాశాలు, సౌకర్యాలు, ఇంటర్న్‌షిప్‌లు మరియు రక్షణ సంస్థలలో కెరీర్ అవకాశాలు" అనే అంశంపై డా. కటికాని సవివరంగా వివరించారు. నావికా రక్షణలో ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, అధునాతన మెటీరియల్స్ వంటి సాంకేతికతల పై వివరించారు. . విద్యార్థులకు డి ఆర్ డి ఓ లో పరిశోధన ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు, ల్యాబ్ సౌకర్యాలు, రక్షణ సంస్థల్లో ఉద్యోగ అవకాశాల గురించి మార్గదర్శకత్వం చేశారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర విభాగాధిపతి డా. జి. చిన్న రామ్ స్వాగతోపన్యాసం చేయగా డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, ప్రో వైస్-చాన్సలర్ డా. ఎ. రమేష్ , ప్రో వైస్-చాన్సలర్ (అకడమిక్స్) డా. ఎస్. రమాశ్రీ , రిజిస్ట్రార్ డా. జి. సురేష్ , అసోసియేట్ డీన్ డా. ఎ. వానతి ,డా. జ్యోతి , డా. రాజశేఖర్ రెడ్డి ప్రసంగించారు. కోఆర్డినేటర్ డా. చిత్రాడ ప్రసాద్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉపాధి శ్రామికులకు మెరుగైన ఉపాధి కోసం శిక్షణ



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 27..** కరప మండలం ఉపాధి హామీ శ్రామికులకు ఫీల్డ్ అసిస్టెంట్ భోగి రెడ్డి వీరబాబు ఆధ్వర్యంలో వాలంటరీ టీచర్ గీసాల లక్ష్మీ,కట్టా లక్ష్మీదేవి నిర్వహిస్తున్న అక్షర ఆంధ్రా ఉల్లాస్ అక్షరాస్యతా కేంద్రాలను ఎంపిడివో శ్రీనివాసరావు సందర్శించి పాఠ్య బోధన చేసి వివరించారు. ఈ సందర్భంగా వయోజన విద్యా శాఖ ఉపసంచాలకులు పసుపులేటి పోశయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ శ్రామికులు చదివి ఏదైనా నైపుణ్య శిక్షణ పొంది ఇంకా మెరుగైన ఉపాధి సాధించాలని సూచించారు. గణాంక సహాయకులు పోలిశెట్టి రాజేష్ అందరూ ప్రతి రోజూ చదవాలని కోరారు. ఏ పీవో ప్రభాకర్ ఎప్పటికప్పుడు కేంద్రాల నిర్వహణ పై పర్యవేక్షణ చేస్తూ అందరూ చదివేలా కృషి చేస్తున్నారన్నారు. అనంతరం కరప మండల పరిషత్ కార్యాలయంలో అక్షర ఆంధ్రా ఉల్లాస్ అక్షరాస్యతా కేంద్రాల నిర్వహణ పై వయోజన విద్యా శాఖ ఉపసంచాలకులు పసుపులేటి పోశయ్య సమీక్ష నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జటావల్లభుల శ్రీ నివాస రావు , ఏ. పి. ఓ ప్రభాకర్, గణాంక సహాయకులు పోలిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలేకుర్రులో ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ధ్వజస్తంభ పున ప్రతిష్ట మహోత్సవాలు



**తాళ్ళరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 27 :** మండల పరిధిలోని పోలేకుర్రు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి నూతన విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విశేష పూజలు ప్రత్యేక హోమాలు నిర్వహించారు. శనివారం ఉదయం నూతన విగ్రహం ధ్వజస్తంభం ప్రతిష్ట చేయనున్నారు. అనంతరం భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆయా కార్యక్రమాలను తిలకించి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాల్సిందిగా కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## నకిలీ టీ పొడి ద్వారా క్యాన్సర్ వ్యాపిస్తుంది

**ఏలూరు ఫిబ్రవరి 27 (మనసులో మాట)..** ఏలూరులో నకిలీ టి పొడి షాపు పై విజిలెన్స్ అండ్ లీగల్ మెట్రాలజీ ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం రాత్రి ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడులలో రకరకాల నకిలీ టి పొడు లున్నాయని అధికారులు టి పొడి ప్యాకింగ్ లన్ని పరిశీలించి తనిఖీలు చేస్తున్నారు,ఇక్కడ గ్రీన్ టీ,డార్జిలింగ్,నీలగిరి, అస్సామ్,సూర్య టి పొడి,వంటి బ్రాశీడ్ లు ఉన్నట్టు అధికారులు గుర్తించి, కొన్నిటిని అధికారులు సీజ్ చేశారు.తనికీలు ఇంకా కొనసాగుతున్నాయి.ఈ రక రకాల పేక్ టీ పొడి కంపినీల పేర్లు సృష్టించి లోకల్ గానే టి పొడులు తయారు చేసి జిల్లాలో హోటల్స్ తో బాటు పట్టణ గ్రామీణ ప్రాంతాలకు ప్యాకింగ్ లలోను ,లూజు గాను హోల్ సేల్ అండ్ రిటైల్ గా విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా మహావీర్ అనే షల్ కంపిని ని సృష్టించి అమాయక ప్రజల ప్రాణాలతో చేలాగాటమాడుతున్నారని ఏలూరు అసిస్టెంట్ ఫుడ్ కమీషనర్ కె వెంకట రత్నం మీడియాకు వివరించారు.ఇటువంటి నకిలీ టి పొడుల తయారీ లో సింథటిక్ కలర్స్ కలపడం ద్వారా ఈ టి పొడి వాడిన ప్రజలు ఎక్కువ శాతం క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని ఫుడ్ అసిస్టెంట్ కమీషనర్ వెంకట రత్నం తెలిపారు,ఈ థాంఖీలలో విజిలెన్స్ సి ఐ డి గంగాభవాని,లీగల్ మెట్రాలజీ సిబ్బంది పాల్గొన్నారు.





# అడబాల సేవలు అభినందనీయం

**కాకినాడ (మనసులో మాట ) ఫిబ్రవరి 27..** వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు నిరంతరాయంగా సేవలు అందిస్తున్న అడబాల రత్న ప్రసాద్ అభినందనీయులని లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ అధ్యక్షులు ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం పురస్కరించుకుని అడబాల రత్న ప్రసాద్ ను శుక్రవారం ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా సమాజ సేవ కి తన జీవితాన్ని అంకితం చేసి పలువురికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. వృద్ధులకు, విభిన్న ప్రతిభా వంతులకు పాదరక్షలు, నూతన వస్త్రాలు పంపిణీ, ప్రతి ఆదివారం ఉచిత వైద్య శిబిరం, ఉచితంగా కుట్టు శిక్షణ ,నిత్య అన్నదానం వంటి కార్యక్రమాలను అడబాల నిర్వహిస్తున్నారని ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, డాక్టర్ శిరీష ,పార్థసారథి, చింతపల్లి సుబ్బారావు, ఎస్ .శ్రీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి వరకూ టెన్త్ విద్యార్థుల నామినల్ రోల్స్ సవరణలకు తుది అవకాశం

**- డీఈఓ కే వాసుదేవరావు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 27:** మార్చి 2026లో నిర్వహించనున్న పదవ తరగతి (ఎస్-ఎస్సీ) పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల నామినల్ రోల్స్‌లో ఉన్న వివరాల సవరణకు ప్రత్యేక అవకాశం కల్పించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కే వాసుదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

**సవరణల గడువు..**

ఈ నెల 28వ తేదీ వరకు సవరణలకు అవకాశం కల్పించబడిందన్నారు. అందులో భాగంగా నేటి వరకూ (శనివారం) చివరి అవకాశమని ఆయన తెలిపారు. విద్యా సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ఏం సవరించుకోవచ్చు?..**

విద్యార్థి పేరు, పుట్టిన తేదీ తదితర వ్యక్తిగత వివరాలలో దొర్లిన తప్పులను సరిదిద్దుకోవచ్చు.

**ఎలా సవరించాలి?..**

ఆధార్‌తో ధృవీకరించిన వివరాలను మాత్రమే యూ-డైస్ ప్లస్ పోర్టల్‌లో అప్డేట్ చేయాలి. ఈ నెల 26 నుండి 28వ తేదీ వరకు రికార్డులు ఇంకా సరిపోలని విద్యార్థులకు మరొక అవకాశం ఇవ్వడం జరిగిందని ఇవ్వనున్నట్లు తెలిపారు. మార్చి చివరి వారం లేదా ఏప్రిల్ మొదటి వారంలో చివరిసారిగా వివరాలు సరిదిద్దుకునేందుకు అవకాశం కల్పించనున్నట్లు సంచాలకుడు ప్రభుత్వ పరీక్షల విభాగం, ఆంధ్రప్రదేశ్, (మంగళగిరి) వెల్లడించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థల అధిపతులు ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి, పాఠశాల రికార్డులు, ఆధార్ వివరాల మధ్య ఉన్న వ్యత్యాసాలను వెంటనే సరిదిద్దాలని సూచించారు. తద్వారా మార్కుల మెమోలు, సర్టిఫికెట్లు, భవిష్యత్తు విద్యా రికార్డుల్లో తప్పులు చోటు చేసుకోకుండా నివారించవచ్చన్నారు. ఆధార్ వివరాలు, పాఠశాల రికార్డుల మధ్య ఏవైనా వ్యత్యాసాలు ఉన్నట్లయితే వాటిని తీవ్రంగా పరిగణిస్తారని, అలాంటి తప్పులకు సంబంధిత విద్యా సంస్థ అధిపతే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కావున జిల్లా లోని ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యా శాఖా ధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుని విద్యార్థుల వివరాలను కచ్చితంగా సరిచూడాలని జిల్లా విద్యాశాఖాధికారి కే వాసుదేవరావు తెలిపారు.

# వైసీపీ ఎమ్మెల్సీలు సోము వీర్రాజుకి క్షమాపణ చెప్పాలి

**- బీజేపీ శ్రేణుల డిమాండు**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 27:** ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్ సోము వీర్రాజుపై వైసీపీ ఎమ్మెల్సీలు ఇజ్రాయెల్, విక్రాంత్, రమేష్ యాదవ్ దురుసు ప్రవర్తనను ఖండిస్తూ రాజమండ్రి క్వారీ మార్కెట్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేవాలయం లాంటి చట్ట సభలలో వైసీపీ ఎమ్మెల్సీల అనుచిత ప్రవర్తన దురదృష్టకరమని దశాబ్దాలుగా సిద్ధాంత ప్రాతిపదికగా పనిచేసిన సోము వీర్రాజు లాంటి వ్యక్తులపై ఇలా ప్రవర్తించడం తీవ్ర ఖండనీయమైన చర్య అని జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అన్నారు. దీనిపై వెంటనే వైసీపీ నాయకులు క్షమాపణ చెప్పాలని.. లేదంటే పార్టీ శ్రేణుల నుంచి ఎదురయ్యే ప్రతి స్పందనకు వైసీపీనే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు మాట్లాడుతూ మేధావుల సభలో చర్చల ద్వారా ప్రజాస్వామ్య యుతంగా జరగాల్సిన ప్రక్రియను వైసీపీ దిగజార్చిందన్నారు. రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో రౌడీ పాలన సాగిందని, ఇప్పుడు కూడా వారు తీరు మార్చుకోకపోతే ప్రజలకు శాశ్వతంగా దూరం కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరు లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సిపల్లి హారిక, అడబాల రామకృష్ణ పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై ఛలో విజయవాడ

**- ఏపీడబ్ల్యూజేఎఫ్ పిలుపు - పోస్టర్ ఆవిష్కరణ**



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 27..** రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యుజేఎఫ్) ఆధ్వర్యంలో మార్చి 4 వ తేది న (బుధవారం) జరగనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ లు పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతుందని వారు తెలిపారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం కాకినాడ యుటిఎఫ్ హోమ్ లో జరిగింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతోపాటు మాజీ అధ్యక్షుడు అధ్యక్షులు అలుమల్లు ఏలియా మాట్లాడుతూ మార్చి 4 వ తేదిన విజయవాడలో జర్నలిస్టుల సమస్యలపై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు అందరూ హాజరై సమస్యల పరిష్కారానికి కదం తొక్కాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తక్షణమే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించుకునేందుకు రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులను నివారించేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. దేశంలో 18 రాష్ట్రాలలో జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం ఉందని, తెలుగు రాష్ట్రాలలో కూడా ఈ అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వైద్య సదుపాయాలను కల్పించాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఇప్పటికే 50 శాతం ఫీజు రాయితీ పలు ప్రాంతాలలో సక్రమంగా అమలు కావడం లేదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రైవేటు విద్యాసంస్థలలో ఉచిత విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు. గతంలో ఇచ్చిన రైల్వే పాసులను పునరుద్ధరించాలని, కార్మిక భీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం చలో విజయవాడ కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ టి. పృథ్వీరాజ్, జిల్లా కమిటీ సభ్యులు వి నానాజీ, సత్య, పుర్రె త్రినాథ్, సురేంద్ర బాబు,కె.సత్యనారాయణ(సత్య) మల్లేశ్వరరావు, మణికంఠ, ప్రవీణ్, లోవరాజు తాతాజీ, హుసేన్, కరుణాకర్, జోజిబాబు, స్టాలిన్, రమణ, రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రలో ఘనంగా ప్రపంచ ఎన్జీవో దినోత్సవం

- ఎన్జీవోలు నిజమైన దేశ సేవకులు నిబద్ధతతో పని చేయాలి
- విశ్రాంత అదనపు ఎస్పీ వీ గోపాలకృష్ణ
- నిజాయితీగా పనిచేసే ఎన్జీవోలుకు గుర్తింపు కరువు పలువురు ఎన్జీవోల ఆవేదన
- ఎన్జీవోల గుర్తింపు పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్దాం: స్వర్ణాంధ్ర నిర్వాహకుడు రాంబాబు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 27:**సమాజం కష్టంలో ఉన్నప్పుడు తక్షణమే ఆదుకునే యంత్రాంగమే స్వచ్ఛంద సేవా సంస్థలని విశ్రాంత అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వీ గోపాలకృష్ణ అన్నారు. లాభాపేక్ష లేకుండా సమాజనీకి సేవలందిస్తున్న వారే నిజమైన దేశభక్తులని ఆయన ప్రశంసించారు. శుక్రవారం ఉదయం స్థానిక లాలా చెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం ప్రాంగణంలో జరిగిన ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం , చర్చా గోష్ఠిలో గోపాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రావులపాలెం కు చెందిన అన్న మినిస్ట్రీస్ అధినేత ఐ కుమార్ అధ్యక్షత వహించారు. పూర్వపు ఉభయ గోదావరి జిల్లాలలోని 36 స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఈ చర్చా గోష్ఠిలో పాల్గొన్నట్లు కార్యక్రమ నిర్వాహకుడు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రపంచ ఎన్జీవో డే ను స్వర్ణాంధ్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, ఎన్జీవోల మధ్య స్నేహపూర్వ వాతావరణం నెలకొల్పి అన్నిటినీ సమన్వయం చేయడం, ఒకరికొకరు పరస్పర సహకారం చేసుకోవడం, వెనకబడిన ఎన్జీవోలుని ప్రోత్సహించడం ఈ సమావేశ లక్ష్యమని రాంబాబు తెలిపారు. త్వరలోనే జిల్లాలో ఉన్న అన్ని ఎన్జీవోలతో సమన్వయం చేస్తూ పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటుకు కృషి చేస్తామని రాంబాబు అన్నారు. ఈ చర్చా గోష్ఠిలో మాట్లాడిన పలువురు ఎన్జీవోలు తమ సాధక బాధకాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమాజ సేవకు నిరంతరం పాటుపడుతున్న స్వచ్ఛంద సేవకులకు ప్రభుత్వం సరైన గుర్తింపు ఇవ్వడం లేదని పలువురి ఎన్జీవోలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా బలమైన వర్గం, రాజకీయ పలుకుబడి ఉన్నవారు, అధికారులను ఆకట్టుకునే వారికే అవార్డులు రివార్డులు అందిస్తూ నిజమైన స్వచ్ఛంద సేవకులను నిర్లక్ష్యం చేయడం పట్ల సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. దశాబ్దాల తరబడి సేవా రంగంలో ఉన్న వారిని తగురీతిలో గుర్తించాలని పలువురు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోల పనితీరు, రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం గురించి చర్చించారు. రాబోయే పుష్కరాల నాటికి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ఎన్జీవోలన్నిటినీ ఒకే తాటి మీదకు తీసుకువచ్చి ఒక పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది .అలాగే ఎన్జీవోస్ డైరెక్టర్నీ ముద్రించాలని సిపి రెడ్డి ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ చింత నాగ గౌరి శంకర్ ప్రసాద్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఎన్జీవోల సంక్షేమం కోసం నిర్వహణకు సంబంధించి పలు తీర్మానాలు సమావేశం ఆమోదించింది. త్వరలోనే జిల్లా అధికారులు కలిసి ఎన్జీవోల సమస్యలపై వినతి పత్రం ఇవ్వాలని సమావేశం నిర్ణయించింది. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరినీ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ తరపున రాంబాబు అతిథులు చేతుల మీదుగా దుశ్శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో అనూప్ కుమార్ జైన్, జహంగీర్, మద్దాల అను, వరద నాగేశ్వరరావు, కే వరలక్ష్మి, బోడపాటి కాంతం, రాజు, అశోక్, అమీర్, వై రవికుమార్ ,వీ కుమారి, సీహెచ్ సుజాత, సతీష్, కేవీఎల్ కుమారి తదితరులు పాల్గొన్నారు.



# కాపులకు అమరావతిలో 500 ఎకరాలు కేటాయించాలి

**- మార్చి 8న రాజమండ్రిలో ఆత్మీయ సమావేశం**

**- కాపు నేత వడ్డి మల్లికార్జున్ ప్రసాద్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 27:** గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రాన్ని దోచుకుని తింటే ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని, రాజధాని పేరుతో అమరావతిని అన్ని విధాలుగా దోచుకుని తింటున్నారని ప్రముఖ కాపు నేత వడ్డి మల్లికార్జున్ ప్రసాద్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వ పాలనలో కాపులకు అందుతున్న సంక్షేమం అంతంత మాత్రమేనని విమర్శించారు. స్థానిక ఏవీ అప్పారావు రోడ్డులో ఉన్న ఆయన నివాసంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వడ్డి మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఈ నెల 8న రాజమహేంద్రవరంలో జరిగే కాపు ఆత్మీయ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఏవీ అప్పారావు రోడ్డులో ఉన్న అర్బన్ కేఫ్‌లో ఆదివారం జరిగే ఈ ఆత్మీయ సమావేశానికి రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అందరూ కాపు నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా హాజరు కానున్నట్టు తెలిపారు. కాపులకు అమరావతి రాజధానిలో 500 ఎకరాల స్థలం కేటాయించాలన్న ప్రధాన అజెండాతో ఈ సమావేశం జరుగుతుందన్నారు. దీనితో పాటు కాపు జేఏసీ ఏర్పాటు, కాపుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా తీర్మానాలు చేస్తామని వివరించారు. రాజధానిలో చాలా మందికి ప్రభుత్వం ఇష్టమొచ్చినట్టుగా వేలాది ఎకరాలు కేటాయిస్తోందని, తమ కాపు సామాజిక వర్గ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని 500 ఎకరాలు కేటాయించాలని తాము డిమాండు చేస్తున్నామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బలీయమైన శక్తిగా ఉన్న కాపులను ఓటింగ్ యంత్రాలుగా వాడుకుంటున్నారే తప్ప వారి సంక్షేమానికి అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. కాపులకు పదవులు ఇచ్చినా వారు అధికారాన్ని చెలాయించకుండా నియంత్రిస్తుండటం ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. మారొక నాయకుడు దేశిరెడ్డి బలరామ నాయుడు మాట్లాడుతూ రాజధాని అమరావతిలో కాపుల వాటాను తేల్చాలని డిమాండు చేశారు. కాపులకు రిజర్వేషన్లు ఇచ్చి బీసీల్లో చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న రెండు పార్టీలు కాపులను కరివేపాకులా వాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ముద్దాల అను మాట్లాడుతూ కాపు జాతి ముద్దు బిడ్డ వడ్డి మల్లికార్జున్ ప్రసాద్ ఆధ్వర్యలో జరిగే ఈ ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాపు ప్రముఖులు తరలి రావాలని కోరారు. కాపుల్లో రాబోయే తరానికైనా రిజర్వేషన్లు అమలు చేస్తే కాపుల అభ్యున్నతికి వీలవుతుందన్న విషయాన్ని పాలకులు గ్రహించాలన్నారు.

# బార్ రద్దు చేయకుంటే ఉద్యమం ఉధృతం

**- బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పట్నాల నియకుమార్**

**- 2వ రోజుకు చేరిన బిఎస్పీ నిరసన దీక్ష**



**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 27:** స్థానిక ఐఎల్టీ జంక్షన్ వద్ద బార్కి ఇచ్చిన అనుమతులు రద్దు చేయకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని బహుజన సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు పట్నాల విజయకుమార్(ఏసు) హెచ్చరించారు. ఇక్కడ బార్ ఏర్పాటును నిరసిస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో మహిళలు చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం రెండవ రోజుకు చేరకున్నాయి. రెండవ రోజు దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి ఏసు మాట్లాడుతూ జన సంచారం ఎక్కువగా ఉండే, పేద వర్గాలు నివసించే ప్రాంతంలో కళ్యాణమండపాన్ని బార్ మార్చడం తగదన్నారు. బార్కి ఇచ్చిన అనుమతులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే ఉద్యమాన్ని జిల్లా స్థాయికి తీసుకువెళతామన్నారు. బిఎస్పీ జిల్లా అడ్వయిజరీ కమిటీ సభ్యులు నక్కా వెంకటరత్నం రాజు, రిపబ్లికన్ పార్టీ కార్మిక సంఘ నాయకులు కోన లాజర్, రాజానగరం బిఎస్పీ నాయకులు కొల్లాట అబ్బులు తదితరులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బార్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ఇప్పటికే ఇక్కడ పేదవర్గాలకు చెందిన కొందరు మద్యానికి బానిసలు అయ్యి ఆయా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని, బార్ను అందుబాటులో పెడితే మరిన్ని కుటుంబాలు ఇబ్బందులు పడతాయన్నారు. తక్షణ బార్ పెట్టే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి శేఖర్, ఐకెఐ భాస్కర్, పల్లవి, శేబుల్ శ్రీను, ఐఎల్టీడి ప్రాంతానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శనివారం 28 ఫిబ్రవరి 2026





# వినయ్ కుమార్‌పై అసత్య ఆరోపణలు ఖండనీయం

### క్షమాపణ చెప్పాలి - ఐసీడీఎస్ అవినీతిని కప్పిపుచ్చే అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

**హిందూపురం, ఫిబ్రవరి 27 (మనసులో మాట)** ధర్మవరం నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వినయ్ కుమార్ పై అసత్య ఆరోపణలు చేసిన ఐసిడిఎస్ పిడి ప్రమీల క్షమాపణ చెప్పాలి అవినీతి కప్పిపుచ్చే అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి అని శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ ఏ సుబ్బరాయుడు హిందూపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐసీడీఎస్ శాఖలో జరుగుతున్న పరిణామాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి అన్యాయం, అవినీతిపై పోరాడే పార్టీ అని ఆయన స్పష్టం చేశారు.పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాకే వినయ్ కుమార్ ఐసీడీఎస్ శాఖలో పీడీ ప్రమీలపై జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఆధారాలతో ఫిర్యాదులు సమర్పిస్తూ పోరాటం చేస్తున్నారని తెలిపారు. అయితే విచారణ పేరుతో కార్యాలయానికి పిలిపించి, దొంగచాటుగా ఫోటోలు తీసి, అనంతరం పీజీఆర్ఎస్ ఫిర్యాదును తప్పుడు సమాచారంతో మూసివేయడం అత్యంత దుర్మార్గమని ఆరోపించారు.గ్రీవెన్స్ విజిట్ చేయాల్సింది అధికారులు అయినప్పటికీ, వినయ్ కుమార్ వెళ్లినట్లు రికార్డులు, బిల్లులు, వోచర్లు పరిశీలించినట్లు చూపించడం మోసపూరిత చర్య అని విమర్శించారు. అధికారులు చేయాల్సిన పనులను వినయ్ చేసినట్లు చూపించడం కేవలం పరిపాలనా తప్పిదం మాత్రమే కాకుండా భారతీయ న్యాయసంహిత చట్టం ప్రకారం మోసం (చీటింగ్), తప్పుడు రికార్డుల సృష్టి (ఫోర్జరీ), ప్రభుత్వ విధుల్లో అవకతవకలు వంటి క్రిమినల్ నేరాల పరిధిలోకి వస్తుందని పేర్కొన్నారు.అలాగే ప్రజా సేవకులు అధికార దుర్వినియోగం చేయడం ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్, 1988 ఉల్లంఘన కింద పరిగణించబడుతుందని తెలిపారు. ఫిర్యాదుదారుడి అనుమతి లేకుండా ఫిర్యాదును ఉపసంహరించుకున్నట్లు నమోదు చేయడం సమాచార హక్కు మరియు పరిపాలనా పారదర్శకత సూత్రాలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. వినయ్ కుమార్‌పై చేసిన అసత్య ఆరోపణలకు సంబంధిత అధికారులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తప్పుడు రికార్డులు సృష్టించిన అధికారులపై బి.ఎన్.ఎస్ సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడంతో పాటు అవినీతికి పాల్పడిన పీడీ ప్రమీలను సస్పెండ్ చేయాలని, ఆర్జెడి స్థాయి స్వతంత్ర విచారణ జరపాలని కోరారు. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కూడా ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రోగులకు మరింత వైద్య సేవలను అందించాలి

### - కలెక్టర్ శ్యాంప్రసాద్



ధర్మవరం ఫిబ్రవరి 27 (మనసులో మాట) ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు మరింత వైద్య సేవలను తప్పక అందించాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు

ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. వైద్యుల హాజరు వివరాలను బయోమెట్రిక్ పద్ధతిలో వారు పరిశీలించారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, వీధిలో నిర్లక్ష్యం వయసే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. మందుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ తప్పనిసరిగా అధికారులు చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణమంతా పరిశుభ్రతతో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తదుపరి కాసేపు చికిత్స పొందుతున్న రోగాలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న భోజనము వైద్యము సిబ్బంది ప్రవర్తన పై వారు పూర్తిగా ఆరా తీశారు. అదేవిధంగా గర్భిణీలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు ఆదేశించారు. ఓపి రోగులకు నాణ్యమైన జాగ్రత్తతో కూడిన వైద్య సేవలు తప్పక అందించాలని వారు తెలిపారు. అత్యవసర సేవలు 24 గంటలు అందుబాటులో ఉండేలా తగిన సిబ్బంది విధుల్లో ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్డిఓ రామసుబ్బయ్య, డిసిహెచ్ఎస్ డాక్టర్ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ తిపేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదొక సువర్ణ అవకాశం

- మార్కెట్ కు ఆదాయంతో పాటు మంచి పేరు తెద్దాం
- ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి పనులతో పాటు వైద్య శిబిరాల నిర్వహణ
- పాలక వర్గ సమావేశంలో ఏ.ఎం.సి చైర్మన్ రాజన్న



**పలమనేరు ఫిబ్రవరి 27 ( మనసులో మాట) :** పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో ప్రస్తుతం పని చేయడం మన అందరి అదృష్టమని ఇదొక సువర్ణ అవకాశంగా ఏ.ఎం.సీ చైర్మన్ రాజన్న పేర్కొన్నారు.ఆ మేరకు స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం పాలకవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆశయాలు, ఆదేశాలకు అనుగుణంగా ఈ మార్కెట్ ను అన్ని విధాల అభివృద్ధి చేసి రాష్ట్రస్థాయిలో మంచి పేరును తీసుకొచ్చేందుకు అధికారులతో కలిసి పని చేద్దామని కోరారు. పట్టణ సమీపంలోని కేటల్ ఫామ్ వద్ద ఏర్పాటు కానున్న మోడల్ మార్కెట్ మన హయాంలో రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. మార్కెట్ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని భవిష్యత్ లో ఎంతోమందికి ఉపాధిని ఇవ్వనున్న ఈ మార్కెట్ ఆదాయాన్ని పెంచే మార్గాలను చేయడంతో పాటు మంచి పేరును తీసుకొద్దామని కోరారు. అందులో భాగంగా పలమనేరు మార్కెట్ యార్డ్ ఆవరణలోని చింతపండు మండీల సమీపంలో రూ.10 లక్షల వ్యయంతో మరుగుదొడ్ల నిర్మాణం, వీ.కోట ఉప మార్కెట్ నందు రూ. 49 లక్షలతో ఏడు వాణిజ్య సముదాయ గదుల నిర్మాణానికి అంచనాలు వేసి మార్కెటింగ్ శాఖ కమిషనర్ కు పంపడం జరిగిందని వివరించారు. అదేవిధంగా త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల వెటర్నరీ హెల్త్ క్యాంప్స్ ను ఏర్పాటు చేయించనున్నట్లు చైర్మన్ సూచించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ దిలీప్ కుమార్ తో పాటు కమిటీ సభ్యులు సెక్రటరీ సంజీవ్ కుమార్ తో పాటు జ్ఞానంబ, భార్గవ్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువను పీఏబీఆర్ తో అనుసంధానం చేయాలి - టిడిపి నాయకులు



**ధర్మవరం ఫిబ్రవరి 27 (మనసులో మాట)..** హంద్రీనీవా కాలవను పీఏబీఆర్ తో అనుసంధానం చేసి, రాప్తాడు, ధర్మవరం , నియోజకవర్గల్లోని 50 చెరువులను నీటితో నింపాలని అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకెళ్లిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు టిడిపి ధర్మవరం నియోజకవర్గం ఇన్ ఛార్జీ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీనగర్ టిడిపి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పత్రిక సమావేశము నందు ధర్మవరం నియోజవర్గం క్లస్టర్ ఇన్ చింతలపల్లి చింతలపల్లి మహేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాలోని అనంతపురం జిల్లాకు సంబంధించి తాగు , సాగునీటి అవసరాల కోసం ఈ 1986 -87 ప్రాంతంలో పీఏబీఆర్ కుడి కాలువ నిర్మాణం చేపట్టడం జరిగింది. అనిఅయితే అది పూర్తి గా నిర్మాణం కాకపోవడంతో నీటి సరఫరా కూడా చేపట్టలేక పోయారు అని తెలిపారు. అందులో భాగంగానే 1994 సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టినప్పుడు అసంపూర్తిగా మిగిలి ఉన్న పీఏబీఆర్ కార్ కుడికాలువ ను పూర్తిగా నిర్మాణం చేపట్టి చెరువులకు నీరు అందించాలని అధికారులను ఆదేశించడం జరిగింది అన్నారు.. అయినా కూడా చెరువులకు పూర్తి స్థాయిలో నీరు అందించలేని పరిస్థితి ... ఆ సమయంలో నీటి కోసం కాలువ గట్ల మీద గ్రామాల రైతులు అనేక మార్లు ఘర్షణలు పడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయి , అలాగే దీనికి ప్రధాన కారణం పీ ఏ బీ ఆర్ నందు పది టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉన్నప్పటికీ కేవలం మూడు నుండి నాలుగు టీఎంసీల నీరు మాత్రమే నిలువ ఉంచడం , అలాగే జిల్లా కేంద్రమైన అనంతపురం పట్టణ నికి తాగునీటి కోసం స్థానిక చెరువుకు నీరు అందించడం వల్ల , పీఏ బీ ఆర్ కుడి కాలువ ద్వారా మండలల్లోని చెరువులకు కనీసం 30 శాతం నీరు అందించ లేని పరిస్థితి నెలకొంది అని తెలిపారు ప్రస్తుతం రాష్ట్రంలో హార్టికల్చర్ అభివృద్ధి చెందుతుందని, రైతులు హార్టికల్చర్ దిశగా ఉంది వెళ్తున్నారని , రైతులు హార్టికల్చర్ దిశగా వెళ్లి అభివృద్ధి చెందాలంటే నీటి వినియోగం తప్పనిసరి అని , కాబట్టి విషయాన్ని టిడిపి ధర్మవరం నియోజవర్గం ఇన్ ఛార్జీ పరిటాల శ్రీరామ్ గారు హంద్రీనీవా సృజల స్రవంతి, పీఏబీఆర్ అధికారులను సమావేశపరిచి చెరువులకు పూర్తిస్థాయిలో ఏ విధంగా నీరు అందజేయగలమో సాధ్య సాధ్యలను పరిశీలించి ప్రణాళికను తయారు చేయాలని సూచించడం జరిగింది అన్నారు. రైతులు అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పి ఏ బీ ఆర్ , హెచ్, ఎన్, ఎస్ కాలువ అనుసంధానాన్ని సంబంధించి ఆదేశాలు రావడంతో ధర్మవరం నియోజకవర్గం రాప్తాడు నియోజకవర్గం ప్రజలతోపాటు రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి అలాగే నేటిపారుదల శాఖ మంత్రి రమానాయుడు తో పాటు ఎమ్మెల్యే పరిటాల సునీత కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య ,జిల్లా మీడియా కోఆర్డినేటర్ కేశగాళ్ల శ్రీనివాసులు, తెలుగు రైతు మండల అధ్యక్షులు కొండారెడ్డి, బత్తలపల్లి అధ్యక్షులు నారాయణరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు రెనాటి శీన, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు సాకే మద్దిలేటి, విజయ్ చౌదరి, అమర సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ పై అవగాహన




**పలమనేరు ఫిబ్రవరి 27( మనసులో మాట) :** స్థానిక ఎస్. వి.సి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ కే పి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్( అనంతపురం) వారి సహకారంతో పిఎం యు ఎస్ హెచ్ ఎ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్స్ అనే అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వెంకటేశులు మాట్లాడుతూ.... ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్స్ నేటి సమాజంలో కీలక పాత్ర పోషిస్తుందని విద్యార్థులు మారుతున్న సాంకేతకతకు అనుగుణంగా నైపుణ్య అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌడేపల్లి సిఐ, సాయి ప్రసాద్, పలమనేరు సిఐ మోహన్ రెడ్డి, వారు మాట్లాడుతూ.... డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని సైపర్ నేరాల నుంచి రక్షణ పొందేందుకు విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎల్ ఆర్ కంపెనీ నుండి రిసోర్స్ పర్సనల్ గా సుభాష్ చంద్ర బోస్, కీర్తనలు పాల్గొని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ అసవర్తనాలు మెషిన్ లెర్నింగ్ డేటా, అనలాటిస్ పరిశ్రమలో ఏ × వినియోగం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నందీశ్వరయ్య, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ షేక్ బెనజీర్, డాక్టర్ ఇ వాసు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

### సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



**పలమనేరు ఫిబ్రవరి 27 ( మనసులో మాట):** పలమనేరు పట్టణంలోని సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్, గుండె,షుగర్ వ్యాధులపై ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమాన్ని సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఏ ఎం ) పలమనేరు నియోజకవర్గం అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఆధునిక జీవనశైలిలో వేగవంతమైన మార్పులు, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒత్తిడి వ్యాయామం లోపం వంటి కారణాల వల్ల గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్, బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ యుగంధర్ తెలిపారు.

ఈ శిబిరానికి ప్రత్యేకంగా బెంగళూరు నగరం నుండి క్యాన్సర్, కార్డియాలజీ (గుండె సంబంధిత), డయాబెటాలజీ (షుగర్) రంగాల్లో నిష్ణాతులైన వైద్య నిపుణులను వచ్చారు. విచ్చేసిన ప్రతి ఒక్కరికి బీపీ, రక్తంలో షుగర్ స్థాయి పరీక్షలు నిర్వహించడమే కాకుండా, అవసరమైన రోగులకు ఉచితంగా ఈసీజీ (ఈసీజీ ) ఎకో (ఈ సి హెచ్ ఓ )పరీక్షలను కూడా నిర్వహించారు. కొంతమందికి ప్రారంభ దశలోనే సమస్యలను గుర్తించి తగిన సలహాలు, సూచనలు చికిత్స అందించారు. అనంతరం డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషి తన జీవనశైలిని మార్చుకుంటున్నాడు. యాంత్రిక జీవన విధానానికి అలవాటు పడుతూ ఆరోగ్యంపై దృష్టి తగ్గిపోతోంది. రోజువారీ పనుల్లో నిమగ్నమై సంపాదనపై మాత్రమే శ్రద్ధ పెట్టడం వల్ల శరీర ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. దానివల్ల గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్, బీపీ, షుగర్ వంటి వ్యాధులు యువతలో కూడా పెరుగుతున్నాయి. ఎప్పుడూ సంపాదనే కాకుండా ఆరోగ్యంపైన కూడా సమానంగా శ్రద్ధ పెట్టాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రాన్ని గుర్తుంచుకోవాలి” అని పేర్కొన్నారు.ఈ శిబిరం ద్వారా సుమారు 220 మంది ప్రజలు లాభపడ్డారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. కొంతమంది రోగులకు ఉన్న సమస్యలు గుర్తించి తక్షణమే తగిన చికిత్స అవసరమని సూచించగా మరికొందరికి జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని వైద్యులు సూచించారు.క్యాన్సర్ వ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయగలమని నిపుణులు తెలిపారు. ధూమపానం, మద్యం సేవనం, కలుషిత ఆహారం, వ్యాయామం లోపం, జన్యుపరమైన కారణాలు వంటి అంశాలు క్యాన్సర్‌కు దారితీస్తాయని తెలిపారు. అలాగే గుండె సంబంధిత వ్యాధులు అధిక కొవ్వు ఆహారం మానసిక ఒత్తిడి, నిద్రలేమి, షుగర్, బీపీ నియంత్రణలో లేకపోవడం వల్ల వస్తాయని చెప్పారు.

షుగర్ (మధుమేహం) వ్యాధి విషయంలో సరైన ఆహారం, నియమిత వ్యాయామం, బరువు నియంత్రణ, వైద్యుల సలహా మేరకు మందులు వాడడం ద్వారా నియంత్రణలో ఉంచుకోవచ్చని అవగాహన కల్పించారు. ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకుంటే భవిష్యత్తులో వచ్చే సంక్లిష్ట సమస్యలను నివారించవచ్చని సూచించారు.ఈ శిబిరం కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే వేదికగా నిలిచింది. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం ఒకసారి పూర్తి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండటం ద్వారా అనేక ప్రాణాంతక వ్యాధులను ముందుగానే గుర్తించి నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ఆసుపత్రి సిబ్బంది, వైద్య బృందం, స్వచ్ఛంద సేవకుల సహకారం విశేషమని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు మరింత సేవ చేయాలని సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం సంకల్పించింది. మొత్తానికి, పలమనేరు పట్టణంలో నిర్వహించిన ఈ ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందన్నారు. ఆరోగ్యమే నిజమైన సంపద అనే సందేశాన్ని ప్రజలకు చేరవేసిన సమాజానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



### కృష్ణమ్మ గారి జీవన ధార ఫౌండేషన్ సహకారంతో

# మహిళకు వీల్ చైర్ వితరణ

**పలమనేరు ఫిబ్రవరి 27( మనసులో మాట):** కృష్ణమ్మ గారి జీవనధార ఫౌండేషన్ సహకారంతో రూరల్ మండలంలోని తవడపల్లి గ్రామానికి చెందిన పవిత్రమ్మకు డాక్టర్ జనార్ధన్ వీల్ చైర్ ను వితరణంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణమ్మ గారి జీవనధార ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ జనార్ధన్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల దినోత్సవంగా సందర్భంగా తమ సంస్థ ఆధ్వర్యంలో గత ఆరు నెలలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇంకను పేద ప్రజలకు ఆరోగ్యపరంగా తమ సంస్థ ద్వారా సేవలు అందిస్తామన్నారు. అనంతరం శివాలయ చైర్మన్ మురళీకృష్ణ, బ్రహ్మయ్య, పుష్పాల వెంకటేశ్వర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ మురళీకృష్ణ, బ్రహ్మయ్య, కోటి, పుష్పాల వెంకటేశ్వర్లు, చరణ్,మొగిలప్ప, రమేష్, వరదరాజులు, లక్ష్మీనారాయణ, రంగనాయకులు, మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ పెన్షన్లు పంపిణీ చేయడమే మా ధ్యేయం..

### - డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశులు




**ధర్మవరం ఫిబ్రవరి 27 (మనసులో మాట)..** అర్హులైన వారందరికీ పెన్షన్లను పంపిణీ చేయడమే మా ధ్యేయము అని డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశులు, పరిపాలన అధికారి అబ్దుల్ నబీ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎంపీడీవో కార్యాలయంలో 14 సచివాలయాలలోని పంచాయతీ కార్యదర్శులకు సంక్షేమ సహాయకులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 1వ తేదీ కు ముందే అనగా ఫిబ్రవరి 28వ తేదీనే ఉదయం 6:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. 120 మంది సచివాలయ ఉద్యోగులచే 6,722 మంది పింఛన్దారులకు రెండు కోట్ల 96 లక్షల 79 వేల,500 పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ దారులు ఎవరికి కూడా లంచం ఇవ్వరాదని, అలా ఎవరైనా అడిగితే మా దృష్టికి వెంటనే తీసుకొని వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కావున మొదటి రోజే సచివాలయ ఉద్యోగులందరూ కూడా 95 శాతముపెన్షన్లు పంపిణీ చేయాలని వారు ఆదేశించారు.

# ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్



**ధర్మవరం ఫిబ్రవరి 27 (మనసులో మాట)..** జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24–7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ధర్మవరం పట్టణం మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోదామును రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఇన్‌ఛార్జ్ఆర్డీవోరామసుబ్బయ్య ,మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొలకలూరి పురస్కారాల ప్రధానోత్సవం



పలమనేరు ఫిబ్రవరి 27 ( మనసులో మాట):హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో గురువారం రాత్రి జరిగిన కొలకలూరి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో కవి, రచయిత, విమర్శకులు పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజి ‘ఏకలవ్య కాలనీ ఎరుకల జీవన గాథలు‘ కథా సంపుటికి గాను కొలకలూరి భాగీరథి కథానిక పురస్కారాన్ని అందుకున్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం. కుమార్, తెలుగు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదొండ నిత్యానందరావు,శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ కొలకలూరి ఇనాక్, ద్రావిడ విశ్వవిద్యాలయ మాజీ వైస్ ఛాన్సిలర్ ఆచార్య కొలకలూరి మధు జ్యోతి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. ఇదే కార్యక్రమంలో కొలకలూరి భాగీరథి కథానిక పురస్కారాన్ని శ్రీమతి స్వర్ణ కిలారి, కొలకలూరి విశ్రాంతమ్మ నవలా పురస్కారాన్ని బి.నాగ శేషు, శ్రీ కొలకలూరి రామయ్య విమర్శనా పురస్కారాన్ని కెంగార మోహన్ ,ఎంవి రామిరెడ్డి అందుకున్నారు. ఈ సాహిత్య కార్యక్రమంలో ఆచార్య కొలకలూరి సుమకిరణ్ తదితర రచయితలు పాల్గొన్నారు.ఎరుకల జీవితాల్లోని జీవన వాస్తవికతని, ఉద్వేగాలను, సంఘర్షణలను కళ్ళకు కట్టినట్టుగా తన కథల్లో పలమనేరు బాలాజి చిత్రీకరించారని సాహితీవేత్తలు ప్రశంసించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శనివారం 28 ఫిబ్రవరి 2026


# కేపీహెచ్‌బీ వేలంలో రికార్డు ధరలు!

**గజం భూమి ధర రూ.2.65 లక్షలు**

**హౌసింగ్ బోర్డుకు రూ.24.26 కోట్ల ఆదాయం**

**రియల్ ఎస్టేట్ రంగంలో కేపీహెచ్‌బీ సంచలనం**




**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన ఆస్తుల వేలం సరికొత్త రికార్డులు సృష్టించింది. ఈ వేలంలో గజం భూమి ధర గరిష్టంగా రూ.2.65 లక్షలు పలకడం విశేషం. మొత్తం నలభై మంది బిడ్డర్లు పాల్గొన్న ఈ ప్రక్రియ ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.24.26 కోట్ల భారీ ఆదాయం సమకూరింది. ధర్మారెడ్డి కాలనీలోని నాలుగు ఓపెన్ ప్లాట్లతో పాటు సంపూర్ణం అపార్ట్‌మెంట్‌లోని ఎనిమిది ఫ్లాట్లను అధికారులు విక్రయించారు.

గజం భూమికి కనీస ధర రూ.1.30 లక్షలుగా నిర్ణయించగా.. పోటీ పెరగడంతో రెట్టింపు ధర నమోదైంది. అలాగే పద్నాలుగు వందల చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న ఒక్కో ఫ్లాట్ గరిష్టంగా రూ.1.10 కోట్లకు అమ్ముడుపోయింది. మౌలిక వసతులు, మెట్రో సౌకర్యం ఉండటంతో కేపీహెచ్‌బీ ప్రాంతానికి భారీ డిమాండ్ ఉందని అధికారులు తెలిపారు. నగరంలో రియల్ ఎస్టేట్ మార్కెట్ ఏ స్థాయిలో ఉందో ఈ వేలం నిరూపించింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

**బకాయిలు కోసం రూ.745 కోట్లు విడుదల**

**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా బకాయిలు విడుదలయ్యాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిల విషయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఆయన ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు రూ.745 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత పెండింగ్ బిల్లులను విడతల వారీగా క్లియర్ చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన రూ.745 కోట్లతో ఉద్యోగులకు పెద్ద ఊరట లభించినట్లయింది. కేవలం ఉద్యోగులకే కాకుండా, గ్రామాల్లో అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వం అదనంగా రూ389 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ నిధుల విడుదల ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతం కావడంతో పాటు, ఎంతోమంది ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని అంటున్నారు.

# మెడికల్ సీట్ల పేరుతో వందమందికి మోసం

**ఇద్దరు కేటుగాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** మెడికల్ సీట్లు ఇప్పిస్తామని చెప్పి దాదాపు 40 లక్షల రూపాయలు మోసం చేసిన ఘటన కుత్బుల్లాపూర్, పేట్ బాషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శుక్రవారం మోసానికి పాల్పడిన ఇద్దరు కేటుగాళ్లను పేట్ బాషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. జీడిమెట్ల విలేజ్ లోని ఓ బాధితుని ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు ఎస్.హెచ్ఓ తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులు అర్విండ్ రావు(40), న్యూఢిల్లీ, వెంకటరావు(58) హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. దేశవ్యాప్తంగా నీట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులే టార్గెట్ గా దాదాపు 100 మందిని మోసం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. దాదాపు 2 కోట్ల50 లక్షలకు పైగా మోసం చేసినట్టు పోలీసుల వెల్లడించారు. నిందితుల నుంచి నకిలీ అలాట్‌మెంట్ లెటర్స్, ఐడీలు, నకిలీ ఒప్పందపత్రాలు, 4 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు.

# దేశ ఆర్థిక వ్యవస్థలో మార్పు

**7.8శాతం వృద్ధి రేటు నమోదు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** 2025-26 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో దేశ ఆర్థికవ్యవస్థ 7.8 శాతం వృద్ధి రేటు నమోదు చేసింది. గతేడాది 7.4శాతం కన్నా పెరిగినట్లు కేంద్రం శుక్రవారం తెలిపింది. నూతన జీఎస్టి సిరీస్ ప్రకారం ఆర్థిక అంచనాల కోసం 2022-23ని బేసిక్ ఇయర్‌గా తీసుకున్నట్లు తెలిపింది. గతంలో ఇది 2011-12గా ఉండేది. ప్రస్తుత సంవత్సరంలో స్థూల జాతీయోత్పత్తి (జీడిపి) 7.6శాతంగా అంచనా వేసినట్లు గణాంకాల మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ తెలిపింది. గతేడాది జనవరిలో అంచనా విడుదలైన అంచనాల ప్రకారం.. ఇది 7.4శాతంగా ఉంది. 2025-26 జులై-సెప్టెంబర్ కాలానికి వృద్ధి రేటును 8.2శాతం నుండి 8.4శాతానికి పెంచారు. అయితే మొదటి త్రైమాసికంలో వృద్ధి రేటును 7.8శాతం నుండి 7.6శాతానికి తగ్గించారు.

# క్యాన్సర్ నివారణ దిశగా..

**హైదరాబాద్,ఫిబ్రవరి27:** సర్వైకల్ కేన్సర్ నివారణెలి లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ చేపట్టనున్నారు. కింగ్ కోఠి డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌లో శనివారం ఉదయం 11 గంటలకు వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు ఆరోగ్యశాఖ తెలిపింది.

# చిలకూరు పూర్వ ప్రధానార్చకులు సౌందర్ రాజన్ కన్నుమూత

**మృతికి పలువురు ప్రముఖులు సంతాపం**



**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** చిలుకూరు బాలాజీ ఆలయ పూర్వ ప్రధాన అర్చకుడు సౌందర్ రాజన్ (90) కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యల కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. శుక్రవారం చిలుకూరులోని నివాసంలో కన్నుమూశారు. ఈ మేరకు ఆయన తనయుడు, ఆలయ ప్రస్తుత ప్రధాన అర్చకుడు రంగరాజన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఈ ప్రసిద్ధ ఆలయాన్ని సౌందర్ రాజన్ ఎంతో కాలం క్రమశిక్షణతో, సేవానిరతితో నిర్వహించారు. భక్తులతో మమేకమై స్వామి వారి ప్రసాదాన్ని, సేవా విధానాన్ని ఎంతో ప్రశాంతంగా వివరించేవారు. వీసా దేవుడిగా చిలుకూరి ఆలయాన్ని ఆయన ప్రసిద్ధి పొందేలా చేశారు. ఇక్కడ భక్తులందరికీ ఒకేతరహా దర్శనంతో అవకాశ కల్పించారు. హుండీ లేకుండా చేశారు. భక్తులు నేరుగా దర్శనం కలిగించుకునేలా ఆలయాన్ని తీర్చిదిద్దారు. అలాగే ఆలయాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నించినా కోర్టుల ద్వారా దివంగత సౌందర్ రాజన్ పోరాడి అడ్డుకున్నారు. ఇకపోతే సౌందర్ రాజన్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కామర్స్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. సుదీర్ఘ కాలం ప్రొఫెసర్‌గా, తరవాత ఆయన ఉస్మానియా వర్సిటీ రిజిస్ట్రార్‌గా కూడా పనిచేసి రిటైర్ అయ్యారు. తరవాత వంశపారంపర్య ఆలయ అర్చకవృత్తిలో స్థిరపడ్డారు. ఆయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. సమాచారశాఖ మాజీ కమిషనర్ కెవి రమణాచారి, తెలంగాణ శ్రీవైష్ణవసంఘం ప్రతినిధులు కూడా సంతాపం తెలిపారు.

## దోమల నివారణ, శానిటేషన్‌పై

# ప్రత్యేక దృష్టి

**కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన**

**హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు**

**అవసరమైతే కిచన్‌లలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పరిశీలన**

**మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 27 :** శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశంచేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిసూచన చేశారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హోటల్స్ లోని కిచెన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

# లొంగిన మావోయిస్టులకు అండ

- రివార్డులు త్వరగా అందచేస్తాం
- లొంగిన నేతలతో సిఎం రేవంత్ భేటీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** మావోయిస్టుల అగ్రనేతలతో రేవంత్‌రెడ్డి శుక్రవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని పలకరించారాయన. మావోయిస్టుల పునరావాసంపై హామీ ఇచ్చారు. లొంగిపోయిన మావో నేతలపై ఉన్న రివార్డును వెంటనే అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అనుమతిస్తే జైల్లో ఉన్న మావోయిస్టులను కలుస్తామని మావోయిస్టు నేతలు పేర్కొన్నారు. అలాగే , లొంగిపోయిన మావోయిస్టుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లొంగిపోవ టానికి చొరవ చూపిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కి మావోయిస్ట్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. చట్టప్రకారం పునరావాసం, రక్షణ పరమైన సహకారం తమ ప్రభుత్వం అందిస్తుందని భరోసా కల్పించారు. మావోయిస్టుల లొంగుబాటుపై తెలంగాణ అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలిపారు. మావోయిస్టులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు బాగున్నాయని మావోయిస్టులు అన్నారు. ఈ ప్రభుత్వ లొంగుబాటు పాలసీ బాగుందని సీఎంకు మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ తెలిపారు. తమ భవిష్యత్ ప్రణాళికలపై సీఎం రేవంత్‌రెడ్డికి మావోయిస్టు అగ్రనాయకులు వివరించారు.

# అభివృద్ధిపైనే మా ఫోకస్

- ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం
- మంత్రి పొన్నం ప్రభాకర్
- 'జీఐ ఆన్ వీల్స్' ప్రారంభోత్సవంలో రాజకీయ విమర్శలకు కౌంటర్
- వారసత్వ సంపదపై కాంగ్రెస్ ముద్ర




**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** తెలంగాణలో గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన సాంస్కృతిక వారసత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పునరుజ్జీవింపజేస్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఎంజీబీఎస్ వద్ద 'జీఐ ఆన్ వీల్స్' బస్సులను గవర్నర్‌తో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలను తిప్పికొడుతూ, తమ ప్రభుత్వం కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కళాకారుల ఆర్థికాభివృద్ధి కోసం పనిచేస్తోందని నిరూపించామన్నారు.

**బీఆర్ఎస్ నేతలకు కౌంటర్:**

బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారంపై స్పందిస్తూ.. "బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నామన్నది కేవలం అబద్ధం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. మా దృష్టి అంతా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపైనే ఉంది" అని మంత్రి కుండబద్దలు కొట్టారు. గత ప్రభుత్వ హయాంలో గాలికి వదిలేసిన జీఐ (భౌగోళిక గుర్తింపు) ఉత్పత్తులను ఇప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, ఆర్టీసీ బస్సుల ద్వారా వాటికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారుస్తున్నామని తెలిపారు.

**వారసత్వంపై 'హస్తం' ముద్ర:**

తెలంగాణ అస్థిత్వానికి ప్రతీకలైన పోచంపల్లి, నిర్మల్, కరీంనగర్ కళలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని మంత్రి వివరించారు. గవర్నర్ దూరదృష్టితో రూపొందించిన ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఇది కేవలం బస్సుల ప్రదర్శన మాత్రమే కాదని, గ్రామీణ కళాకారుల కుటుంబాల్లో వెలుగులు నింపే ప్రయత్నమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అటు సాంస్కృతిక గుర్తింపును, ఇటు ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతిపక్షాల విమర్శలకు తమ పనితీరుతోనే సమాధానం ఇస్తున్నామని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# బీఆర్ఎస్ ఓటమి స్వయంకృతపరాధమే

## లిక్కర్ కేసుతో ఓటమి అన్నది బోగస్

## కేటీఆర్ ట్వీట్‌పై మండిపడ్డ కవిత

**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** ఢిల్లీ మద్యం కేసు కారణంగానే బీఆర్ఎస్ ఓటమి చెందిందని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. స్వయంకృతంతో ఓడిపోయిన వారు ఇప్పుడు ఈ కేసే కారణమని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మద్యం కేసులో తన తప్పు తేలకుండానే వ్యక్తిత్వ హననం చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెల్లడైన తర్వాత ఎక్స్‌లో తన అన్న కేటీఆర్ పెట్టిన పోస్టు చూశానని, నాపై పెట్టిన కేసు వల్లే బీఆర్ఎస్ ఓడిందనట్లుగా ఆయన పోస్టు చేశారని అన్నారు. బీఆర్ఎస్ నేతలను నేను సూటిగా ప్రశ్నిస్తున్నా. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి నేను కారణమా? ప్రజలకు ఇళ్లు ఇవ్వకపోవడం బీఆర్ఎస్ ఓటమికి కారణం. ఉద్యోగాలు ఇవ్వకపోవడం కారణం. అభ్యర్థులను మార్చకుండా దోపిడీదారులకే మళ్లీ టికెట్లు ఇవ్వడం కారణం. అన్నిటికంటే ముఖ్యంగా మీ అహంకార ధోరణెళి పార్టీ ఓటమికి కారణం అంటూ ఏకి పారేశారు. ఇవాళ కోర్టు తీర్పును మీకు అనుకూలంగా మార్చుకొని మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ఓటమిని నా మెడలో వేయాలని చూడటం కరెక్ట్ కాదు. కేటీఆర్.. ఇప్పటికైనా మీరు ప్రజల తీర్పును గౌరవించాలని అన్నారు. నేను కడిగిన ముత్యంలా వస్తానని అన్నారు. అలాగే తీర్పుతో రుజువు అయ్యిందన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు క్లీన్‌చిట్ ఇస్తూ వచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'మద్యం కుంభకోణం పేరుతో దిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చారు. ఈ కుంభకోణం కారణంగానే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైంది. ఇవాళ కవితకు అనుకూలంగా వచ్చిన తీర్పుతో న్యాయం జరిగింది. ఇదే విధంగా మా నాయకులపై పెట్టిన ప్రతి కేసు రాజకీయ కక్షలో భాగమే. నిజాలు బయటకు రానంత కాలం కాంగ్రెస్, భాజపా దుష్ప్రచారాలను చూస్తూనే ఉంటాం అని పేర్కొన్నారు.

# పేదల ఇండ్లు కట్టేది మోదీ.. కూల్చేది రేవంత్ రెడ్డి

## కూల్చివేతలు ఆపకపోతే ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చేస్తారు

## 'రైతు భరోసా' బాకీ రూ. 27 వేల కోట్లు ఎక్కడ?

## కేంద్ర మంత్రి బండి సంజయ్ నిప్పులు

## కాళేశ్వరం విచారణపై సీఎంకు బహిరంగ సవాల్



**కరీంనగర్, ఫిబ్రవరి 27:** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు నిర్మించి పేదలకు అండగా నిలుస్తుంటే, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం పేదల ఇండ్లను కూల్చడంలో పోటీ పడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం కరీంనగర్‌లోని 51వ డివిజన్‌లో రూ. 16 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పేదలు అప్పోసప్పో చేసి కట్టుకున్న ఇండ్లను కూల్చడం దుర్మార్గమని బండి సంజయ్ మండిపడ్డారు. "ఇండ్లు కట్టేటప్పుడు అభ్యంతరం చెప్పని అధికారులు, ఇప్పుడు కూల్చడానికి ఎలా వస్తారు? రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకోకపోతే, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చివేసే రోజు దగ్గర్లోనే ఉంది" అని హెచ్చరించారు. కూల్చివేతలను వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌ను మించిపోయారని ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత 'రైతు భరోసా' వేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కాళేశ్వరం అవినీతిపై విచారణ జరిపించే దమ్ము రేవంత్ రెడ్డికి లేదని, ఆ విషయం ఒప్పుకుంటూ కేంద్రానికి లేఖ రాస్తే.. తామే విచారణ చేపట్టి బాధ్యులను శిక్షిస్తామని సవాల్ విసిరారు. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు రెండూ ఒక్కటేనని, మున్సిపల్ ఎన్నికల్లో పదవులు పంచుకున్న ఈ రెండు పార్టీలు ఇప్పుడు విడిపోయినట్లు డ్రామాలాడుతున్నాయని విమర్శించారు. "ముస్లిం అంటే కాంగ్రెస్ అని సీఎం చెప్పారు కదా, మరి ఓవైసీతో ఎక్కడ చెడిందో ప్రజలకు చెప్పాలి" అని డిమాండ్ చేశారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావివ్వనని, కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొచ్చి కరీంనగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ భండారి వేణు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్‌లో విద్యావేత్తలేరీ?



- విద్యావేత్తలే లేని కమిటీ నివేదికతో సాధించేదేమిటి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి27(ఆర్ఎన్ఎ): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్‌లో అనుభవమున్న విద్యావేత్తలు లేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్‌లో స్కూల్ పిల్లలకు గానీ, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై హరీష్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు విద్యావేత్తలే లేని కమిటీని వేసి, వారితో విద్యా విధానంపై నివేదిక ఇప్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఎక్కడ అని ప్రశ్నించారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు మినహా, ఎడ్యుకేషన్ లో పీహెచ్‌డీ చేసిన వాళ్లు కానీ, స్కూల్ సిలబస్ తయారీలో, కోర్ సైన్స్ సబ్జెక్టుల్లో పట్టున్న వాళ్లు కానీ ఈ కమిటీలో ఒక్కరైనా లేరని పేర్కొన్నారు. ఈ కమిటీ చైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అని పైగా ఆయనొక ఇంజనీర్ అని అన్నారు. ఆఫీసులు నడపడం వేరు. చదువులు చెప్పడం వేరు. పరిపాలనలో అనుభవం ఉన్నంత మాత్రాన. పిల్లల సైకాలజీ, పాఠాలు చెప్పే పద్ధతుల మీద పూర్తి అవగాహన ఉన్నట్టా. తెలంగాణ విద్యా భవిష్యత్తును మార్చేంత అర్హత, నైపుణ్యం ఈ కమిటీకి ఉందని మీరు నిజంగానే నమ్ముతున్నారా అంటూ ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్‌లో విద్యావేత్తలు, అనుభవం ఉన్న టీచర్లు, పిల్లల మనస్తత్వం తెలిసిన చైల్డ్ సైకాలజిస్టులు, సబ్జెక్ట్ నిపుణులు లేకుండానే రాష్ట్రానికి ఏకంగా ఒక కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచన మీకే దక్కుతుందని పేర్కొన్నారు.సిలబస్ ఎలా ఉండాలి, బోధనా పద్ధతులు ఎలా ఉండాలి అనేది గ్రౌండ్ లెవెల్లో పాఠాలు చెబుతున్న సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ కు తెలుస్తుంది కానీ.. అసలు ఆ సంబంధమే లేని అధికారులకు, వేరే రంగాల వారికి ఎలా తెలుస్తుందని నిలదీశారు. విద్యావ్యవస్థ మీద కనీస అవగాహన లేకుండా, అర్హత లేని వారితో ప్రయోగాలు చేయడం అంటే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని అన్నారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి ఎంత నిర్లక్ష్యంగా గాలికి వదిలేశారో చెప్పడానికి ఈ కమిటీ ఏర్పాటే ఒక ఉదాహరణ అని విమర్శించారు. కొత్త విద్యా విధానం విషయంలో తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పారదర్శకతను కోరుకుంటున్నారని తెలిపారు. గడిచిన రెండేండ్లుగా విద్యాశాఖను గాలికి వదిలేసి, సబ్జెక్ట్ తెలిసిన విద్యావేత్తలకు ఈ బాధ్యత అప్పగించకుండా, సంబంధం లేని వారితో కమిటీ వేసి కాలయాపన చేసి ఏం సాధించినట్లని ఆరోపించారు. వేసిన కమిటీ ఎంత గొప్పగా ఉంటే, వారిచ్చిన నివేదిక ఇంకెంత గొప్పగా ఉంటుందో అర్థమవుతున్నదని, విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించే నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

# రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది

- రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ బీఆర్ఎస్ వెనకే : కేటీఆర్
- పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం



**హైదరాబాద్, ఫిబ్రవరి 27 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, ఫ్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

- కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఆనాడే చెప్పా
- కష్టకాలంలో అండగా నిలిచి వారిందరికీ కృతజ్ఞతలు
- ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం



**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న దిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు క్షోభ అనుభవించాం. విపక్షాలను వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మే-రకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు. లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. నా తల్లిదండ్రులు, అత్తామామలు మాకు అండగా నిలిచారు.. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని టా÷-గ్గ్÷ట్ చేయడానికే ఈ కేసు పెట్టారు.. నన్ను మూడేళ్ల పాటు నానా మాటలు అన్నారు.. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది.

# అవగాహన లేకుండా మాట్లాడొద్దు.. బండి

## కోర్టు తీర్పు మేరకే కూల్చివేతలు

## సంజయ్‌కు మంత్రి పొన్నం కౌంటర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన ఆరోపణలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి న్యాయస్థానాల తీర్పులను కించపరిచేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన, కూల్చివేతలు, నిధుల విడుదల మరియు రైతు భరోసాపై బీజేపీ వైఖరిని ఎండగట్టారు. "హైకోర్టు, సుప్రీంకోర్టులు సదరు స్థలం ప్రభుత్వానిదే అని స్పష్టం చేశాక, అక్కడ ఉన్న అక్రమ కట్టడాలను తొలగించడం జరుగుతోంది. న్యాయస్థానాల పట్ల గౌరవం ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడరు. బండి సంజయ్‌కు బహుశా ఈ విషయంపై అవగాహన లేకపోయి ఉండవచ్చు. జిల్లా కలెక్టర్ ద్వారా కోర్టు తీర్పు కాపీలను ఆయనకు పంపిస్తాం, అవి చదివిన తర్వాత మాట్లాడితే మంచిది" అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తాము వ్యక్తిగతంగా ఎవరికీ వ్యతిరేకం కాదని, కేవలం చట్టం తన పని తాను చేసుకుపోతోందని స్పష్టం చేశారు. రైతు భరోసాతో పాటు ఎన్నికల హామీలన్నింటినీ విఫలం కాకుండా అమలు చేస్తున్నామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఇక ఢిల్లీ మద్యం కేసు తీర్పుపై స్పందిస్తూ.. "రాజకీయ కక్ష సాధింపు ధోరణిలో బీజేపీది పైచేయి. అక్కడ కేజ్రీవాల్, ఇక్కడ కవితలపై కక్షగట్టారు. కవితకు కోర్టులో క్లీన్ చిట్ వచ్చినా, ప్రజల్లో ఒక అపవాదు మాత్రం ఉంది. దానికి సంబంధించి భవిష్యత్తులో ప్రజలే తీర్పు చెప్తారు" అని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుండి కేంద్రానికి వెళ్తున్న పన్నుల నిధులు మరియు తిరిగి రాష్ట్రానికి వస్తున్న వాటాపై బీజేపీ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



# అదనపు కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్లు

- ఏసీఎల్బీ అబ్దుల్ హమీద్‌కు అధికారుల మర్యాదపూర్వక భేటీ
- పట్టణాల అభివృద్ధి, పారిశుద్ధ్యంపై అధికారులతో చర్చ
- సమన్వయంతో పనిచేసి ప్రజలకు సేవలు అందించాలని సూచన



**మనసులో మాట - సిద్దిపేట**

సిద్దిపేట జిల్లా నూతన అదనపు కలెక్టర్ (ఏసీఎల్బీ)గా బాధ్యతలు స్వీకరించిన అబ్దుల్ హమీద్‌ను జిల్లాలోని పలు మున్సిపాలిటీల కమిషనర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్, హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్.. అదనపు కలెక్టర్‌కు పూల మొక్కలు అందజేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై అదనపు కలెక్టర్ అధికారులతో ఆరా తీశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. పట్టణాల సమగ్ర అభివృద్ధికి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా పరిపాలనను మరింత పటిష్టం చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్లు పేర్కొన్నారు. నూతన అదనపు కలెక్టర్ సారథ్యంలో పట్టణాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రైవేట్ స్కూళ్ల దోపిడీని అరికట్టాలి


- ఎంఈవో కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ నిరసన
- నిబంధనలు మీరితే చర్యలు తప్పవు: సామిడి వంశీ



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 27 (మనసులో మాట):** రానున్న విద్యా సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ హయత్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయ సిబ్బందికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. హయత్ నగర్ మండల పరిధిలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేసి.. విద్యార్థులు, తల్లిదండ్రులపై తీవ్రమైన ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల ప్రాంగణంలోనే పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంలు, బ్యాగులు విక్రయిస్తూ వాటిని అధిక ధరలకు కొనాలని తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. స్కూళ్లలో ఇలాంటి అమ్మకాలను నిషేధిస్తూ ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. మండలంలో అవి ఏమాత్రం అమలు కాకపోవడం విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విమర్శించారు. వెంటనే విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకుని.. అనుమతి లేకుండా ఫీజులు పెంచుతున్న పాఠశాలలపై చట్టపరమైన, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న విద్యా సంవత్సరానికి ముందే మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో సమగ్ర తనిఖీలు నిర్వహించి ఫీజు నియంత్రణ నిబంధనలు కఠినంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత పూర్తిగా విద్యాశాఖదేనని స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం చేయని పక్షంలో.. ప్రైవేట్ స్కూళ్ల ఆగడాలకు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ హయత్ నగర్ మండల ఉపాధ్యక్షులు ఈనపల్లి ఉపేందర్, సంయుక్త కార్యదర్శి జూనోతల భాను ప్రకాష్, నాయకులు బోగడి రవితేజ పాల్గొన్నారు.

# న్యాయమే గెలిచింది.. గ్రహణం వీడింది!

- కవితకు క్లీన్ చిట్ రావడంపై మురళీ కృష్ణ హర్షం
- ఇది ముమ్మాటికీ రాజకీయ కుట్ర అని విమర్శ
- రెట్టించిన ఉత్సాహంతో ప్రజా సేవకు సిద్ధం



**మనసులో మాట - సంగారెడ్డి**

న్యాయవ్యవస్థపై కల్వకుంట్ల కవిత గారు పెట్టుకున్న అచంచల విశ్వాసం నేడు సార్థకమైందని, చివరకు గ్రహణం వీడి న్యాయమే గెలిచిందని తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి ఇరిగిజ్జ మురళీ కృష్ణ పేర్కొన్నారు. కవితకు క్లీన్ చిట్ లభించిన సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణ మాట్లాడుతూ.. కడిగిన ముత్యంలా బయటికి వస్తానని కవిత గారు తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నారని, నేడు అదే నిజమైందని వెల్లడించారు. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పామని, ఈ వ్యవహారంతో ఆమె, ఆమె కుటుంబం కొన్ని నెలల పాటు తీవ్రమైన మానసిక క్షోభను ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామంపై మురళీ కృష్ణ స్పందిస్తూ.. విపక్షాలను వేధించేందుకే కేంద్ర దర్యాప్తు సంస్థలను అస్త్రాలుగా ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని మండిపడ్డారు. కోర్టు తీర్పు వెలువడక ముందే కవిత గారిపై కొందరు చేసిన అనుచిత వ్యాఖ్యలు వారి రాజకీయ సంస్కారానికి అద్దం పడుతున్నాయని విమర్శించారు. దేశ న్యాయవ్యవస్థ తన స్వతంత్రతను, నిబద్ధతను చాటుకుందని, నిజం చివరకు వెలుగులోకి వస్తుందనే విషయాన్ని ఈ తీర్పు స్పష్టం చేసిందన్నారు. అన్ని ఆటంకాలను అధిగమించి బయటకు వచ్చిన కవిత గారు ఇకపై రెట్టించిన ఉత్సాహంతో ప్రజా సమస్యలపై పోరాడుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో కవిత గారికి, వారి కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు, శ్రేయోభిలాషికి, తెలంగాణ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కవిత గారి రాకతో తెలంగాణ జాగృతి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని మురళీ కృష్ణ స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన పూజల హరికృష్ణ

- బక్రిచెప్యాలలో లబ్ధిదారుడి గృహప్రవేశం
- పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్
- ఇల్లు ఆత్మగౌరవానికి ప్రతీకన్న నియోజకవర్గ ఇన్‌చార్జి





**మనసులో మాట - సిద్దిపేట**

సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాల గ్రామంలో పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద మంజూరైన పర్శరాములు నూతన గృహాన్ని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఇల్లు అనేది కేవలం నివాస స్థలం మాత్రమే కాకుండా, వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి అర్హ కుటుంబానికి గృహ కలను సాకారం చేస్తూ, సామాన్య ప్రజల జీవితాల్లో వెలుగు నింపే దిశగా కృషి చేస్తున్నదన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాస అంజన్న, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, అర్బన్ మండల అధ్యక్షుడు బిక్షపతి, నాంచారుపల్లి సర్పంచ్ నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రజకులపై దాడిని అరికట్టాలి

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వినతి!

నాగర్ కర్నూల్ ఘటనపై రజక సంఘం నేతల ఆగ్రహం

బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్

నిందితులను కఠినంగా శిక్షించేలా డీజీపీని ఆదేశించాలని కోరిక



**కరీంనగర్, ఫిబ్రవరి 27 (మనసులో మాట):** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మర గ్రామానికి చెందిన రజకులపై జరిగిన దాడిని కరీంనగర్ జిల్లా రజక సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారిని జిల్లా అధ్యక్షుడు రాచకొండ నరేష్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. అమానుషంగా దాడికి పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, దాడికి గురైన గణేష్‌కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. నిందితులను తక్షణమే అరెస్టు చేసేలా రాష్ట్ర డీజీపీకి తగిన ఆదేశాలు జారీ చేయాలని మంత్రిని కోరారు. రజకుల ఆత్మగౌరవాన్ని కాపాడటంతో పాటు వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కోఆర్డినేటర్ కొల్లూరు మల్లేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, డ్రై క్లీనింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బూత్కూరి శివకృష్ణ పాల్గొన్నారు. వీరితో పాటు రజక సంఘం నాయకులు రాచకొండ కొమురయ్య, పూసల శ్రీకాంత్, కొల్లూరి కుమార్, ఉప్పరపల్లి శ్రీనివాస్, తోర్తి శ్రీనివాస్, రాచకొండ ఉమేష్, జంగాలపల్లి శంకర్, రాచకొండ కిట్టు, ఎడవల్లి అనిల్, గంగిపల్లి విష్ణు సహా పలువురు యువజన నాయకులు హాజరయ్యారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా మనోహర్ కుమార్ ఎన్నిక

కరీంనగర్ జిల్లాకు దక్కిన రాష్ట్ర స్థాయి ప్రాతినిధ్యం

హైదరాబాద్‌లో ఉత్సాహంగా సాగిన నూతన కార్యవర్గ ఎన్నికలు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్ష



**కరీంనగర్, ఫిబ్రవరి 27 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర స్థాయి ఎన్నికలు హైదరాబాద్‌లోని సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కరీంనగర్ జిల్లాకు చెందిన జీవీ మనోహర్ కుమార్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక పట్ల జిల్లా అధ్యక్షులు ఎండీ ఉస్మాన్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి జాలి మహేందర్ రెడ్డి, కోశాధికారి పొలాస రామచంద్రం హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులందరూ మనోహర్ కుమార్ గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ.. రాష్ట్ర స్థాయిలో జిల్లాకు ప్రాతినిధ్యం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోని విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆయన తనవంతు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. రాష్ట్ర బాధ్యతల్లో ఉంటూ ఉద్యోగుల హక్కుల కోసం పోరాడాలని ఆకాంక్షించారు.

# పటాన్‌చెరు ఆసుపత్రికి డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టాలి

కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన కాలుష్య నివారణ సమితి

ప్రజారోగ్య రంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా నామకరణం

సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య

వైద్య విధాన పరిషత్‌కు ప్రతిపాదనలు పంపుతామని హామీ



**సంగారెడ్డి (మనసులో మాట):** పటాన్‌చెరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్ కిషన్ రావు మెమోరియల్ ఆసుపత్రి అని నామకరణం చేయాలని కోరుతూ కాలుష్య నివారణ సమితి పటాన్‌చెరు పోరాట సభ్యులు వినతి పత్రం సమర్పించారు. సమితి సభ్యులు ఇరిగిజ్జ మురళి కృష్ణ, ఆర్వీఎస్ రవి, ఆర్. బిక్షపతి, ఆర్. కృష్ణమూర్తి, పోచయ్య కలిసి జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి పంపించిన లేఖను సైతం వారు కలెక్టర్‌కు అందజేశారు.డాక్టర్ కిషన్ రావు ప్రజారోగ్య రంగంలో అందించిన సేవలను గుర్తించి, ఆయన పేరును ఈ ప్రభుత్వ ఆసుపత్రికి పెట్టడం సముచితమని సమితి సభ్యులు కలెక్టర్‌కు వివరించారు. ఈ నామకరణం ద్వారా ఆయన సేవలు భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. పటాన్‌చెరు ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కీలక పాత్ర పోషించనుందని వారు తెలిపారు.ఈ వినతిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సమితి చేసిన అభ్యర్థనను తప్పకుండా వైద్య విధాన పరిషత్‌కు పంపిస్తానని ఆమె హామీ ఇచ్చారు. కలెక్టర్ స్పందనతో సమితి సభ్యుల్లోనే కాకుండా స్థానిక ప్రజల్లో కూడా ఆశాభావం నెలకొంది. ఈ పరిణామం పటాన్‌చెరు ప్రాంతంలో ప్రజారోగ్య అభివృద్ధిపై జరుగుతున్న చర్చలకు మరింత ప్రాధాన్యం తీసుకొచ్చింది.

# మెదక్ మున్సిపాలిటీకి ఆర్టీసీ పన్ను చెల్లింపు!



**మెదక్, ఫిబ్రవరి 27 (మనసులో మాట):** మెదక్ పట్టణంలోని ఆర్టీసీ ఆస్తులకు సంబంధించిన ఆస్తి పన్నును డిపో మేనేజర్ సురేఖ శుక్రవారం చెల్లించారు. మొత్తం రెండు లక్షల డెబ్బై ఒక్క వేల ఎనిమిది వందల ఒక్క రూపాయి (రూ. 2,71,801) విలువైన చెక్కును మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఆమె స్వయంగా అందజేశారు. ఆర్టీసీ సంస్థకు సంబంధించిన పన్ను బకాయిలను సకాలంలో చెల్లించడం పట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థలు ఇలా బాధ్యతాయుతంగా పన్నులు చెల్లించడం అభినందనీయమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కూనారం ఆర్‌ఓబీ పనులు వేగవంతం చేయాలి!

అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని పర్యవేక్షించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

నెల రోజుల్లోపు అండర్ పాస్ పనులు పూర్తి చేయాలని ఆదేశం

భూ సేకరణ పూర్తి.. వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం



**పెద్దపల్లి, ఫిబ్రవరి 27 (మనసులో మాట):** కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కూనారం ఆర్‌ఓబీ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి సంబంధిత శాఖకు బదలాయించామని తెలిపారు. అప్రోచ్ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల్లో ఎక్కడా జాప్యం జరగకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అండర్ పాస్ పనులను నెల రోజుల లోపు పూర్తి చేయాలని.. ఆర్‌ఓబీ పూర్తయ్యే లోపు అప్రోచ్ రోడ్డును కూడా సిద్ధం చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని రైల్వే, ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, పెద్దపల్లి ఆర్డీఓ బీ గంగయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ!

హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

గులాబీ గూటికి దివంగత నేత ఆర్. పోచయ్య కుమారులు

ప్రజా సమస్యలపై పోరాడాలని కార్యకర్తలకు పిలుపు



**మెదక్, ఫిబ్రవరి 27 (మనసులో మాట):** కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. శుక్రవారం సిద్ధిపేటలోని మాజీ మంత్రి హరీష్ రావు క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రామాయంపేటకు చెందిన పలువురు నేతలు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి హరీష్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరికల్లో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, దివంగత ఆర్. పోచయ్య కుమారులు రొయ్యల నవీన్, రొయ్యల మధుకర్ ఉండటం గమనార్హం. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన కుటుంబం నుంచి వీరు బీఆర్ఎస్‌లో చేరడం స్థానికంగా చర్చనీయాంశమైంది. వీరితో పాటు రాచూరి శ్రీను, మధునాల శ్రీకాంత్, ఎల్దీ అరుణ్ కుమార్, రొయ్యల శివ, వంశీ, శ్యామ్ తదితరులు బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని విమర్శించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గమనిస్తున్న ప్రజలు తిరిగి బీఆర్ఎస్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా ఉండి ప్రజల సమస్యల పక్షాన పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉమామహేశ్వర్, హస్నుద్దీన్, పోల్కం నాగార్జున, పోచమ్మల అశోక్, శ్రీకాంత్ సాగర్, పాతూరి సాయి, బసన్నపల్లి శ్రీనివాస్, జొన్నల బాలు, మద్దూరి భాను, కోడపర్తి నిరంజన్, అల్లాడి వెంకటి, రెవెల్లి వినయ్ సహా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుల్లో అలసత్వం వద్దు

- బాధితులకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలి
- మెదక్ జిల్లా అధికారులతో బక్కి వెంకటయ్య సమీక్ష
- విచారణాధికారులను మార్చాలని జిల్లా ఎస్పీకి ఆదేశం



**మెదక్, ఫిబ్రవరి 27 (మనసులో మాట):** ఎస్సీ, ఎస్టీలపై తప్పుడు కేసులు నమోదు చేయడం తగదని.. ఆయా కేసుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను హెచ్చరించారు. శుక్రవారం నాడు మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగితే కచ్చితంగా అరికట్టాలని.. అట్రాసిటీ కేసుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు.

నర్సాపూర్ పెద్ద చింతకుంట గిరిజనులపై జరిగిన దాడి కేసు విచారణలో ఐవోలను (విచారణాధికారులను) మార్చాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనానికి మార్చి 26 లోపు స్థలాన్ని కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆర్డీవోను ఆదేశించారు. హవేలి ఘనపూర్ తదితర గ్రామాల్లో నెలకొన్న భూమి సమస్యలను 45 రోజుల్లోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. నర్సాపూర్ మండలం మమతాబాద్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి.. వసతులు, భోజనం నాణ్యతపై కమిషన్‌కు నివేదిక సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిని ఆదేశించారు. బాధితులకు నష్టపరిహారం అందించడంలో నిర్లక్ష్యం వీడాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ బాధితులకు ప్రాధాన్యత కింద డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని చైర్మన్ ఆదేశించారు. హత్య, అత్యాచారం, సాంఘిక బహిష్కరణ తదితర కేసుల బాధితులకు పక్కా ఇళ్లను అందించాలని కోరారు. చరిత్రలోనే మొదటిసారిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో సైబరాబాద్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాల్లో అట్రాసిటీ బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేశామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వివిధ శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కూడా ఆయన సమీక్ష నిర్వహించారు. మెదక్ పట్టణంలోని ఎస్సీ కార్పొరేషన్ నూతన దుకాణ సముదాయాల నిర్మాణాలను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ, శిక్షణ అధికారి సింధు, జాతీయ కార్యదర్శి శంకర్ సహా పలువురు దళిత సంఘాల నాయకులు, సభ్యులు విచ్చేశారు.



# నూతన కలెక్టర్‌కు టీఎన్జీవోల శుభాకాంక్షలు

- మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్
- జిల్లా అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపు

**మెదక్, ఫిబ్రవరి 27 (మనసులో మాట):** మెదక్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతిమా సింగ్‌ను టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందజేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తాను గతంలో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేసినప్పుడు ఉద్యోగులు ఎంతో సహకరించారని గుర్తుచేసుకున్నారు. మునుముందు కూడా అదే విధంగా ప్రభుత్వ యంత్రాంగం, ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధిలో క్రియాశీల భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా ఉన్నారు. వీరితో పాటు ఉపాధ్యక్షులు పజాలుద్దీన్, రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు శంకర్, శివాజీ, కిరణ్ కుమార్, రాధా విచ్చేశారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సతీష్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంతోష్, చంద్రహాస్, సహ అధ్యక్షుడు శ్రీకాంత్, స్వాతి సహా పలువురు ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

బామ్లు నాయక్ తండలో జాతీయ మిషన్ కార్యక్రమం

సేంద్రియ ఎరువుల వాడకంపై ఏఈఓ శశిధర్ వివరణ

జీవామృతం, బీజామృతం తయారీపై రైతులకు శిక్షణ



**పెద్దపల్లి, ఫిబ్రవరి 27 (మనసులో మాట):** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బామ్లు నాయక్ తండ గ్రామంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పైన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బాదావత్ అఖిల- అంజి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) బీ శశిధర్ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. మన పొలాల్లో సేంద్రియ ఎరువులు వాడుతూ ఆర్గానిక్ పంటలు పండించాలని.. వరి, మొక్కజొన్న, పత్తి వంటి పంటలను సరైన సమయంలో వేయాలని సర్పంచ్ రైతులకు సూచించారు. అనంతరం ఏఈఓ బీ శశిధర్ ప్రకృతి వ్యవసాయంలోని మెలకువలను రైతులకు వివరించారు. ఏ కాలంలో ఏ పంట వేయాలి, ఎప్పుడు ఏ మందులు వాడాలనే విషయాలపై అవగాహన కల్పించారు. బీజామృతం, జీవామృతం, కషాయాల తయారీ విధానాలతో పాటు సస్యరక్షణ కోసం వేప నూనె వాడకం గురించి వివరించారు. అంతర పంటలు, రక్షక పంటలు, పచ్చి రొట్ట ఎరువుల ప్రాముఖ్యతను తెలియజేశారు. దేశవాళీ ఆవులైన గిర్, ఒంగోలు, సాహివాల్ రకాల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. వ్యవసాయ పరంగా ఎదురవుతున్న వివిధ సమస్యలను రైతులు ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురాగా.. వాటిపై ఏఈఓ తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్, వార్డు సభ్యులు బాదావత్ యమున, ఇస్లావత్ రాజేష్ విచ్చేశారు. గ్రామానికి చెందిన రైతులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మైనర్ విద్యార్థినిపై వైస్ ప్రిన్సిపల్ మానసిక వేధింపులు

గోదావరిఖని అక్షర స్కూల్‌లో కలకలం.. అధికారులకు ఫిర్యాదు

ఇతర విద్యార్థులూ వేధింపులకు గురైనట్లు విచారణలో వెల్లడి

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్

**పెద్దపల్లి, ఫిబ్రవరి 27 (మనసులో మాట):** గోదావరిఖని పట్టణంలోని మల్కాపూర్‌లో గల రావు & శ్రీ అక్షర స్కూల్‌లో వైస్ ప్రిన్సిపల్ ఒక మైనర్ విద్యార్థినిని మానసికంగా వేధిస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు తొలుత ఎంఈఓ, డీఈఓ తదితర అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే సీబీఎస్ఈ క్యాంపస్‌కు ఇది వర్తించదు అన్న విధంగా వారి నుంచి స్పందన రావడంతో.. తల్లిదండ్రులు జిల్లా బాలల సంరక్షణ విభాగాన్ని ఆశ్రయించారు. తల్లిదండ్రుల ఫిర్యాదుపై స్పందించిన జిల్లా బాలల సంరక్షణ శాఖ అధికారులు తక్షణమే పాఠశాలకు చేరుకుని విద్యార్థులతో ప్రత్యేకంగా విచారణ జరిపారు. ఈ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సదరు వైస్ ప్రిన్సిపల్ తమను కూడా మానసికంగా వేధిస్తున్నారని, తమ పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని పలువురు విద్యార్థులు అధికారుల ముందు వాపోయినట్లు సమాచారం. డీడబ్ల్యూఓ ఆఫీసర్ వేణుగోపాల్ ఆదేశాల మేరకు సీడీపీఓ అలేఖ్య పటేల్, సూపర్‌వైజర్లు షేరీన్, మమత, కనకరాజు ఈ విచారణలో పాల్గొన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. చిన్నారులపై జరుగుతున్న ఇటువంటి అమానుష చర్యలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత వైస్ ప్రిన్సిపల్‌ను వెంటనే పాఠశాల నుంచి తొలగించాలని వారు హెచ్చరించారు. పిల్లల భద్రత, గౌరవం, మానసిక ఆరోగ్యాన్ని కాపాడటం ప్రతి విద్యాసంస్థ ప్రాథమిక బాధ్యత అని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు.





# జర్నలిస్టులు ఆత్మగౌరవంతో జీవించాలి

## వాస్తవ వార్తలకు వేదికగా 'మనసులో మాట' పత్రిక, కే టీవీ చానెల్స్



## జర్నలిస్టుల సంక్షేమానికి కంచర్ల మీడియా కట్టుబడి ఉంది









ప్రస్తుత సమాజంలో పత్రికా రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమిస్తూ, విలువలతో కూడిన జర్నలిజమే లక్ష్యంగా 'మనసులో మాట' పత్రికను, కే టీవీ చానెల్స్ ను ప్రజల ముందుకు తీసుకువస్తున్నట్లు కంచర్ల మీడియా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ కంచర్ల అచ్యుతరావు స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడలోని మమత హోటల్‌లో ఉభయ తెలుగు రాష్ట్రాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లతో నిర్వహించిన 'ఆత్మీయ సమావేశం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

విజయవాడ (మనసులో మాట ప్రతినిధి):

- మార్చి 15 తేదీన పత్రిక ముద్రణ, కే టీవీ చానెల్స్ ప్రారంభం
- కంచర్ల మీడియా గ్రూప్ ఆత్మీయ సమావేశంలో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కంచర్ల అచ్యుతరావు వెల్లడి
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లకు సంస్థ లోగో, గుర్తింపు కార్డులు అందజేసిన అచ్యుతరావు
- ఘనంగా కంచర్ల మీడియా గ్రూపు సభ్యుల ఆత్మీయ సమావేశం



### విలువలు కోల్పోతున్న జర్నలిజంపై ఆవేదన

ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే పత్రికా వ్యవస్థ నేడు గతి తప్పుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. "వాస్తవాలు మరుగున పడటం వల్ల సమాజంలో అవినీతి రాజ్యమేలుతోంది. జర్నలిజం తన సహజ సిద్ధమైన విలువలను కోల్పోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించింది" అని ఆయన విశ్లేషించారు. ఎవరినీ తప్పు పట్టడం తన ఉద్దేశ్యం కాదని, ప్రస్తుత పరిస్థితులే వ్యవస్థను అలా మార్చాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈసాంకేతిక విప్లవం కారణంగా ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా రాజ్యమేలుతున్న ప్రస్తుత తరుణంలోనూ ప్రింట్ మీడియా స్థానం సుస్థిరమని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో వార్తలు క్లుప్తంగా, కొద్ది నిమిషాలకే పరిమితమవుతాయని, కానీ పత్రికలు మాత్రమే వార్తలను సవివరంగా, సమగ్రంగా విశ్లేషించి పాఠకులకు అందించగలవని ఆయన గుర్తు చేశారు. వాస్తవాలను నిర్భయంగా రాసినప్పుడే పత్రికకు శాశ్వత గౌరవం లభిస్తుందని తెలిపారు. అత్యధిక పేజీలతో అన్ని రకాల అంశాలతో.. అందరికీ ఉపయోగపడేలా మనసులో మాట పత్రికను ఆకర్షణీయంగా ముస్తాబు చేసి ముద్రించి రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఉన్న తెలుగు వారందరికీ పత్రికను చేరవేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా జర్నలిజం రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు ప్రకటించారు.

### సంక్షేమానికి భరోసా..

జర్నలిస్టుల సంక్షేమానికి కంచర్ల మీడియా గ్రూపు కట్టుబడి ఉందని సీఈఓ శంకర్ నాయుడు తెలిపారు. జర్నలిస్టులకు నెలవారి వేతనంతో పాటు ఇన్సూరెన్స్ పాలసీలు కూడా అందజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే జీతంతో పాటు ప్రకటనలపై కమీషన్, మరియు ఇతర అలవెన్సులు ఉంటాయన్నారు. సంస్థ ఆధ్వర్యంలో జరిగే అనేక ఆవిష్కరణలో జర్నలిస్టులను భాగస్వామ్యం చేసి వారు లబ్ధి పొందేలా చేయడమే లక్ష్యం అన్నారు.

### జర్నలిస్టుల ఆత్మాభిమానంతో తలెత్తుకు తిరగాలి

జర్నలిస్టుల జీవన ప్రమాణాల గురించి అచ్యుతరావు కీలక వ్యాఖ్యలు చేశారు. "విలేకరులు తమ శ్రమకు తగ్గ ఫలితం పొందినప్పుడే, వారి కలం బలమేమిటో లోకానికి చూపగలరు. జర్నలిస్టులు ఎవరి ముందూ చేయి చాచకుండా, ఆత్మాభిమానంతో తలెత్తుకుని తిరిగే రోజులు రావాలి. తమ కాళ్లపై తాము నిలబడినప్పుడే, వారు అరాచకాలు, ప్రజా సమస్యలపై ఆయుధాల్లాంటి వార్తలను సంధించగలరు" అని ఆయన ఉద్ఘాటించారు. కనీస వేతనంతో పాటు ప్రమాద, ఆరోగ్య బీమా కూడా సంస్థ తరపున అందజేస్తున్నట్లు తెలిపారు. 'మనసులో మాట' పత్రికలో, కే టీవీ చానెల్స్ లో పనిచేసే ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యుల్లా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

### పత్రికా నిర్వహణ అనేది ఒక 'మహా యజ్ఞం'

జనరల్ మేనేజర్ మేడవరపు రంగనాయకులు మాట్లాడుతూ.. పత్రికా నిర్వహణ అనేది ఒక 'మహా యజ్ఞం' అని అన్నారు. ప్రస్తుతం పీడీఎఫ్ రూపంలో వస్తున్న వార్తలకు ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభిస్తోందని, సమర్థులైన జర్నలిస్టుల కలయికతో 'మనసులో మాట' పత్రిక సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోందని వివరించారు. ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొని, పత్రికా అభివృద్ధికి, క్షేత్రస్థాయిలో వార్తల సేకరణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రజాస్వామ్యానికి దిక్సూచిగా నిలవాల్సిన పత్రికా రంగం నేడు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. విలువలు మృగ్యమవుతున్న వేళ, వాస్తవాలను నిర్భయంగా చాటిచెప్పేందుకు, జర్నలిజం గత వైభవాన్ని పునరుద్ధరించేందుకు 'కంచర్ల మీడియా గ్రూప్' నడుం బిగించింది. అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం కంచర్ల మీడియా గ్రూపు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్ధాకలితో సమాజాన్ని ఉద్ధరించలేమని, కనీస వేతనంతో ఆత్మగౌరవం తో జీవించగలమని వివరించారు. అందరూ కలిసి సమష్టి కృషితో సంస్థ తో పాటు మనందరి అభివృద్ధి సాధించుకుందామని అన్నారు.

అనంతరం జర్నలిస్టులకు అచ్యుతరావు చేతులమీదుగా సంస్థ లోగోలు, గుర్తింపు కార్డులు అందజేశారు. అదేవిధంగా ప్రత్యేక బహుమతులు అందజేశారు. అనంతరం జర్నలిస్టులు అందరూ కలిసి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కంచర్ల అచ్యుతరావు ను ఘనంగా దుస్సలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెండు రాష్ట్రాలకు చెందిన జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు , విశాఖ రీజనల్ బ్యూరో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మార్చి 15 ప్రారంభం

మనసులో మాట పత్రిక ముద్రణా వ్యవస్థకు, కే టీవీ చానెల్స్ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని సాంకేతిక ఏర్పాట్లు పూర్తయ్యాయని, మార్చి 15 శుభ ముహూర్తాన అత్యంత వైభవంగా ప్రారంభమవుతుందని అచ్యుతరావు ప్రకటించారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక








# కంచర్ల మీడియా గ్రూప్ ఆత్మీయ సమావేశం దృశ్యమాలిక











# రెండు కోణాల్లో చూడాలి..

### సంజూ బ్యాటింగ్ పై అశ్విన్ కీలక వ్యాఖ్యలు

టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా భారత్ జింబాబ్వేపై భారీ విజయాన్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ గా సంజూ శాంసన్‌కు అవకాశం లభించింది. ప్లేయింగ్ ఃxలో రింకూ సింగ్ స్థానంలో వచ్చిన శాంసన్, అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించాడు. 15 బంతుల్లో 24 పరుగులు చేసి టీమ్‌కు మంచి ఆరంభాన్ని అందించాడు. అతని స్ట్రైక్ రేట్ టీమ్‌కు మొదటి మంచి మోమెంటమ్ ఇచ్చింది. ఇక మ్యాచ్ ముగిసిన తర్వాత టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో సంజూ శాంసన్ ప్రదర్శనపై విశ్లేషణ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను దీనిని రెండు కోణాల్లో చూస్తాను. ఒకటి నాకు తెలిసిన సంజూ శాంసన్ వ్యక్తిత్వం, అతని సామర్థ్యం. రెండోది భారత జట్టులో అతని పాత్ర. ఈ వరల్డ్ కప్‌లో ఓపెనింగ్ భాగస్వామ్యం పై ఈ మ్యాచ్ లో స్పష్టత వచ్చింది. జట్టుకు మంచి ఆరంభం లభించింది. సంజూ 15 బంతుల్లో 28 లేదా 16 బంతుల్లో 30 పరుగులు చేస్తే.. ఫైనల్ వరకు అదే కొనసాగిస్తే, అతను తన పని చేసినట్టే.. అని అశ్విన్ అన్నాడు. అశ్విన్ మరింతగా మాట్లాడుతూ.. శాంసన్ భారీ ఇన్నింగ్స్ ఆడాలని తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. సంజూ వ్యక్తిగా నాకు ఇష్టం. అతను ఒక పెద్ద స్కోర్ చేయాలని నేను కోరుకుంటున్నాను. ఇంత మంచి వేదిక అతనికి మళ్లీ రాకపోవచ్చు. మంచి ఆరంభాన్ని పెద్ద ఇన్నింగ్స్ గా మార్చుకోవాలి.. ఇన్ని సంవత్సరాల కష్టానికి ఇది సరైన సమయమని అన్నాడు. కనీసం ఒక సెంచరీ లేదా మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ తో వరల్డ్ కప్ ముగిస్తే.. అతని ఆత్మవిశ్వాసానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నాడు. దానికి అందుకు అర్హుడు అని అశ్విన్ వ్యాఖ్యానించాడు. ఇక సూపర్ 8లో చివరి మ్యాచ్ మార్చి 1న వెస్టిండీస్ తో ఆడనుంది. ఈ మ్యాచ్ ఇరుజట్లకూ డూ ఆర్ డై మ్యాచ్. ఈ మ్యాచ్ లో ఎవరు గెలిస్తే వారు సెమిస్ లో అడుగు పెడతారు.

# పాడె మోస్తూ.. కన్నీటి వీడ్కోలు

### తుదిశ్వాస విడిచిన రింకూ సింగ్ తండ్రి..



**నోయిడా:** భారత బ్యాటర్ రింకూసింగ్ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తండ్రి ఖచంద్ర సింగ్ అనారోగ్యంతో శుక్రవారం తుది శ్వాస విడిచారు. టీ20 ప్రపంచ కప్ సమయంలో రింకూకు తండ్రి మరణం రూపంలో షాక్ తగిలింది. చెన్నైలో జరిగిన జింబాబ్వే మ్యాచ్‌కు ముందే రింకూ తండ్రికి సీరియస్‌గా ఉన్నట్లు తెలియడంతో అతను నోయిడా వెళ్లి వచ్చారు. శుక్రవారం గ్రేటర్ నోయిడాలోని యథర్త్ ఆస్పత్రిలో ఖచంద్ సింగ్ మరణించారు. నాలుగో దశ కాలేయ క్యాన్సర్‌తో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణించడం రింకూ కుటుంబానికి తీరని లోటు మిగిల్చింది. జింబాబ్వే మ్యాచ్ ముగిసిన తర్వాత రోజే రింకూ తండ్రికి అంత్యక్రియలు నిర్వహించారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. వైరల్ వీడియోలో, రింకు తన తండ్రి మృతదేహాన్ని మోస్తున్నప్పుడు భావోద్వేగానికి గురయ్యాడు, చుట్టూ పోలీసు సిబ్బంది, నివాళులు అర్పించడానికి గుమిగూడిన వందలాది మంది అభిమానులు ఉన్నారు. జింబాబ్వే మ్యాచ్‌లో రింకూ ప్లేయింగ్ 11లో చోటు దక్కించుకోలేదు. అభిషేక్ శర్మతో పాటు సంజు సామ్సన్ ఓపెనింగ్ జోడీగా ఎంపిక చేయడంతో, జట్టు కూర్పు నుంచి రింకూ తప్పుకున్నాడు. ఈ టోర్నీలో రింకూ పెద్దగా బ్యాట్‌తో ఆకట్టుకోలేకపోయాడు. అతను ఐదు ఇన్నింగ్స్‌లలో కేవలం 24 పరుగులు మాత్రమే చేశాడు, రెండుసార్లు నాటౌట్‌గా నిలిచాడు. అత్యధిక స్కోర్ 11 పరుగులు. ఆదివారం వెస్టిండీస్‌తో కోల్‌కతా వేదికగా చివరి సూపర్-8 మ్యాచ్ జరుగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే భారత్ సెమీస్ బెర్త్ కన్ఫామ్ అవుతుంది.

# బుమ్రా రికార్డుకు చెక్ పెట్టిన అర్ష్‌దీప్ సింగ్

### భారత్ తరపున అత్యధిక వికెట్లు!

**చెన్నై:** టీమిండియా ఎడమచేతి ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్ టీ20 వరల్డ్ కప్ చరిత్రలో కొత్త రికార్డు సృష్టించాడు. చెన్నై వేదికగా జింబాబ్వేతో జరిగిన సూపర్ 8 మ్యాచ్ లో మూడు కీలక వికెట్లు తీసి ప్రత్యర్థి మిడిల్ ఆర్డర్ ను కుదేలు చేశాడు. సికందర్ రాజా, ర్యాన్ బర్ల్, టోనీ మున్యోంగా వికెట్లు పడగొట్టి భారత్‌కు 72 పరుగుల భారీ విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మూడు వికెట్లతో అర్ష్‌దీప్ రికార్డును అందుకున్నాడు. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో టీమిండియా తరుపున ఇప్పటి వరకు 35 వికెట్లను పడగొట్టాడు. దీనితో టీ20 వరల్డ్ కప్ లలో భారత్ తరపున అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు ఈ రికార్డు 33 వికెట్లతో జస్ప్రీత్ బుమ్రా పేరిట ఉండేది. ఈ లిస్ట్ లో మూడో స్థానంలో రవిచంద్రన్ అశ్విన్ 32 వికెట్లతో ఉన్నాడు. ఆ తర్వాత హార్దిక్ పాండ్య 29, రవీంద్ర జడేజా 22 వికెట్లతో ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న టోర్నీలో అర్ష్‌దీప్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఐదు మ్యాచ్‌ల్లో 8 వికెట్లు తీసి జట్టుకు కీలక సహకారం అందిస్తున్నాడు. అయితే ఈ ఎడిషన్‌లో అత్యధిక వికెట్లు సాధించిన భారత బౌలర్‌గా వరుణ్ చక్రవర్తి 6 మ్యాచ్‌ల్లో 11 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే దక్షిణాఫ్రికా




మ్యాచ్‌లో 47 పరుగులు, జింబాబ్వేపై 35 పరుగులు ఇవ్వడంతో ఆందోళన కలిగిస్తోంది. నిన్న జరిగిన మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్ ఆసక్తికర విషయాన్ని వెల్లడించాడు. వెస్టిండీస్‌ఉదక్షిణాఫ్రికా మ్యాచ్‌ను కుటుంబంతో కలిసి హోటల్ గదిలో చూస్తున్నానని తెలిపాడు. ఆ మ్యాచ్ భారత్‌కు కీలకం కావడంతో, వెస్ట్ ఇండీస్ గెలిస్తే సెమీ ఫైనల్ అవకాశాలు దెబ్బతినే పరిస్థితి ఉండేది. "వెస్టిండీస్ బ్యాటర్లు సిక్స్ కొట్టినప్పుడల్లా నా నాన్న కోపంగా అరవడం మొదలుపెట్టారు.. 'ఏం చేస్తున్నారు?' అంటూ వ్యాఖ్యలు చేశారు. నేను ఆయన్ను శాంతింపజేసి, క్రికెట్‌ను ఆస్వాదించమని చెప్పాను. భారత్‌కు నెక్ట్స్ మ్యాచ్ కోల్‌కతా వేదికగా వెస్టిండీస్ తో జరగనుంది. ఈ మ్యాచ్ గెలిచిన జట్టు సెమీఫైనల్‌కు అర్హత సాధించే అవకాశముండటంతో రెండు టీమ్స్ కు 'డూ ఆర్ డై' గా మారింది.

# సెమీస్ చేరే అర్హత భారత్‌కు లేదు..

### షాహిద్ ఆఫ్రిది సంచలన వ్యాఖ్యలు!

టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ ప్రదర్శనపై పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ ఆఫ్రిది సంచలన వ్యాఖ్యలు చేశాడు. లీగ్, సూపర్-8లో టీమిండియా సాధించిన విజయాలు.. అసలు విజయాలేనా అని విమర్శించాడు. చిన్న జట్లపైనే టీమిండియా ప్రతాపం చూపిస్తుందని, పెద్ద జట్లపై తేలిపోతుందని ఎద్దేవా చేశాడు. వరల్డ్ కప్ 2026లో భారత్‌కు సెమీస్ చేరే అర్హత లేదన్నాడు. టోర్నీలో భారత్ కంటే వెస్టిండీస్ మెరుగైన ప్రదర్శన చేసిందని, సెమీఫైనల్ చేరేందుకు కరేబియన్లకే 100 శాతం అర్హత ఉందని ఆఫ్రిది అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం ఆఫ్రిది వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. షాహిద్ ఆఫ్రిది మాట్లాడుతూ 'భారత్ చిన్న జట్లను మాత్రమే ఓడించి టీ20 వరల్డ్ కప్ 2026 సెమీఫైనల్‌కు చేరడం టోర్నమెంట్ స్థాయిని దిగజార్చినట్లే. ఈ పోటీ నిష్పక్షపాతంపై ప్రశ్నలు లేవనెత్తుతుంది. బలమైన జట్లను ఎదుర్కొన్నప్పుడు భారత్ అస్థిరంగా కనిపిస్తోంది. ముఖ్యంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో పూర్తిగా ఆధిపత్యం కోల్పోయింది. అమెరికాపై సూర్యకుమార్ యాదవ్ కీలక ఇన్నింగ్స్ ఆడకపోయి ఉంటే ఫలితం మరోలా ఉండేది. అలాగే పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో కొన్ని కీలక పరిణామాలు జరిగి ఉంటే భారత్ ఓడిపోయే అవకాశం కూడా ఉండేది. టోర్నీలో భారత్ కంటే వెస్టిండీస్ మెరుగైన ప్రదర్శన చేసింది. సెమీఫైనల్ చేరేందుకు భారత్‌కు అర్హత లేదు. విండీస్ టీమ్ సెమీస్‌కు అర్హత గల టీమ్' అని అన్నాడు. బలమైన జట్లపై విజయాలు సాధించకపోతే సెమీఫైనల్ అర్హత విలువ తగ్గిపోతుందని షాహిద్ ఆఫ్రిది అంటున్నాడు. ఆఫ్రిది వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీశాయి. కొందరు ఆఫ్రిది విశ్లేషణను సమర్థిస్తుంటే.. మరికొందరు మాత్రం భారత్ సాధించిన విజయాలను ఓర్వలేక ఇలా మాట్లాడుతున్నాడని విమర్శిస్తున్నారు. సూపర్-8లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఓడి సెమీస్ అవకాశాలను భారత్ సంక్లిష్టం చేసుకున్న విషయం తెలిసిందే. జింబాబ్వేపై గెలిచి సెమీస్ ఆశలను సజీవంగా నిలుపుకొంది. ఇక వెస్టిండీస్‌పై గెలిచి సెమీస్ చేరాలని చూస్తోంది. మార్చి 1న వెస్టిండీస్‌తో భారత్ తలపడనుంది.




# సచిన్ వర్సెస్ విరాట్

### ఇద్దరిలో ఎవరు బెస్టో చెప్పేసిన కోహ్లీ!

సచిన్ వర్సెస్ కోహ్లీ.. ఈ ఇద్దరిలో ఎవరు బెస్ట్ అనే ప్రశ్న చాలా మంది అభిమానులకు వచ్చే ఉంటుంది. ఎప్పటి నుంచో జరుగుతున్న ఈ చర్చకు ముగింపులేదు. కానీ.. విరాట్ మాత్రం తాను సచిన్ ఫ్యాన్ అని చెప్పుకుంటాడు. మరోసారి సచిన్ అంశంపై కోహ్లీ కీలక వ్యాఖ్యలు చేశాడు. కాగా, ఇద్దరూ వేర్వేరు యుగాల్లో, వేర్వేరు సవాళ్లను ఎదుర్కొన్నారు. సచిన్ టెండుల్కర్ యుగంలో క్రికెట్ మామూలుగా ఉండేది కాదు.. ఒకే బంతితో రివర్స్ స్వింగ్‌ను ఎదుర్కోవడం అప్పట్లో సాధారణ విషయం కాదు. ఆ పరిస్థితుల్లోనూ సచిన్ అద్భుతంగా రాణించాడు. మరోవైపు విరాట్ కోహ్లీ చేజింగ్‌లో చూపించిన ఆధిపత్యం అంతా ఇంతా కాదు.. ముఖ్యంగా వన్డేల్లో విరాట్ స్థిరత్వం ఆధునిక క్రికెట్‌లో అరుదైన స్థాయిగా అభివర్ణిస్తారు. వాస్తవానికి.. 1990లలో భారత జట్టు తరచుగా టెండూల్కర్‌పైనే ఆధారపడేది.. చాలా మ్యాచ్‌లు సచిన్ ఒంటరిగా గెలిపించేవాడు. అలాగే కోహ్లీ కూడా ఎన్నో సంవత్సరాలు అదే బాధ్యతలో మోశాడు.

అయితే.. తాజాగా ఐపీఎల్ 19వ సీజన్‌కు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జెర్సీలో కోహ్లీ కనిపించాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఆ అఫిషియల్ ఎక్స్ అకౌంట్‌లో పోస్ట్ చేశారు. ఈ వీడియోలో విరాట్ మాట్లాడుతూ.. "టెండూల్కర్ నుంచి ఒక విషయం తీసుకోవాలంటే? ఏం తీసుకుంటారు" అనే ప్రశ్నకు "ఎవరీథింగ్" అని విరాట్ సింపుల్‌గా సమాధానమిచ్చాడు. 1999లో వెన్నునొప్పి తర్వాత టెండూల్కర్ తన ఆటను ఎలా మార్చుకున్నాడో కోహ్లీ గుర్తుచేశాడు. భారీ షాట్లకు బదులుగా స్పిన్నర్లపై ల్యాప్ షాట్, ప్యాడిల్ స్వీప్‌లతో కొత్త మార్గం చూపించాడని.. ఆ సాఫ్ట్ ల్యాప్ షాట్ టెండూల్కర్‌కు ప్రత్యేకతగా మారిందని తెలిపాడు. "నేను టెండూల్కర్ నుంచి ఒక షాట్ తీసుకోవాలంటే.. అది ల్యాప్ షాట్. స్పిన్నర్లపై అంత సాఫీగా, ఎప్పుడూ తొందరపడకుండా ఆడేవాడు. నేను ఆ షాట్ ఆడేటప్పుడు గందరగోళంగా కనిపిస్తాను," అని కోహ్లీ నవ్వుతూ అన్నాడు. ఈ వీడియో వైరల్‌గా మారింది. కొందరు అభిమానులు ఈ వీడియోపై కామెంట్స్ చేశారు. సచిన్ తనకన్నా మెరుగ్గా ఆడినట్లు విరాట్ కోహ్లీ ఒప్పుకున్నాడని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.








# ఐపీఎల్ షెడ్యూల్ మరింత వెనక్కి..

### మార్చి 26న కాదు 28న టోర్నీ షురూ..!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ తేదీపై ఉత్కంఠ కొనసాగుతోంది. అబూధాబీలో వేలం ముగిసి మూడు నెలలు కావొస్తున్నా ఇంకా బీసీసీఐ నుంచి షెడ్యూల్ ప్రకటన రాలేదు. ఆనవాయితీ ప్రకారం మార్చి ఉ మే నెల మధ్యలో మెగా టోర్నీ జరగాలి. ఈసారి కూడా అదే సంప్రదాయం పాటించే అవకాశముంది. అయితే.. ఇదివకూ చెప్పినట్టు మార్చి 26న కాకుండా మరో రెండు రోజులు ఆలస్యంగా మెగాటోర్నీ ప్రారంభమవుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలోనే నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికల నేపథ్యంలోనే ఐపీఎల్ 19వ సీజన్ షెడ్యూల్ ప్రకటన ఆలస్యం అవుతోంది. కేరళ, అస్సాం, బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సీజన్ ఆరంభంపై బీసీసీఐ ఆలోచనలో పడింది. ఆ రాష్ట్రాల్లో ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం తేదీలు ప్రకటించగానే.. ఐపీఎల్ తేదీలను ఖరారు చేయాలని బీసీసీఐ భావిస్తోంది. 2019లోలోనూ ఇదే సమస్య ఎదురైంది. అప్పుడు పూర్తి స్థాయిలో కాకుండా కొన్ని మ్యాచ్‌లకే షెడ్యూల్ వెల్లడించింది. ఈసారి కూడా అదే పంథాను అనుసరించాలని బీసీసీఐ కసరత్తు చేస్తోంది. అయితే.. వేలం సందర్భంగా చూచాయగా పేర్కొన్నట్టు మార్చి 26వ తేదీన కాకుండా.. మరో రెండు రోజులు ఆలస్యంగా టోర్నీ షురూ కానుంది. అంటే.. అంటే మార్చి 28న వేసవి వినోదంగా ఐపీఎల్ సందడి మొదలవ్వనుంది. ఒకవేళ.. ఈ రోజున కాదంటే.. మార్చి 29. ఈ రెండు తేదీల్లో ఒకటి ఖరారు అవుతుందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# విరోష్ జంట పోస్టులకు మిలియన్లకొద్దీ వ్యూస్

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మికలు మూడు ముళ్ల బంధంతో ఒక్కటయిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26, గురువారం ఉదయం 10 గంటల 10 నిమిషాలకు విజయ్, రష్మిక మెడలో తాళి కట్టడంతో వీరి వివాహం సంప్రదాయబద్ధంగా పూర్తయ్యింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరైన ఈ వేడుక రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో హిందూ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా జరిగింది. పెళ్లి అనంతరం నూతన దంపతులు తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వివాహ వేడుక ఫోటోలను షేర్ చేస్తూ రష్మిక హృదయాన్ని తాకే సందేశాన్ని పోస్ట్ చేశారు. హాయ్ మై లవ్స్.. నా భర్త విజయ్ దేవరకొండని పరిచయం చేస్తున్నాను అంటూ ప్రారంభించిన ఆమె, విజయ్ తన జీవితంలో ఎంత ప్రత్యేకమో భావోద్వేగంగా వివరించారు. నిజమైన ప్రేమ అంటే ఏమిటో చూపించిన వ్యక్తి విజయ్ అని, ప్రతిరోజూ పెద్ద కలలు కనమని ప్రోత్సహించిన వ్యక్తి ఆయనేనని చెప్పారు. తనలోని పాజిటివిటీని వెలికితీసిన వ్యక్తి విజయ్ అంటూ, 'నేను ఈ వ్యక్తి గురించి ఒక పుస్తకం రాయగలను' అని రష్మిక పలు ఫొటోలు షేర్ చేశారు. అలానే విజయ్ దేవరకొండ కూడా భావోద్వేగ పోస్టుతో అభిమానులను ఆకట్టుకున్నారు. ఒక రోజు ఆమెను చాలా మిస్ అయ్యాను. ఆమె ఉంటే నా రోజు ఇంకా బాగుండేదని అనిపించింది. ఆమెతో ఉంటే ఎక్కడైనా ఇంటి అనుభూతి కలుగుతుందని భావించాను. అందుకే నా బెస్ట్ ఫ్రెండ్‌ను నా భార్యగా చేసుకున్నాను. 26.02.2026' అంటూ తన ప్రేమను వ్యక్తం చేస్తూ పిక్స్ షేర్ చేశారు. అయితే విజయ్ దేవరకొండ పెట్టిన పోస్ట్‌కి కొద్ది గంటలలోనే 13 మిలియన్స్‌కి పైగా వ్యూస్ రాగా, రష్మిక పోస్ట్‌కి 15 మిలియన్స్‌కి పైగా వ్యూస్ వచ్చినట్టు తెలుస్తుంది. అంటే ఇద్దరికి కలిపి 28 మిలియన్స్‌కి పైగానే వ్యూస్ వచ్చాయి. ఇది సరికొత్త రికార్డ్ అంటున్నారు. భారతీయ సెలబ్రిటీల వివాహ జీవితాలలో ఇదో సరికొత్త రికార్డ్ అని చెబుతున్నారు. ఇక వీరి రిసెప్షన్ మార్చి 4న హైదరాబాద్ వేదికగా అట్టహాసంగా జరగనున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ నూతన దంపతులు కలిసి రణబాలి అనే పీరియడ్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. భార్యాభర్తలుగా మారిన తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న తొలి చిత్రం ఇదే కావడం విశేషం.





## ఉదయపూర్ ఎయిర్‌పోర్టులో కొత్త జంట సందడి

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అత్యంత వైభవంగా వీరి వివాహం జరిగింది. అయితే పెళ్లయిన మరుసటి రోజు ఈ నూతన వధూవరులు ఉదయ్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షమవడంతో అక్కడ ఒక్కసారిగా సందడి నెలకొంది. కొత్త పెళ్లికూతురు రష్మిక ఎరుపు రంగు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోగా, విజయ్ స్టైలిష్ ఇండో-వెస్ట్రన్ అవుట్‌ఫిట్‌లో రాజసం ఉట్టిపడేలా కనిపించారు. తమ అభిమాన జంటను చూడటానికి ఎయిర్‌పోర్ట్‌కు భారీగా చేరుకున్న అభిమానులకు విజయ్, రష్మిక చిరునవ్వుతో అభివాదం చేస్తూ, ఫ్లయింగ్ కిసెస్ ఇస్తూ ఉత్సాహపరిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. వీరు నేరుగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీని, కేంద్రమంత్రి అమిత్ షాను కలిశారు.



## ప్రాణస్నేహితులిద్దరూ వివాహంతో ఒక్కటయ్యారు

### కళ్యాణి ప్రియదర్శన్ పోస్ట్


క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నా వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. పెళ్లి అనంతరం విజయ్?రష్మిక తమ వివాహ వేడుక ఫోటోలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. దీంతో 'విరోష్' జంటకు అభిమానుల నుంచి శుభాకాంక్షల వెల్లువ కురుస్తోంది. ఇదిలా ఉ ండగా, రష్మికకు స్నేహితురాలైన కళ్యాణి ప్రియదర్శన్ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. విజయ్-రష్మికల పెళ్లి ఫోటోను షేర్ చేస్తూ ఆమె భావోద్వేగంగా రాసుకొచ్చారు. అత్యంత దయగల అమ్మాయి తన ప్రాణ స్నేహితుడిని వివాహం చేసుకోవడం నేను చూశాను. ఆమె అతడి వైపు అడుగులు వేస్తూ వస్తున్నప్పుడు ఇద్దరి కళ్లలో కనిపించిన ఆనందభాష్పాలు వారి ప్రేమకు గుర్తులుగా మారాయి అంటూ పేర్కొన్నారు. అలాగే, ఆమె ప్రతి అడుగు ఎన్నో భావోద్వేగ క్షణాలను మోసుకువస్తున్నట్టుగా అనిపించింది. వారి మౌనమే ప్రతిదానికి సమాధానంగా నిలిచింది. స్నేహంగా మొదలై ప్రేమగా మారిన ఈ జంటను ఇలా చూడటం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. వీరికి ఇది మరో అందమైన ప్రారంభం అని కళ్యాణి తన పోస్ట్‌లో తెలిపారు. కళ్యాణి ప్రియదర్శన్ చేసిన ఈ ఎమోషనల్ పోస్ట్ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. అభిమానులు ఆమె పోస్ట్‌ని షేర్ చేస్తూ, నూతన దంపతులకు మరోసారి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాలలో కలిసి నటించిన ఈ జంట ఇప్పుడు భార్య భర్తలుగా మారారు. స్నేహం ప్రేమగా మారి ఇప్పుడు వివాహ బంధంతో ఒకటవ్వడం అభిమానులను ఆనందంలో ముంచెత్తుతోంది.టాలీవుడ్‌లో ఈ పెళ్లి వేడుక హాట్ టాపిక్‌గా మారగా, సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా కొత్త జంటకి ఆశీస్సులు అందిస్తున్నారు.

## కామెడీలో కథాత్మక జోడింపు

### నవ్వుల విందులో అదిరిపోయే ట్విస్ట్..

వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే శ్రీవిష్ణు, ఈసారి 'విష్ణు విన్యాసం'తో పక్కా వినోదాన్ని పంచారు. దర్శకుడు యదునాథ్ మారుతీరావు రాసుకున్న వైవిధ్యమైన పాయింట్, దానికి కామెడీని జోడించిన విధానం ప్రేక్షకులను మెప్పిస్తోంది. కథా నేపథ్యం.. విష్ణు (శ్రీవిష్ణు) ఒక కాలేజీలో ట్రైనీ లెక్చరర్. అక్కడ పర్మినెంట్ ఉద్యోగం పొందాలంటే సీనియర్ లెక్చరర్ల దగ్గర అసిస్టెంట్‌గా పనిచేసి వారి మెప్పు పొందాలి. అయితే కాలేజీలో కొందరు విష్ణుకు అడ్డంకులు సృష్టిస్తుంటారు. అలాంటి సమయంలో లేడీ లెక్చరర్ మనీషా (నయన్ సారిక) విష్ణును తన అసిస్టెంట్‌గా చేర్చుకుంటుంది. మనీషా ప్రవర్తన చాలా వింతగా ఉంటుంది.. ఆమెకు అన్ని రకాల వ్యసనాలు ఉన్నట్లు కనిపిస్తుంది. విధిలేక ఆమె దగ్గర పనిచేసే విష్ణు, క్రమంగా ఆమెతో ప్రేమలో పడతాడు. అయితే వీరి పెళ్లి సమయంలో మనీషా గురించి విష్ణుకు ఒక షాకింగ్ నిజం తెలుస్తుంది. అసలు మనీషా ఎందుకు అలా ప్రవర్తించింది? జాతకాలపై విపరీతమైన నమ్మకం ఉన్న విష్ణు, జాతక లోపం ఉన్న మనీషాను ఎలా పెళ్లి చేసుకున్నాడు? అనేదే మిగతా కథ. విశ్లేషణ.. దర్శకుడు యదునాథ్ మారుతీరావు కథను చాలా ఆసక్తికరంగా మొదలుపెట్టారు. ప్రథమార్ధం అంతా కాలేజీ డ్రామా, శ్రీవిష్ణు మేనరిజమ్స్‌తో హిలేరియస్‌గా సాగిపోతుంది. ముఖ్యంగా హీరోయిన్ క్యారెక్టర్‌పై ప్రేక్షకుల్లో అనుమానం కలిగేలా చేస్తూనే కామెడీ పండించడం బాగుంది. ఇంటర్వెల్ బ్యాంగ్‌లో వచ్చే ట్విస్ట్ సినిమాను మరో మలుపు తిప్పుతుంది. ద్వితీయార్థంలో కథ కాస్త ఎమోషనల్ టర్న్ తీసుకున్నా, ఎక్కడా వినోదం తగ్గకుండా జాగ్రత్త పడ్డారు. ఇదొక రకంగా హీరోయిన్ చుట్టూ తిరిగే కథ అయినా, హీరో పాత్ర ద్వారా దానికి ముగింపు పలికిన తీరు ఆకట్టుకుంటుంది. నటీనటుల పనితీరు.. శ్రీవిష్ణు తన టైమింగ్‌తో మరోసారి 'మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్' అని నిరూపించుకున్నారు. లెక్చరర్ పాత్రలో ఆయన ఒదిగిపోయారు. నయన్ సారిక చాలా తక్కువ సమయంలోనే బరువైన పాత్రను పోషించే అవకాశం దక్కించుకుంది. నటనలో పరిణతి చూపించింది. సత్య కమెడియన్ సత్య తనదైన పంచ్‌లతో థియేటర్లో నవ్వులు పూయించారు. మిగతా నటీనటులు తమ పరిధి మేరకు మెప్పించారు. సరదాగా నవ్వుకోవాలనుకునే వారికి 'విష్ణు విన్యాసం' మంచి ఛాయిస్. శ్రీవిష్ణు కామెడీ టైమింగ్, ఆసక్తికరమైన కథాంశం ఈ సినిమాకు ప్రధాన బలాలు.



## దీపిక అవకాశాలు చేజార్చుకుంటోందా ?

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణెళి ఇటీవల వం-సస వార్తలతో ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారుతున్నారు. ఆమె కండీషన్స్ కారణంగా ఇప్పటికే ఒప్పుకున్న ప్రాజెక్టులు చేజారిపోతున్నాయనే ప్రచారం గత కొద్ది రోజులుగా నడుస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న స్పిరిట్, కల్కి 2 చిత్రాల నుంచి ఆమె బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మరో హాలీవుడ్ అవకాశం కూడా చేజారిందనే టాక్ వినిపిస్తోంది. హాలీవుడ్‌లో పాపులర్ సిరీస్‌గా రూపొందిన ది వైట్ లోటస్ నాలుగవ సీజన్ కోసం దీపికా పదుకొనే పేరును మేకర్స్ పరిశీలించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గ్లోబల్ రీచ్ ఉన్న ఈ సిరీస్‌లో నటించే అవకాశం దక్కింది అంటే అంతర్జాతీయంగా మంచి గుర్తింపు దక్కే అవకాశం ఉ ంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మేకర్స్ ఆమెను ఆడిషన్‌కు రావాలని కోరినట్లు సమాచారం. కానీ, తాను ఆడిషన్‌కు హాజరు కాలేనని దీపికా స్పష్టం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఆమె స్థానంలో మరో నటిని ఎంపిక చేసుకునే దిశగా 'ది వైట్ లోటస్' టీమ్ ముందుకు సాగిందని తెలుస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ సిరీస్‌లో నటించే అవకాశం కోల్పోయిందనే వార్తలతో దీపికా అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని పెద్ద ప్రాజెక్టుల నుంచి బయటకు వచ్చిన నేపథ్యంలో, హాలీవుడ్ కమ్‌బ్యాక్‌కు ఇది మంచి అవకాశంలా భావించకుండా ఇలా ఎందుకు బయటకు వచ్చిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861